24-8Pg1exHMNWJQE.qxd:24-8Pg1exHMNWJQE.qxd 1/1/02 7:45 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
24-8-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 206 పేజీలు: 12 వెల: 6.50

హత్యాచారం కేసులో మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు

కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు సిబిఐకి అనుమతి

5లో

## మారిన సంక్షేమ పథకాల పేర్లు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వంలో వివిధ సంక్షేమ పథకాలకు ఉన్న పేర్లను మారుస్తూ వస్తోంది. ఇప్పటికే పలు పథకాల పేర్లు మారిపోగా తాజాగా రాష్ట్రంలోని పాఠశాల విద్యాశాఖలో అమలు చేస్తున్న ఆరు పథకాల పేర్లలో మార్పులు చేర్పులు చేసింది ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. 1అమ్మఒడి పథకానికి తల్లికి వందనంగా పేరు మార్పు చేసిన ప్రభుత్వం 2విద్యాకానుక పథకానికి సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థి మిత్రగా పేరు మార్చింది. 3.గోరుముద్ద పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనంగా పేరు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 4.పాఠశాలల్లో నాడు-నేడు కార్యక్రమానికి మన బడి-మన భవిష్యత్ పేరిట కొత్త పేరు పెట్టారు. 5 స్వేచ్ఛపథకానికి బాలికా రక్షగా పేరు మార్పు చేస్తున్నట్టు ఉత్తర్వులో పేర్కొంది. 6జగనన్న ఆణిముత్యాలు పథకానికి అబ్దుల్ కలామ్ ప్రతిభా పురస్కారం కింద పేరు మార్పు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వరుసగా కొన్నిపథకాల పేర్లు మారుస్తూ రాగా తాజాగామరో ఆరుపథకాలు ఆ జాబితాలో చేరాయి.



2లో

శుక్రవారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లో అధ్యక్షుడు జెలెన్‌స్కీతో ప్రధాని మోడీ ఆత్మీయ ఆలింగనం దృశ్యం

## ఉక్రెయిన్, రష్యా శాంతికి కదలండి

భారత్ చేయూత ఇస్తుంది: ప్రధాని మోడీ

కీవ్‌లో జెలెన్‌స్కీతో చర్చలు

# అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు


వచ్చే ఐదేళ్లలో 17,500 కి.మీ రహదారి నిర్మాణం

ఉపాధి హామీ దినసరి వేతనం పెంపు

స్వచ్ఛాంధ్రప్రదేశ్ నా లక్ష్యం

స్వర్ణవానపల్లి గ్రామసభలో సిఎం చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్త_ంగా ఉన్న 13,226 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆ మేరకు శుక్రవారం గ్రామ సభలు నిర్వహించుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్వర్ణ వానపల్లి గ్రామ సభలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సింపుల్ గవర్నమెంట్, సింపుల్ గవరె్నన్స్ విధానంలో పనిచేసే సాదాసీదా ప్రభుత్వం ఇది పేద ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఉపాధిహామీ పథకం నిధులతో 40/60 శాతం నిష్పత్తితో గ్రామాల అభివృద్ధి చేసుకునే దిశగా అడుగులు వేయడం జరుగుతోందన్నారు. 2014-19 రాష్ట్రంలో స్వర్ణ యుగమని, 2019-24 మధ్య చీకటి యుగమని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం నిధులతో 9 కోట్ల పనిదినాలు, 54 లక్షల కుటుంబాలకు ఉపాధి, తద్వారా 4500 కోట్ల రూపాయలతో పనులు నిర్వహించడం జరుగుతుందన్నారు. గతంలో మన ప్రభుత్వం హయాంలో 40శాతం సిమెంటు రోడ్లు నిర్మించుకున్నామని, రాబోయే 5 ఏళ్ళల్లో అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు నిర్మిసా_్తమని, 17,500 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణం చేపట్టం, 10వేల కిలో మీటర్ల మేర డ్రైనేజీ నిర్మాణం చేపట్ట_డం, 2500 కిలో మీటర్ల బిటి రహదారుల నిర్మాణం లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల ఇంకుడు గుంతలు నిర్మాణం, లక్షా యాభై వేల పశువుల షెడ్ల_ నిర్మాణం, ఉపాధిహామీ దినసరి వేతనం పెంచే దిశగా అడుగులు వేస్తామని, ప్రతీ ఇంటికి కొళాయి, గ్యాస్ కనెక్షన్, మరుగుదొడ్డి నిర్మించి స్వచ్ఛాంధ్రప్రదేశ్ నా లక్ష్యం, మెగా డీఎస్సీ ద్వారా రాష్ట్రంలో 16,340 మంది యువతకు ఉద్యోగావకాశాలు, నిరుద్యోగ యువతకు ఉపాధి ప్రోత్సాహకం పేదలను ప్రతీ నెలా 1వ తేదీన అధికారులు కలవాలని, పేదల ఇంటి వద్ద_నే పెన్షన్ల పంపిణీ చేశామని, వాలంటీర్‌లు లేకుంటా ఇంటింట పెన్షన్ల పంపిణీ సాధ్యం కాదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా తొలిరోజే 99శాతం మందికి పింఛన్లు పంపిణీ చేశామని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తద్వారా యువతలోనూ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టనున్నామని చంద్రబాబు తెలిపారు.



శుక్రవారం స్వర్ణవానపల్లి గ్రామసభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

### ఘన స్వాగతం

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్టా_త్మకంగా చేపట్టి_న గ్రామ సభ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట

>>2

# సీమలో 'స్కిల్' వర్సిటీ

ప్రభుత్వ భూములు కాపాడేందుకు అవసరమైతే 'గూండా యాక్ట్'

స్వయం పోషక పంచాయతీలే లక్ష్యం

రైల్వేకోడూరును పండ్ల రాజధాని చేస్తా

రాష్ట్రంలో గ్రామ సభలకు కోటి మంది

మైసూరివారిపల్లె సభలో డి.సిఎం పవన్

**రాజంపేట అర్బన్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ధైర్యం కోల్పోయిన సమాజంలో ప్రజాస్వామ్యం ఉండదు. ప్రజల భాగస్వామ్యమే ప్రజాస్వామ్యానికి బలం. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఇక ప్రజాస్వామ్యం ఉండదేమో అన్న పరిస్థితిని ప్రజలు చూశారు. సేవ సన్నగిల్లిన సమాజంలో నారీ శక్తి రోడ్డుమీదికి వచ్చింది. యువత, నారీ శక్తే దేశానికి వెన్నెముకలు. అందుకే గ్రామ స్థాయి నుంచే చైతన్యం రావాలి. ఇక్కడే నాయకత్వం బలపడాలి. ఏమి కావాలో గ్రామ సభలో తీర్మానించాలి. గ్రామ పంచాయతీలే స్వయం పోషకాలుగా మారి అభివృద్ధిని సాధించాలి. అప్పుడే గ్రామ స్వరాజ్యం సాధ్యమౌతుందని ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ప్రజల అండదండలతోనే ఏ ప్రభుత్వం అయినా ఏమి చేసేందుకు అయినా సిద్ధ పడుతుంది. ప్రజలు బలమైన ప్రజాస్వామ్యానికి పునాదిగా మారాలంటే బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. అందుకే కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వ లక్షణాలు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలైన పంచాయతీల అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడి అండదండలతోనే గ్రామ సభల్లో ప్రజలకు అవసరమైన వాటిని పరిష్కరించాలని నిర్ణయించామన్నారు. నిధులు లేకుండా గ్రామ సభలు ఎందుకు అంటారనే వైకాపా క్లాస్ వార్‌కు సమాధానం చెప్పేందుకే వారు కేంద్రం మంజూరు చేసిన నిధులను దారి మళ్లిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.898కోట్లు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల

>>2





## మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ మంజూరు

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్‌పార్టీ నాయకుడు,మాచర్ల మాజీ ఎంఎల్‌ఏ ఏపీ వైసీపీ నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ఏపీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఎన్నికల రోజున పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన కేసుతో పాటు పోలీసులపై దాడి కేసుల్లో ఆయనకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ సందర్భంగా పలు షరతులు విధించింది. రూ.50వేల విలువైన రెండు పూచికత్తులను సమర్పించాలని, పాస్ పోర్టును అప్పగించాలని, ప్రతివారం పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయాలని ఆదేశించింది.

>>2

# ఈ యేడాది 7లక్షల ఇళ్లు నిర్మిస్తాం

మంత్రి కె.పార్థసారథి



పక్కా గృహాల లేఅవుట్లను పరిశీలిస్తున్నమంత్రి కె.పార్థసారథి

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న వంద రోజుల్లో 1.55 లక్షల ఇళ్ళు నిర్మించేందుకు చర్యలు. 2029నాటికీ ఇళ్లులేని ప్రతి పేదవానికి పక్కాగృహం నిర్మిస్తాం. కాలనీలలో మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు

>>2

## రాష్ట్రంలో గోద్రెజ్ రూ.2,800 కోట్ల పెట్టుబడులు



గోద్రెజ్ ఎండీ నాదిర్‌తో సీఎం చంద్రబాబు

సంస్థ ఎండి నాదిర్‌తో సిఎం చంద్రబాబు చర్చలు

వివిధ పరిశ్రమల ఏర్పాటుకు గోద్రెజ్ సానుకూలం: సిఎం

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రూ.2800 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు గోద్రెజ్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసిందని, ఈ మేరకు కీలక చర్చలు జరిగాయని సీఎం చంద్రబాబు "ఎక్స్" వేదికలో పేర్కొన్నారు. తొలుత రూ.500 కోట్లు, మిగిలిన మొత్తాన్ని దశలవారీగా పెట్టుబడిగా పెట్ట నుందని తెలిపారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మన్ ఎండీ నాదిర్ గోద్రెజ్ నేతృత్వంలోని బృందంతో సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలతో పాటు పలు అంశాలపై చర్చలు జరిగాయి. కేంద్ర ప్రాయోజిత పథకం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్-ఆయిల్ పామ్‌ను రాష్ట్రానికి వర్తింపచేయడంపై చర్చించాం. అమరావతి, విశాఖలో పురుగు మందుల తయారీ పరిశ్రమలు, రొయ్యల మేతపై బేసిక్ కస్టమ్స్ డ్యూటీ మినహాయింపు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన అంశాలపై చర్చించాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పెంచేలా వ్యవసాయ ఆక్వా, రియల్‌ఎస్టేట్ రంగాల్లో ఉన్న అవకాశాలపై అభిప్రాయాలను పంచుకున్నాం అని సీఎం వెల్లడించారు. సమావేశానికి సంబందించిన ఫోటోలను ట్యాగ్ చేశారు.

>>2

# జోగి రాజీవ్‌కు బెయిల్ మంజూరు

జోగి రమేష్ ముందస్తు బెయిల్‌పై వచ్చే 3న తీర్పు

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి జోగి రమేష్ కుమారుడు రాజీవ్‌కు విజయవాడ ఏసీబీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రాజీవ్ అగ్రిగోల్డ్ భూముల కొనుగోలు అంశంలో అనేక అవకతవకలకు,ఫోర్జరీ డాక్యుమెంటు సృష్టించడంతో పాటు ఆర్థిక అరాచకత్వానికి పాల్పడ్డారనే అభియోగాలున్నాయి.ఈ కేసులో ఆయనను ఏసీబీ ఇటీవల అరెస్ట్‌చేసింది.ప్రస్తుతం ఆయన విజయవాడజిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు.ఈ నేపథ్యంలో రాజీవ్‌కు ఏసీబీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. ఇక రాజీవ్ తండ్రి మాజీ మంత్రి జోగి రమేష్ సీఎం

>>2

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరుస ప్రమాదాలు

బాధితులకు అండగా ఉంటాం

అనకాపల్లిలో చికిత్సపొందుతున్న ఫార్మా బాధితులను పరామర్శించిన మాజీ సిఎం జగన్



శుక్రవారం అనకాపల్లి ఆసుపత్రిలో ఫార్మా బాధితులను పరామర్శిస్తున్న మాజీ సిఎం జగన్

**అనకాపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీరుతో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అనకాపల్లి ఉషాప్రేమ్ ఆసుపత్రిలో అచ్యుతాపురం, ఫార్మా కంపెనీలో జరిగినప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులకు తమ పార్టీ అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ వైఫల్యం కారణంగా కంపెనీ

>>2

## టాప్ 5లో చంద్రబాబు

దేశవ్యాప్త జనాదరణ అధికంగా గల సిఎం

**విజయవాడ,ఆగస్టు23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా జనాదరణ కలిగిన టాప్-5 ముఖ్యమంత్రుల జాబితాలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడికి స్థానం దక్కింది. 'మూడ్ ఆఫ్ ది నేషన్'పేరుతో ఇండియా టుడే- సీ ఓటర్ దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. ఈజాబితాలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌కు నాలుగవస్థానం దక్కింది. అత్యంత జనాదరణ పొందిన సీఎంగా ఉత్తరప్రదేశ్‌ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తొలి స్థానంలో నిలిచారు. రెండవ స్థానంలో ఢిల్లీ సీఎం అరవింద్‌కేజ్రీవాల్, మూడో స్థానంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఉన్నారు. సీఎంగా బాధ్యతలను చేపట్టిన రెండునెలల సమయంలోనే దేశంలోని ఐదుగురు అగ్రశ్రేణి సిఎంల జాబితాలోకి చంద్రబాబు వచ్చారు.

## రూ.4,500 కోట్లతో స్వర్ణ గ్రామ పంచాయతీలు

మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 13326 గ్రామపంచాయతీలను రూ.4500 కోట్ల వ్యయంతో స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఆబ్కారిశాఖ మంత్రివర్యులు కొలు రవీంద్ర పేర్కొన్నారు.శుక్ర

>>2



గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

## ప్రశ్నపత్రాలు లీకైతే కఠిన చర్యలు

మంత్రి నారా లోకేష్

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సిద్ధంగా ఉంచాలని రాష్ట్రవిద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.పాఠశాల విద్యఉన్నతాధికారులతో మంత్రిలోకేష్ ఉండవల్లిన

>>2



శుక్రవారం అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి లోకేష్



పోలెండ్ నుంచి రైలులో వచ్చిన ప్రధాని మోదీకి కీవ్ స్టేషన్ వద్ద ఘనంగా స్వాగతం పలుకుతున్న దృశ్యం

# ఉక్రెయిన్, రష్యా శాంతికి కదలండి

**కీవ్, ఆగస్టు 23:** ఉక్రెయిన్ రష్యా మధ్య నెలకొన్న వివాదాన్ని చర్చలు, దౌత్యమార్గాల్లోనే పరిష్కరించుకోవాలని భారత్ వైఖరిని ప్రధానిమోదీ స్పష్టం చేసారు. ఇరుదేశాలు సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని వెల్లడించారు. ఇందుకోసం అన్నివిధాలా సాయం చేసేందుకు భారత్ సిద్ధంగా ఉందని వెల్లడించారు యుద్ధం కొనసాగుతున్న వేళ ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధానిమోదీ ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో అనేక విషయాలపై చర్చించినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ ప్రాంతంలో శాంతి నెలకొల్పేందుకు భాగస్వామ్య పక్షాలమధ్య వాస్తవిక సంప్రదింపులు అవసరమని పునరుద్ఘాటించింది. మోదీ వెంట విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తోపాటు జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోవల్ కూడాఉన్నారు. ఉక్రెయిన్‌లో సాధ్యమైనంత సత్వరమే శాంతి నెలకొల్పేందుకు అన్ని విధాలుగా సహరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆదేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి మోదీ స్పష్టంచేసారని తెలిపారు. భేటీ సందర్భంగా సైనిక స్థితిగతులు, ఆహార ఇంధనభద్రతతోపాటు శాంతిని నెలకొల్పే మార్గాలపై ఇరువురునేతలు సుదీర్ఘంగా చర్చించినట్లు విదేశాంగమంత్రి తెలిపారు. మరోవైపు గ్లోబల్ పీస్ సమ్మిట్‌లో తన భాగస్వామ్యం కొనసాగించాలని భారత్‌ను ఉక్రెయిన్ కోరిందని విదేశాంగమంత్రి తెలిపారు. సమస్య పరిష్కారం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు జరగాల్సిన అవసరం ఉందని భారత్ తన అభిప్రాయం చెప్పిందని జైశంకర్‌అన్నారు. అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సహకారం అందించేందుకు ఇరువురునేతలు తమ సంసిద్ధతను వ్యక్తంచేసారని చెప్పారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో జూలైలో మోదీ జరిపిన చర్చల వివరాలను జెలెన్‌స్కీకి వివరించారని అన్నారు.

**రెండుదేశాలమధ్య నాలుగు ఒప్పందాలు**

జెలెన్‌స్కీతో భేటీ క్రమంలో భారత్ ఉక్రెయిన్ మధ్య నాలుగు ఒప్పందాలు కుదిరాయి. వ్యవసాయం, ఆహారం, సంస్కృతి, మానవతా సాయం అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపింది.ద్వైపాక్షిక సంబంధాలతో పాటు వాణిజ్యం, ఆర్థిక అంశాలు, రక్షణ రంగం, ఫార్మాస్యూటికల్స్, వ్యవసాయం, విద్య అంశాలపై ఇరువురునేతలమధ్య చర్చలు జరిగాయని యుద్ధానికి సంబంధించే ఎక్కువ మాట్లాడు కోవడంజరిగిందనివిదేశాంగశాఖ వెల్లడించింది.

# రాష్ట్రంలో గోద్రెజ్ రూ.2,800కోట్ల పెట్టుబడులు

>> మరో ట్వీట్‌లో పీ4 ప్రాజెక్టుగా పేదరికమనే అంశం లేకుండా అందరికీ సంక్షేమ వర్తింప చేయవచ్చన్నారు. తొలి పరిశీలనలో సంపన్నులు అట్టడుగున ఉన్న 20% మందిని దత్తత తీసుకొని వారి అభ్యున్నతికి బాటలు వేసేలా విధాన రూపకల్పన చేస్తే పేదరికి నిర్మూలన వేగంగా జరుగుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో తాము ఈ విధానాన్ని అమల్లోకి తేబోతున్నట్లు ఆయన ప్రకటించారు. భారత్ ఆర్థికంగా 3వ స్థానానికి చేరుకోవడం ఖాయమైంది కాబట్టి 2047 కల్లా రెండు లేదా ఒకటో స్థానానికి ఎదిగేలా ముందుకెళ్లాలని అభిప్రాయపడ్డారు. వికసిత భారత్-2047 లక్ష్యసాధనకు అవసరమైన మార్గ సూచి (రోడ్ మ్యాప్) తయారు చేసేందుకు రైతుల ఆదాయాన్ని పెంచి, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి వీలుగా నదుల అనుసంధానం చేయాలి. పేదరికం లేని సమాజం,జనాభా నిర్వహణ సమతుల్యతపైకసరత్తు చేసి ప్రణాళికలు రూపొందిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.అన్ని రంగాల్లో కృత్రిమమేథ (ఏఐ)ని అనుసంధానం చేసామన్నారు.రాష్ట్రంలో ఏఐ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై ఆలోచన చేస్తున్నామన్నారు. వ్యవసాయ రంగంలో కొత్త ఆవిష్కరణలు తీసుకొస్తామన్నారు, అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చే విధంగా ప్రభుత్వ దార్శనికత ఉండాలన్నారు.మంచి విజన్ ఉండటంతో పాటు ప్రణాళికయుతంగా కార్యచరణ ఉండాలన్నారు.వృద్ధి రేటును 15శాతం సాధించడం తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. గోదావరిలో సాగునీటిని వాడుకుంటే తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు.పేద జీవనం మెరుగవుతుందన్నారు.సంపద సృష్టి పాలసీ 2047 విజన్ డాక్యుమెంట్ ఉందాలన్నారు. వికసిత ఆంధ్రప్రదేశ్-2947 కోసం విజన్ డాక్యుమెంట్ రూపకల్పనను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.పట్టిసీమ ద్వారా జరిగిన నదుల అనుసంధాన ఫలితాన్ని ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రైతులు ఆస్వాదిస్తున్నారు.రాష్ట్రంలో పొలిటికల్ గవర్నెన్స్ వల్లే ఇది ఉందాలి. దాన్ని 1995 లో అమలు చేశాం. మళ్లీ ఆ విధానం అమల్లో ఉండాలి.పబ్లిక్ పాలసీలతో దేశ గమనం మార్చవచ్చు. ప్రజల తలరాతలు మార్చవచ్చు అని నాడు చేసి చూపించాం.అమెరికాలో అమెరికన్స్ 65,900 డాలర్ల తలసరి ఆదాయం పొందుతుంటే భారతీయులు 1,19 లక్షల డాలర్ల తలసరి ఆదాయం పొందుతున్నారు. పాలసీలు ఇచ్చే ఫలితాలకు ఇదొక ఉదాహరణ.విభజన కష్టాలు అధిగమించి మనం ముందుకు పోతున్న సమయంలో 2019లో జగన్ వచ్చి రాష్ట్రాన్ని 20ఏండ్లు 20 ఏళ్ల వెనక్కు తీసుకెళ్లారు. రాష్ట్రంలో నేడు ప్రభుత్వ అత్యవసర ఖర్చులకూ నిధులులేవు. అప్పుల కోసం కార్పొరేషన్లు పెట్టారు. పిపిఎఫ్‌వంటి ఉద్యోగుల సొమ్మును ఇతర విభాగాలకు తరలించారు.వాళ్లు దాచుకున్న సొమ్మును లాగేశారు.రాష్ట్రంలో 1,75 లక్షల ఎకరాల భూమినిబొక్కేశారు. 5ఏళ్లలో రూ.40 వేల కోట్ల విలువైన భూములు మింగేశారు. మద్యంపాలసీని మార్చి డిస్టలరీలు అన్నీ హస్తగతం చేసుకున్నారు.వైకాపా ప్రభుత్వం, జగన్ చేసిన పనులు చూస్తుంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులు కూడా బెటర్‌మో అనిపిస్తుంది. ఏడు రోజులు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గత ప్రభుత్వ విధానాలు ఇప్పటి ఆర్థిక పరిస్థితులు, సంపద సృష్టి తదితరాంశాలు చర్చించామన్నారు.



శుక్రవారం స్వర్ణ వానపల్లి గ్రామసభ వద్ద సీఎం చంద్రబాబుకు సమస్యలు విన్నవిస్తున్న స్థానికులు

# అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు

>> మండలంలోని వానపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న గ్రామ సభలో పాల్గొనడానికి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కోసం పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లిలో కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆధ్వర్యంలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. తొలుత కొత్తపేటలో హెలిప్యాడ్ ను ఏర్పాటు చేసినప్పటికీ వర్షం కారణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన షెడ్యూల్‌లో సైతం స్వల్ప మార్పులు చేశారు. కుంభవృష్టిగా కురుస్తున్న వర్షానికి ముఖ్యమంత్రి వానపల్లి పర్యటన ఉంటుందా లేదా అనే దైలమాలో అధికార యంత్రాంగం అంతా ఉన్న పర్యటనలో స్వల్ప మార్పుతో చంద్రబాబు గ్రామసభకు చేరుకున్నారు. అయినవిల్లిలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, అమలాపురం ఎంపి గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, సుబ్బారాజు, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం, చిక్కాల రామచంద్రరావు, నామన రాంబాబు తదితరులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు.

# ఈ యేడాది 7లక్షల ఇళ్లు నిర్మిస్తాం

>> పార్థసారథి. పేదలకు మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం బాధ్యత రాహిత్యం కారణంగా సుమారు 4 వేల 500 కోట్ల ప్రభుత్వ నిధులు ఇతర అవసరాలకు వినియోగించడం జరిగిందన్నారు. పేదవాని సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఈ ఏడాది ఏడు లక్షల ఇళ్లను నిర్మించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రణాళికతో ముందుకు వెళ్తుందని కాలనీలలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలం మున్సిపాలిటీ పరిధిలోని గాజుల పేట లేఅవుట్ , ఈలప్రోలు వద్దనిర్మిస్తున్న పక్కా గృహాలు లేఅవుట్, జి కొండూరు లేఅవుట్ మైలవరం మండలం పురాగుట్ట లేఅవుట్‌లను రాష్ట్ర గృహ నిర్మాణ సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్థానిక శాసనసభ్యులు వసంత సెక్రటరీ అజయ్ జైన్‌లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ 2016 నుండి ఇప్పటివరకు పేదలకు 21 లక్షల గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహ నిర్మాణాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కాలనీల ద్వారా నిర్మిస్తున్న గృహాలను 2025 నాటికి పూర్తి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం గాజులపేటలో 33 ఎకరాలలో 1406 గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈలప్రోలు సమీపంలో 12.97 ఎకరాలలో 709 గృహాలు జి కొండూరు సమీపంలో 12.42 ఎకరాలలో 360 గృహాలు మైలవరం సమీపంలోని పురాగుట్ట వద్ద 33.85 ఎకరాలలో 1147 గృహాలను ఒక వంతు మాత్రమే పూర్తయ్యాయని మిగిలిన గృహాలనిర్మాణం చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

# 10 గంటలు రైలుప్రయాణం

**కీవ్, ఆగస్టు 23:** పోలెండ్‌లోపర్యటన ముగించిన ప్రధానిమోదీ అత్యంత భద్రతతో కూడిన ప్రత్యేక రైలులో సుమారు 10గంటలపాటు ప్రయాణించి కీవ్‌కు చేరుకున్నారు. కీవ్‌లోని భారత సంతతి ప్రజలు రైల్వేస్టేషన్‌వద్దమోడీకి భారత పతాకాలు చేతబూని స్వాగతం పలి కారు. ఉక్రెయిన్‌లోని ఇస్కాన్ బృందసభ్యులు కూడా మోడీ పర్యటనకు హాజరయ్యారు. అనంతరం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ మోడీకి స్వాగతం పలికారు. వారిద్దరూ ఆత్మీయ ఆలింగనంచేసుకున్నారు. 1991లో సోవియట్ యూనియన్‌నుంచి విడిపోయి ఉక్రెయిన్‌గా ఏర్పడితన తర్వాత భారత ప్రధాని ఆ దేశం సందర్శించడం ఇదే తొలిసారి. జెలెన్‌స్కీ స్వాగతం పలికి మోడీని తమ అధ్యక్షభవనం లోకి తోడ్కొని వెళ్లారు. తర్వాత చిన్నారుల గౌరవార్థం నిర్మించిన డాక్యుమెంటరీని జెలెన్ స్కీతో కలిసి ప్రధానిమోడీ వీక్షించారు. అలాగే రాజధాని నగరం క్యీవ్‌లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ప్రధాని నివాళుల ర్పించారు. ఈసందర్భంగా భారత సంతతికి చెందిన కుటుంబాలు ప్రధాని మోడీతో కరచాలనంచేసేందుకు పోటీపడ్డారు. తమతమ మొబైల్ కెమేరాల్లోప్రధానితో విడియోలు తీసుకున్నారు. పోలెండ్‌నుంచి రెయిల్ ఫోర్స్ వన్‌లో ప్రధాని మోడీ కీవ్‌కు చేరారు. పదిగంటలపాటు ఆయన రైలులోప్రయాణించారు.

# ప్రభుత్వ వైఫల్యం వల్లే వరుస ప్రమాదాలు

>> లలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రమాదం జరిగాక ప్రభుత్వం ఆలస్యంగా స్పందించడం వలన ప్రమాద తీవ్రత పెరిగిందని అన్నారు. కోటిరూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసేవరకూ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో తెల్లవారి 3.40గంటలకు ప్రమాదం జరిగితే 5గంటలకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అక్కడ ఉండి సహాయక చర్యలు మొదలెట్టారని అన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నతాను ఉదయం 11గంటలకు అక్కడకు చేరుకుని బాధితులను పరామర్శించి అక్కడికక్కడే కోటి రూపాయలు ప్రకటించడం జరిగిందని అది పాలన అంటే అని వివరించారు. జగన్ బాధితులు వద్దకు వస్తున్నారంటే తెలుసుకుని ఈముఖ్యమంత్రి కదిలివచ్చారని అన్నారు. ఏ ప్రభుత్వం లోనైనా ప్రమాదాలు జరగడం సహజమని అయితే అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎంత వేగంగా స్పందించిందన్నదే ముఖ్యమని అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు కంపెనీల భద్రత విషయంలో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్షలు జరిపే వాడినని వివరించారు. అంత చక్కని పాలన అందిస్తే గత ప్రభుత్వ వైఫల్యాలు వలనే ఈ ప్రమాదాలంటూ చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

# జోగి రాజీవ్‌కు బెయిల్ మంజూరు

>> చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన ఘటనలో హైకోర్టు ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసారు.ఆయన పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ ముగిసింది.పిటిషన్‌పై సెప్టెంబరు3న తీర్పు వెలువరిస్తామని హైకోర్టు ధర్మాసనం తెలిపింది.ఈ కేసులో ఇప్పటికి రెండు పర్యాయాలు జోగిరమేష్‌ను మంగళగిరి పోలీసులు న్యాయవాది సమక్షంలో రెండు పర్యాయాలు విచారించారు.ఆయన విచారణకు సహకరించడం లేదని పోలీసులు వెల్లడించారు.ఇప్పటికే ఈ కేసులో హైకోర్టులో జోగి ముందస్తు బెయిల్‌కు మంజూరు చేసారు.నేడు విచారణ ముగిసింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 078924
2nd Prize Rs.7000/- 80983
3rd Prize Rs.3500/-
06642 17958 19695 42016 46023
47429 56934 64012 76424 96133
4th Prize Rs.200/-
1481 1849 4332 4884 5850
6600 7377 8313 8654 9345
5th Prize Rs.100/-
0136 1355 1686 3716 4109
4695 4905 5464 5975 9351
6th Prize Rs.50/-
0137 1811 3613 4397 6332 8094
0315 1862 3617 4442 6366 8221
0421 2068 3661 4501 6417 8285
0480 2365 3775 4640 6541 8747
0522 2390 3848 4691 6547 8884
0663 2440 3859 4762 6645 9120
0669 2753 3948 5189 6669 9153
0766 2758 4059 5321 6721 9228
0771 2894 4084 5389 6793 9494
0800 2921 4124 5646 7038 9602
0847 2922 4201 5716 7052 9609
1015 2928 4212 5803 7363 9689
1194 2968 4273 5853 7535 9707
1418 3012 4274 5897 7767 9808
1428 3065 4296 5993 7793 9880
1541 3075 4324 6268 7901
1678 3126 4369 6329 8026

SINGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 915718
2nd Prize Rs.7000/- 50896
3rd Prize Rs.3500/-
00653 01171 08202 15181 24720
25052 34847 49701 57499 86103
4th Prize Rs.200/-
1810 2005 2916 4839 4947
5047 7388 7703 8691 9819
5th Prize Rs.100/-
2017 2765 3790 4775 6725
6831 7614 7804 9191 9198
6th Prize Rs.50/-
0048 1481 2697 4449 6248 8819
0170 1533 2971 4632 6306 8830
0231 1645 3010 4737 6553 8860
0331 1685 3031 4783 6566 8975
0388 1795 3051 4923 7620 9053
0448 1869 3224 4980 7808 9091
0496 1894 3558 5089 7924 9254
0526 1908 3587 5155 8058 9310
0709 1921 3773 5178 8099 9338
0792 1962 3801 5278 8140 9375
0864 2063 3884 5328 8258 9520
1045 2123 3909 5329 8316 9629
1129 2156 4073 5375 8351 9767
1196 2208 4087 5395 8389 9848
1202 2253 4101 5401 8439 9940
1228 2264 4106 5748 8568
1462 2377 4292 5865 8811

KUIL SERIES Dr No:8
1st Prize Rs.100000/- 934175
2nd Prize Rs.7000/- 30640
3rd Prize Rs.3500/-
02146 14061 26209 29305 48183
52184 75933 87514 88302 95376
4th Prize Rs.200/-
0367 2481 3733 4362 4779
4879 5453 8753 8970 9141
5th Prize Rs.100/-
1483 1771 2271 2858 4158
6135 6362 8856 8868 9341
6th Prize Rs.50/-
0072 1336 2994 4377 6437 8415
0281 1411 3014 4503 6456 8516
0326 1751 3125 4557 6723 8571
0383 1839 3126 4661 6733 8583
0498 1876 3177 4678 6762 8632
0511 1901 3299 4921 6835 8641
0783 2045 3319 5191 7237 8780
0928 2059 3345 5304 7404 8894
0954 2087 3370 5331 7534 8921
0957 2243 3411 5440 7768 8996
1012 2253 3487 5932 7839 9268
1039 2306 3512 5970 7928 9286
1163 2368 3568 6064 7957 9428
1182 2648 3715 6082 7967 9512
1238 2650 3968 6218 7981 9660
1252 2719 4043 6230 8046
1316 2874 4206 6333 8055

ROSA SERIES Dr No:8
1st Prize Rs.100000/- 425961
2nd Prize Rs.7000/- 21837
3rd Prize Rs.3500/-
12280 24801 27373 43772 63443
67569 67895 79618 91142 93603
4th Prize Rs.200/-
0469 1160 1295 1727 2747
2884 3134 4316 6075 9148
5th Prize Rs.100/-
2781 3243 3273 6035 6442
6648 7266 8218 9013 9609
6th Prize Rs.50/-
0039 1663 3399 5723 7051 8543
0138 1722 3427 5765 7067 8574
0232 1745 3583 5784 7147 8745
0311 1751 3645 5788 7292 8976
0365 1775 3807 5919 7441 9027
0428 1815 4282 5922 7670 9075
0763 1822 4431 6090 7697 9155
0816 1919 4563 6132 7706 9307
0866 1931 4600 6165 7767 9451
1043 2005 4610 6183 7814 9483
1121 2367 4887 6306 8057 9489
1172 2701 4891 6393 8078 9532
1240 2725 4981 6400 8119 9629
1399 2780 5126 6454 8294 9702
1547 2943 5268 6721 8367 9867
1561 3216 5341 6761 8431
1581 3334 5349 6954 8506

DEAR SERIES Dr No:8
1st Prize Rs.100000/- 542737
2nd Prize Rs.7000/- 90975
3rd Prize Rs.3500/-
03939 09380 20066 40325 43034
47641 53851 67795 83908 86461
4th Prize Rs.200/-
2779 2792 3623 4746 5062
5524 5958 7462 7963 9507
5th Prize Rs.100/-
4467 4706 5355 5649 5947
6078 6251 8337 9182 9989
6th Prize Rs.50/-
0629 1986 4126 5232 7199 8726
0633 1992 4191 5245 7205 8746
0689 2238 4300 5349 7442 8759
0804 2291 4392 5358 7478 8768
1093 2321 4404 5455 7643 8794
1096 2346 4548 5680 7664 8855
1115 2588 4622 5713 7668 8952
1118 2677 4698 5790 7743 9173
1268 2705 4826 5817 8005 9273
1435 2961 4835 6148 8040 9418
1557 3196 5015 6215 8078 9740
1609 3211 5023 6369 8151 9797
1638 3348 5042 6662 8230 9934
1654 3507 5082 6715 8253 9956
1731 3543 5113 6755 8280 9983
1789 3736 5132 6822 8658
1860 4088 5231 7178 8677

THANGAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 118664
2nd Prize Rs.7000/- 86036
3rd Prize Rs.3500/-
10399 10531 16232 31137 32244
32780 33408 57813 67500 86948
4th Prize Rs.200/-
0008 0177 2475 4648 5022
5039 5332 5995 6231 6937
5th Prize Rs.100/-
0022 0289 0310 1354 4256
4356 5225 5913 8999 9362
6th Prize Rs.50/-
0084 1797 3334 5322 7326 8470
0285 1818 3374 5419 7408 8722
0314 1929 3460 5547 7421 8960
0371 2124 3463 5729 7610 8965
0731 2157 3708 5738 7685 8990
1002 2275 3934 5816 7756 9007
1061 2432 3952 6053 7802 9011
1103 2457 4038 6355 7841 9104
1168 2497 4053 6640 7862 9318
1276 2546 4191 6728 7939 9342
1324 2641 4628 6871 7973 9409
1405 2710 4671 7045 8053 9652
1453 2758 4806 7071 8106 9720
1460 2874 4849 7109 8113 9887
1512 2934 4908 7133 8174 9935
1522 3225 4951 7205 8188
1597 3308 5237 7248 8428

THE GOVERNMENT OF BODOLAND
Results of 23/08/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:8
1st Prize Rs.100000/- 264543
2nd Prize Rs.7000/- 20232
3rd Prize Rs.3500/-
07746 25969 27360 40026 46765
53820 58829 79729 85770 96282
4th Prize Rs.200/-
1964 2336 4511 4652 4764
6188 7754 8290 9472 9563
5th Prize Rs.100/-
1172 3137 4534 5024 5468
7221 7529 8266 8861 9930
6th Prize Rs.50/-
0020 2087 3858 5181 6754 8355
0055 2191 3866 5184 6790 8380
0093 2200 3939 5278 7190 8382
0154 2258 4176 5364 7194 8708
0581 2507 4224 5513 7248 8870
0762 2639 4308 5568 7297 8902
0816 2809 4381 5862 7298 8996
0831 2854 4454 5863 7451 9115
0852 2990 4725 6097 7484 9130
0979 3056 4749 6375 7625 9212
1027 3088 4785 6449 7627 9288
1086 3144 4802 6483 8138 9503
1228 3269 4903 6656 8151 9634
1311 3415 4923 6709 8154 9702
1525 3530 4962 6712 8187 9913
1640 3670 5061 6713 8335
1693 3677 5089 6747 8342

NALLANERAM SERIES Dr No:8
1st Prize Rs.100000/- 579223
2nd Prize Rs.7000/- 86190
3rd Prize Rs.3500/-
14050 19174 45794 52032 65199
73345 76661 83728 88843 99045
4th Prize Rs.200/-
1179 1203 1789 2825 5309
6199 6260 6371 6444 6841
5th Prize Rs.100/-
1207 1905 2690 2766 3012
6848 7098 8845 9221 9331
6th Prize Rs.50/-
0167 1342 2984 4614 6741 8754
0354 1362 3089 4769 6964 8847
0373 1378 3182 4798 7017 8848
0389 1462 3261 4829 7104 8994
0429 1784 3292 4977 7291 9295
0478 1921 3548 5125 7446 9339
0644 1955 3710 5616 7679 9522
0672 2023 3763 5664 7707 9556
0688 2074 3776 5687 8025 9615
0699 2197 3799 5764 8052 9662
0857 2302 3818 5858 8063 9791
0943 2407 3884 5877 8141 9796
0963 2499 3992 5898 8158 9855
1011 2704 4165 6017 8217 9869
1018 2710 4249 6570 8417 9943
1247 2871 4443 6615 8654
1322 2941 4551 6692 8706

KUMARAN SERIES Dr No:8
1st Prize Rs.100000/- 927596
2nd Prize Rs.7000/- 03415
3rd Prize Rs.3500/-
09928 11580 18045 22010 28354
41278 48226 48300 53095 79952
4th Prize Rs.200/-
0133 1535 4737 4743 4777
5291 6004 6506 7155 9177
5th Prize Rs.100/-
0490 6109 6866 7003 7921
8186 9056 9227 9510 9604
6th Prize Rs.50/-
0073 1712 3526 5293 7116 8457
0116 1809 3650 5333 7194 8493
0253 1812 3711 5579 7234 8594
0404 1930 4539 5665 7239 8782
0489 2023 4600 5678 7292 8790
0732 2057 4611 5737 7370 8821
0854 2165 4674 5758 7405 8914
0890 2172 4692 5788 7466 9048
1249 2176 4711 5799 7590 9075
1268 2303 4712 6009 7637 9094
1301 2664 4800 6022 7666 9110
1470 2891 4829 6184 7945 9309
1511 3021 4955 6196 8213 9496
1516 3057 5082 6237 8391 9515
1610 3365 5089 6254 8429 9933
1612 3373 5149 6443 8434
1672 3514 5224 6458 8446

VISHNU SERIES Dr No:8
1st Prize Rs.100000/- 968439
2nd Prize Rs.7000/- 02787
3rd Prize Rs.3500/-
06145 24702 30704 35808 42677
57997 66581 75335 79527 83369
4th Prize Rs.200/-
1850 2496 3113 4280 5428
6201 7028 7116 8693 9862
5th Prize Rs.100/-
0411 2271 2455 4942 5382
5790 7222 7495 8209 9590
6th Prize Rs.50/-
0113 1643 3237 4590 6251 7890
0143 1801 3371 4592 6521 7953
0187 1889 3446 4686 6556 7991
0252 2055 3517 4734 6698 8039
0310 2339 3528 4906 6722 8269
0359 2374 3542 4908 6782 8289
0509 2465 3543 4938 6793 8423
0560 2552 3650 5032 6891 8528
0762 2618 3699 5219 6947 8716
0772 2685 3832 5387 7198 8821
0903 2849 4016 5465 7210 8971
0982 2895 4055 5748 7211 9044
1048 2916 4135 5749 7216 9057
1119 2944 4243 5755 7275 9241
1300 2960 4286 5803 7400 9484
1427 3161 4476 5999 7643
1601 3168 4589 6018 7686

SWARNALAXMI SERIES Dr No:8
1st Prize Rs.100000/- 859305
2nd Prize Rs.7000/- 72818
3rd Prize Rs.3500/-
15959 26662 37733 48445 61221
61930 72457 83333 94305 94843
4th Prize Rs.200/-
0075 1453 4004 4064 6145
6716 7894 9240 9362 9894
5th Prize Rs.100/-
1164 3430 3617 3634 3920
6683 7085 7475 7533 9899
6th Prize Rs.50/-
0051 1702 3664 5183 7454 8620
0068 1707 3723 5289 7455 8642
0211 1849 3811 5364 7605 8673
0309 1940 3880 5409 7609 8697
0404 2052 4019 5441 7614 8732
0420 2057 4119 5515 7680 8867
0436 2153 4189 5516 7727 9026
0495 2333 4199 5522 7742 9079
0631 2580 4228 6128 7917 9235
1162 2639 4270 6275 8084 9521
1214 2720 4359 6401 8244 9526
1216 2851 4476 6591 8325 9529
1217 3025 4509 6744 8393 9626
1225 3036 4663 7135 8448 9884
1477 3135 4947 7182 8456 9886
1598 3431 5027 7244 8473
1680 3522 5171 7343 8583

LION SERIES Dr No:8
1st Prize Rs.100000/- 558615
2nd Prize Rs.7000/- 69995
3rd Prize Rs.3500/-
14453 14950 25955 36661 47736
69383 71722 82679 93355 93808
4th Prize Rs.200/-
2690 2866 5076 6308 7768
8152 8336 8483 9313 9563
5th Prize Rs.100/-
0596 2734 3180 3815 6314
6395 6932 7136 9130 9206
6th Prize Rs.50/-
0052 1798 3446 5778 7752 8641
0123 1899 3486 5796 7763 8675
0184 2102 4073 6257 7790 8725
0486 2119 4100 6265 7807 8763
0635 2219 4303 6792 7869 8816
0709 2222 4355 6796 7981 8840
0875 2282 4412 6797 7996 8878
0926 2314 4567 6800 8063 9012
1073 2451 4573 6964 8089 9072
1116 2481 4629 7053 8136 9128
1195 2495 4948 7148 8284 9379
1226 2606 5307 7198 8323 9525
1347 2724 5328 7255 8389 9739
1445 3151 5476 7303 8449 9884
1476 3176 5578 7420 8474 9934
1707 3417 5624 7679 8477
1731 3428 5643 7685 8539

# రూ.4,500 కోట్లతో స్వర్ణ గ్రామ పంచాయతీలు

>> వారం మచిలీపట్నం మండలంలోని భోగిరెడ్డిపల్లి, చిన్నాపురం గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ గ్రామసభల్లో మంత్రివర్యులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి మంత్రివర్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పూర్వపు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి స్వాతంత్ర సమరయోధులు టంగుటూరి ప్రకాశం పంతులు గారి 152 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రివర్యులు మాట్లాడుతూ దార్శనిక నాయకులైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆశయ సాధకులైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచనలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 13326 గ్రామ పంచాయతీలలో గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభలు నిర్వహించిదేశంలోని చరిత్ర సృష్టించామన్నారు.

# ప్రశ్నపత్రాలు లీకైతే కఠిన చర్యలు

>> నివాసంలో శుక్రవారం సమీక్షించారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలను సకాలంలో అందించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.అనకాపల్లి అనాధ శరణాలయంలో కలుషితాహారం తిని ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఘటనపై మంత్రి విచారం వ్యక్తంచేస్తూ ఆ సంఘటన పూర్వాపరాలపై ఆరా తీశారు.ఏజెన్సీసూ ళ్ళతో పాటు ప్రైవేట్ వ్యక్తులు నడిపే ఆశ్రమాలు కూడా నిరంతరం ట్రాక్‌చేస్తూ పర్యవేక్షించాలన్నారు. పాఠశాలల్లో ఇంటర్నల్,ఎక్స్‌టర్నల్ ప్రశ్నాపత్రాలు ఏ స్థాయిలో లీకైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.సెప్టెంబర్ లో మెగా పేరెంట్ - టీచర్స్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు.అదేవిధంగా అక్టోబర్,నవంబర్, డిసెంబర్ నెలల్లో సైన్స్ ఫేయిర్,స్పోర్ట్స్ మీట్స్ నిర్వహించాలని విద్యార్థుల్లో క్రీడానైపుణ్యాలను పెంపొందించేందుకు అవసరమైన స్పోర్ట్స్ కిట్స్ అందజేయాలన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లికి బెయిల్ మంజూరు

>> పిన్నెల్లి ప్రస్తుతం నెల్లూరు సెంట్రల్ జైల్లో ఉన్నారు. హైకోర్టు బెయిల్ ఇవ్వడంతో ఆయన జైలు నుంచి విడుదల కానున్నారు. పిన్నెల్లి విడుదలవుతున్న నేపథ్యంలో నెల్లూరు జైలు వద్ద భద్రతను పెంచారు. జైలు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 24-08-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
పంచమి ఉ.7.52, షష్ఠి తె.5.30,
అశ్వని సా.6.05,
వర్జ్యం మ.2.23-3.52, 2) తె.3.09-4.40
దు.ఉ.6.00-7.38
శుభసమయం : ఉ.7.40-8.20
సా.6.30-7.30
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ప్రత్యర్థులను సైతం అనుకూలంగా మార్చుకుంటారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**వృషభం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం వల్ల కొంత ఊరట చెందుతారు.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారు అరుదైన సత్కారాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు ఎదురైనా అధిగమిస్తారు. అకారణంగా వివాదాలు ఏర్పడుతాయి.

**సింహం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** కాంట్రాక్టుల కోసం చేసే యత్నాలలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితులు సాయం అందిస్తారు.

**వృశ్చికం:** నిరుద్యోగులకు వచ్చిన వార్త కొంత ఊరట కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు.

**ధనుస్సు:** ఉద్యోగుల విధి నిర్వహణలో ఒత్తిడులు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**మకరం:** ఎన్ని ఆటంకాలు ఎదురైనా పనుల నిదానంగా పూర్తి చేస్తారు. ఇతరుల విషయాల్లో జోక్యం తగదు.

**కుంభం:** సోదరుల నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**మీనం :** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. విలువైన వస్తు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సీమలో 'స్కిల్' వర్సిటీ

>> చేశారని మరో రూ.1500కోట్లు మరళా పంచాయతీలకు ఇస్తామని ప్రకటించారు. మైసూరి వారి పల్లె వేదికగా స్థానిక సర్పంచ్ సంయుక్త స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటి ఏర్పాటుచేయాలని కోరడం ఆశ్చర్యం వేసిందని తనకు కూడ ఈ ఆలోచనరాలేదన్నారు. కూటమి ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ గణాంకాలు సేకరించాలని నిర్ణయించామని యూనివర్సిటీ ఆలోచన తమకు రాలేదని పేర్కొన్నారు. ఏది ఏమైనా రాయలసీమలో స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటుకు ముందుకు వెళతామని ప్రజల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. గ్రామ పంచాయతీల్లో ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వ భూమి లేదంటే ఆవేదన కలుగుతోందన్నారు. మైసూరివారి పల్లెలో పంచాయతీ కేంద్రం లేదని ప్రజలు, పిల్లల కోసం ప్లే గ్రౌండ్ కావాలని అడిగారని ప్రభుత్వ భూమే లేకపోతే ఇది ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. దాతల దయాదాక్షిన్యాలతో ఆధారపడాల్సిందేనా అని ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు ఏమయ్యాయని ప్రశ్నించారు. గ్రామాల్లో ప్రభుత్వ భూములు కాపాడేందుకు అవసరమైన 'గూండా యాక్ట్' తీసుకువస్తామని ప్రకటించారు. పదవి తనకు అలంకారం కాదని ప్రజల కోసం అహర్నిషలు పనిచేస్తా అన్నారు. సినిమా జీవితం వేరు, నిజజీవితం వేరు అని పేర్కొన్నారు. సినిమా, రాజకీయంపై తనకు స్పష్టత ఉందని ప్రకటించారు. గ్రామ సభలతో జవాబుదారితనం పెరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,376 గ్రామ సభల్లో కోటి మంది ప్రజలు పాల్గొన్నారని పేర్కొన్నారు. ప్రజల అండదండలు ఉంటే ఏమి చేసేందుకు అయినా కూటమి ప్రభుత్వం సిద్ధం అన్నారు. రైల్వేకోడూరును పండ్ల రాజధానిగా చేస్తానన్నారు. కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు ప్రత్యేకంగా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అరకులో కాఫీ ఎలాగో, లేపాక్షిలో చేతి వృత్తులు ఎలాగో ఆ విధంగా పంచాయతీల్లో ఏదో ఒక ప్రత్యేకత ఏర్పరచుకోవాలని పండ్ల కేంద్రంగా రైల్వేకోడూరును అభివృద్ధి చేసేందుకు తాను కట్టుబడి ఉండాలని స్పష్టం చేశారు. ప్రజల్లో మార్పు రాకపోతే నాలాంటి వారు 10వేల మంది వచ్చినా దేశం బాగుపడదని అన్నా హజారే స్ఫూర్తితో రేలే గావ్ అభివృద్ధి నినాదంతో రాష్ట్రంలో గ్రామ పంచాయతీలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో పనిచేస్తామన్నారు. ఈ గ్రామ సభలో పంచాయతీ కోసం 8సెంట్ల స్థలాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చిన కారుమంచి నారాయణ అనే రైతుతో పవన్ కళ్యాణ్ సెల్ఫి దిగారు. నారాయణను ఆదర్శంగా తీసుకొని ప్రజల అవసరాలు తీర్చేందుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ కృష్ణ తేజ, స్థానిక ఎమ్మెల్యే అరవ శ్రీధర్ బాబు, రైల్వేకోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు, తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కాటంశెట్టి నాగేంద్ర, స్థానిక సర్పంచ్ సంయుక్త, రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# టంగుటూరి ఆశయ సాధనకు కృషి చేద్దాం



ఆంధ్రకేసరి ప్రకాశం పంతులకు నివాళి అర్పిస్తున్న మంత్రి సవిత

**బిసి సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత**

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు ఆశయ సాధనకు ఐక్యంగా కృషి చేద్దామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖా మాత్యులు ఎస్.సవిత పిలుపునిచ్చారు. టంగుటూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి తాడేపల్లి మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆమో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యోద్యమంలో టంగుటూరి ప్రకాశం పంతులు కీలకపాత్ర పోషించారన్నారు. తుపాకులు ఎక్కుపెట్టిన బ్రిటీష్ సైనికులకు తమ గుండెను చూపి, దమ్ముండే కాల్చండి అని ఎదురొడ్డి నిలిచిన ధీశాలి ప్రకాశం పంతులు అని ఆమో కొనియాడారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో మూడేళ్ల జైలు శిక్ష కూడా అనుభవించారన్నారు. తొలి భాషాప్రయుక్త రాష్ట్రమైన ఆంధ్ర రాష్ట్రానికి ఆయన మొదటి ముఖ్యమంత్రిగా సేవలం దించారన్నారు. మద్రాసు ప్రెసిడెన్సీ కి ప్రధాన మంత్రిగా కూడా పంతులు పనిచేశారన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు ప్రకాశం జిల్లా ఒంగోలు వాసి కావడం ఎంతో గర్వకారణమాన్నరు. టంగుటూరి జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు అందరమూ ఐక్యంగా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకం:సిఎం చంద్రబాబు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా సేవలు అందించిన ప్రకాశం పంతులు 153 వ జయంతి నేడు. రాజకీయాలలో ప్రకాశం పంతులు అనేక పదవులు చేపట్టారు. 1899లో రాజమహేంద్ర వరంలో హేమాహేమీలను ఓడించి పురపాలక కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. అనంతరం పుర పాలక సంఘం అధ్యక్షుడిగా, మద్రాస్ సౌత్ శాసనసభ ఎన్నికల్లో, కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడిగా పలు పదవులు చేపట్టారు. 1953 అక్టోబర్ 1న ఏర్పడిన ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు ప్రమాణ స్వీకారం చేశారు. న్యాయవాదిగా క్షణం తీరక లేకుండా గడిపే ప్రకాశం పంతులు మహాత్మా గాంధీ పిలుపుతో న్యాయవాద వృత్తికి స్వస్తి పలికి స్వాతంత్ర సంగ్రామం వైపు కదిలారు. ఉప్పు సత్యాగ్రహంలో కీలకపాత్ర పోషించారు. ఒంగోలు మండలం దేవరంపాడులోని తన నివాసాన్నే ఉద్యమానికి శిబిరంగా మార్చు కున్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్య మంలో పాల్గొని జైలు శిక్షను సైతం అను భవించారు. స్వరాష్ట్ర సాధనలోనూ ప్రకాశం పంతులు కీలక పాత్ర పోషించారు. 1940లో ఏలూరు, విశాఖపట్టణం మహాసభల్లో ప్రత్యేక ఆంధ్ర ఆవశ్యకతపై ఆయన చేసిన ప్రసంగాలు తెలుగు ప్రజల హృదయాలను తాకాయి. కాంగ్రెస్ మహాసభల్లో ప్రత్యేక రాష్ట్ర తీర్మానానికి రాజగోపాలాచారి అంగీకరించుకుంటే ఈ విషయాన్ని అప్పటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి ప్రకాశం పంతులే తీసుకెళ్లారు. తుపాకీ గుండుకు ఎదురుగా గుండె పెట్టి పోరాడిన ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జీవితం స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నిరాడంబరత, నిజాయతీ, పట్టుదల, క్రమశిక్షణ,నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతటి వారినైనా ఎదిరించడం ప్రకాశం పంతులు నైజమని ప్రశంసించారు. ప్రజా సంక్షేమమే ఊపిరిగా జీవించిన ఆంధ్రకేసరి, తెలుగువారి సాహసానికి, పౌరుషానికి ప్రతీక అని కొనియాడారు. టంగుటూరి ప్రకాశం పంతులు జయంతతి సందర్భంగా విశిష్ట వ్యక్తిత్వాన్ని, పోరాటాన్ని స్మరించుకుంటూ ఆయన స్మృతికి నివాళులు అర్పిద్దామన్నారు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని దర్శించిన 'బంగారు' భక్తులు!



**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంతవాసుడు అత్యంత సంపన్న వంతమైన దేవుడు... బంగారు దేవుడుగా కీర్తింపబడు తున్నాడు. అలాంటిది ఏకంగా స్వామివారి భక్తులు ఒంటినిండా బంగారు ఆభరణాలు ధరించి దర్శనానికి వస్తే సామాన్యభక్తులు వారిని చూసి నోటిన వేలువేసుకుని ఆశ్చర్యపోవడం కనిపించింది. అయితే ఈ బంగారుభక్తులు తిరుమల ఆలయంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వివరాల్లోకి వెళితే...మహారాష్ట్ర పూణేకు చెందిన గోల్డ్‌మాన్‌లు సన్నీనవవాగ్చేరీ, సంజయ్‌దత్తాత్రయ గుజార్, ప్రీతిసోనిలు మెడలో, చేతులకు అమూల్యమైన బంగారు కడియాలు, బ్రాస్‌లెట్లు, వ్రేళ్ళకు ఉంగరాలు,మెడలో అంతకుమించి పెద్దపెద్ద బంగారు ఆభరణాలు ధరించి మొత్తం 25కిలోలపైగా నగలు ధరించి తిరుమలకు వచ్చారు. శుక్రవారం ఉదయం శ్రీవాణి విఐపి బ్రేక్‌లో దర్శనానికి ఆలయంలోనికి చేరుకున్నారు. దర్శనం చేసుకుని ఆలయం వెలుపలకు రావడంతో అక్కడ ఉన్న భక్తుల దృష్టిని ఆకర్షించారు. ఒంటినిండా బంగా రంతో బంగారుదేవుడు ఏడుకొండల స్వామిని దర్శించు కున్నారు. అయితే ఇంత భారీమొత్తంలో బంగారునగలు ధరించిన వీళ్ళకు 15మంది భద్రత సిబ్బంది కాపలాగా రావడం మరో విశేషం. చివరకు భక్తులు బంగారు భక్తులతో ఫోటోలు దిగడానికి ఉత్సాహం చూపారు. ఇదిలా ఉండగా ఈ భక్తులు వచ్చిన కారుకు కూడా బంగారు కోటింగ్‌తోనే ఉండటం ఆశ్చర్యం. వాళ్ళు కారెక్కి వెళ్ళేవరకు భక్తులు అలానే చూస్తూ నిల్చుండిపోయారు.

# త్వరలో జాతీయ, అంతర్జాతీయ మద్యం బ్రాండ్లు:మంత్రి కొల్లు రవీంద్ర



ఉత్పత్తి చేసే మద్యాన్ని విదేశాలకు ఎగుమతికి అవకాశం కల్పించాలని సంఘం ప్రతినిధులు కోరగా మంత్రి అంగీకరించారు.

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా హయాంలో రాష్ట్రం నుంచి తరిమేసిన జాతీయ అంతర్జాతీయ మద్యం బ్రాండ్లను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఆల్కహాలిక్ బెవరేజస్ కంపెనీలు,గ్రెయిన్ బేస్డ్ డిస్టలరీస్ అసోసియేషన్ ప్రతినిధులతో సచివాలయంలో గురువారం ఆయన సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ వినియోగ దారులు కోరుకునే బ్రాండ్లన్నీ అందు బాటులో ఉంచు తామన్నారు. గ్రెయిన్ బేస్డ్ డిస్టలరీలు

# సంకట చతుర్థి హోమాలు, అభిషేకాలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద శుక్రవారం సంకట చతుర్థి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ముఖ్యఅతిదిగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్ హాజరైన పూజల్లో గణపతి హోమాలను ఏర్పాటు చేసారు. గతంలో ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా అంజూరు తారక శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో పలు సేవలకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలోనే సంకటహార చతుర్ధశి ఏర్పాటు చేసారు.ప్రతి కుటుంబం గణపతి హోమాలు జరుపుకునే రీతిలో ఏర్పాట్లు చేసారు.ఆయన ఈ సేవను అర్జిత సేవగా మార్చారు. ఆలయంలోని మహిమాన్వితుడై అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు నిర్వహించారు.ఆలయార్చకులు, వేదపండితులు కలశ స్థాపన గావించారు. శాస్త్రోక్తంగా గణపతి హోమాన్ని నిర్వహించారు. స్వామి వారికి విశిష్ట అలంకారం నిర్వహించారు. ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పూజలు నిర్వహించారు. ఎఇఓ లోకేష్‌రెడ్డి ఆలయ ఇన్సెపెక్టర్ నాగభూషణం, ఆలయ ఇన్సెపెక్టర్ సుదర్శనంనాయుడు వేదపండితులు శ్రీవత్సవ, అర్చకులు అనిల్‌శర్మ, పరిచారకులు రాజేశ్ శర్మ,ధర్మకర్తల పాల్గొన్నారు. ఆలయంలోనిర్వహించేసేవలకు భక్తుల నుంచి ప్రత్యేక గుర్తింపు వస్తుంది.శుక్రవారం నాటి కార్యక్రమాల్లో పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు.

# శ్రీవారి దర్శనంతో సంతోషం - ప్రముఖులు







**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సు లందుకున్నామని పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం తిరుమలేశుని ఆలయం వద్దకు వివిఐపిలు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి అధికారులు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ శ్యామ్‌సుందర్, తెలంగాణా ఎమ్మెల్యే నారాయణగుప్త, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిలకు స్వాగతం పలికారు. దర్శనానంతరం అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు ,శ్రీవారి చిత్రపటం అందజేశారు.

# రాష్ట్రానికి రూ.2547 కోట్ల సర్దుబాటు

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ తరపున ఆంధ్రప్రదేశ్ చెల్లిస్తూ వచ్చిన అప్పు మొత్తం రూ.2547 కోట్ల నిధులను కేంద్రం సర్దుబాటు చేసింది. ఆ నిధులను తెలంగాణ ఖాతా నుంచి ఏపీకి సర్దుబాటు చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విదేశీ ఆర్థిక సాయంతో అనేక పథకాలు చేపట్టారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన రుణాలను ఏపీ చెల్లిస్తూ వస్తోంది. ప్రాజెక్టులు తెలంగాణలో ఉన్నా అప్పుల విభజన జరగకపోవడంతో ఏపీ ఖాతా నుంచే వాటి చెల్లింపులు సాగిపోతున్నాయి. ఎప్పటి నుంచో ఈ నిధులను సర్దుబాటు చేయాటంటూ రాష్ట్రం పట్టుపడుతోంది. అనేక వేదికలపై ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గురువారం రూ.2547 కోట్ల నిధులను ఏపీకి సర్దుబాటు చేసింది.

# తెలంగాణ ప్రజలు సంతోషంగా ఉండాలి

## - ఎన్నికల కమిషనర్ పార్థసారథి



**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాత వార్తప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని, అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు తెలంగాణా రాష్ట్ర ఎన్నికల కమిష నర్ పార్థసారధి తెలిపారు. శుక్రవారం ఉదయం శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# టిటిడిలో కెమెరాలు, రాగిరేకులు వేలం



**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడిలో తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు స్థానిక ఆలయాల్లో భక్తులు తమ మొక్కుల్లో బాగంగా హుండీ ద్వారా కానుకగా సమర్పించిన ఉపయోగించిన,పాక్షికంగా దెబ్బతిన్న 06లాట్లు కెమెరాలను ఈనెల 28వతేదీ టెండర్ కమ్ వేలం వేయనుంది. అలాగే కానుకగా హుండీ ద్వారా సమర్పించిన కాపర్-2 ,సిల్వర్‌కోటెడ్ రాగిరేకులు ఈనెల 30,31వతేదీల్లో ఆఫ్‌లైన్‌లో వేలం వేయనున్నారు. సిల్వర్‌కోటెడ్ రాగిరేకులు 12 లాట్లు 2,400కిలోలు, కాపర్ 15లాట్లు 3వేల కిలోలు వేలం వేయనుంది. ఆసక్తిగల వారు టిటిడి మార్కెటింగ్ కార్యాలయం (వేలం)0877-226442 నెంబర్‌కుగానీ, "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జిని" సంప్రదించాలని టిటిడి తెలిపింది.

# దర్శనం కోసం దళారులను నమ్మి మోసపోకండి

## - దర్శనం టిక్కెట్లతో వ్యాపారంచేస్తే కఠిన చర్యలు - టిటిడి హెచ్చరిక

**తిరుమల,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం భక్తులు దళారులను నమ్మిమోసపోవద్దని, పలురకాల దర్శనాల పేరుతో మోసగాళ్ళు వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని టిటిడి హెచ్చరించింది. ఇప్పటికే తమిళనాడు రాష్ట్రం వేలూరుకు చెందిన ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు అన్నాదురై పాస్‌పోర్ట్‌లోని చివరినంబర్లు మార్చుచేసి ఆన్‌లైన్‌లో కల్యాణోత్సవం టిక్కెట్లు బుక్‌చేసి, అధిక ధరలకు విక్రయించినట్లు టిటిడి తెలిపింది. విజిలెన్స్‌వింగ్ దీనిపై నిఘా ఉంచి పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు. తమిళనాడుకు చెందిన నలుగురు భక్తులు గురువారం ఉదయం తిరుమల శ్రీవారి కల్యాణోత్సవానికి నకిలీ టిక్కెట్లతో వైకుంఠంలోనికి ప్రవేశించారు. వీరిని విజిలెన్స్‌అధికారులు గుర్తించి పట్టుకోవడంతో దళారీ విషయం వెలుగుచూసింది. కొంతమంది దళారులు భక్తులను ఇలా మోసం చేస్తున్నారని, అయితే భక్తులు నమ్మిమోసపోవద్దని హెచ్చరించారు. కాగా భక్తులు తమ దర్శనాలకు సంబంధించి టిటిడి అధికారిక వెబ్‌సైట్ "హెచ్‌టిటిపిఎస్://టిటిడిదేవస్థానమ్స్.ఎపి.జివోవి.ఇన్"వెబ్‌సైట్‌లోనే బుక్‌చేసుకోవాలని, దళారులను ఆశ్రయించి తమ దర్శన టిక్కెట్లు నష్టపోవద్దని టిటిడి మరోసారి విజ్ఞప్తి చేసింది.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 488 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

**విజయవాడ ఆగస్టు 23 ప్రభాతవార్త ప్రతినిధి:** నోటిఫికేషన్ ను జారీ చేసిన ఏపీ మెడికల్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డు మెంబర్ సెక్రటరీ. డైరెక్ట్ లేటరల్ ఎంట్రీ ద్వారా శాస్వత ప్రాతిపదికన బ్రాడ్, సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ. పోస్టులు అర్హతల వివరాలకోసం హెచ్‌టిటిపిఎస్://డిఎమ్ఇ.ఎపి.ఎన్ఐసి.ఇన్, ఎస్://ఎపిఎమ్ఎస్ఆర్‌బి.ఎపి. జిఓవి.ఇన్/ ఎమ్ఎస్ఆర్‌బి/ వెబ్సైట్ లను చూడొచ్చు. ఆసక్తి ఉన్న వారు 23.08.2024నుండి 09.08.2024 లోపు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

**VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY**

VMRDA

**"e"- Procurement Tender Notice**

**VMRDA,** Visakhapatnam is inviting tender on "e" Procurement Platform for 5 Nos of works with a total **ECV of Rs.254.07 Lakhs** with last date varying from **05-09-2024.**

For further details is logon to **www.apeprocurement.gov.in**

**Sd/- Metropolitan Commissioner, VMRDA**

**CSB Bank**

Trusted Heritage Smart Future

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 3rd September 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on date 19.08.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| | SABBAVARAM | | | | |
| 270 | PILLALA RAMU NAIDU | 7548918 | 1 | 37871.79 | 7.5 |
| 271 | GOKADA ROHIT | 4769687 | 3 | 166599.39 | 32.2 |
| 272 | SABBAVARAPU KANAKARAJU | 4379432 | 3 | 332628.12 | 64.7 |
| 273 | MADDALA VEERA VENKATA VINAY | 7455566 | 1 | 301128.17 | 59 |
| 274 | SVAYAM VARAPU VENKATARAMANA | 4798971 | 1 | 109869.74 | 21.3 |
| 275 | MUNIBAR JENA | 4675215 | 1 | 11543.22 | 2.5 |
| 276 | KANDULAPATI BHAGYALAKSHMI | 4563266 | 1 | 56551.92 | 11 |
| 277 | KELLA ADINARAYANA | 7495526 | 1 | 915940.51 | 177.7 |
| 278 | KANAMAREDDI JOGINAIDU | 4655654 | 1 | 117901.69 | 22.8 |
| 279 | JAMI KRIASHNA | 4797670 | 1 | 114600.6 | 22.7 |
| 280 | NADISETTI NAGARAJU | 4544710 | 2 | 124184.56 | 24.2 |
| 281 | VANKARA HEMALATHA | 4548446 | 1 | 14082.86 | 3.1 |
| 282 | KOTARU SAI PHANI TEJA | 4798719 | 1 | 186766.72 | 36.1 |
| 283 | POTNURU PRASAD | 4770692 | 2 | 203863.18 | 40.8 |
| 284 | ARSI APPARAO | 4669500 | 1 | 197944.92 | 49.1 |
| 285 | VADISALA CHENDRARAO | 7514240 | 1 | 352372.96 | 69.3 |
| 286 | MAJJI RANGANADH | 7720813 | 1 | 95072.63 | 18.6 |
| 287 | MADHENI SIVA | 4794800 | 1 | 112340.76 | 21.9 |
| 288 | BHUPATHI APPARAO | 4375407 | 1 | 121183.26 | 23.5 |
| 289 | SHEIK ANSARVALLI | 4693722 | 1 | 114249.38 | 22.2 |
| 290 | VADISILA APPALARAJU | 4799777 | 1 | 24937.53 | 5.2 |
| 291 | UPPILI APPALANAIDU | 4461276 | 1 | 8958.57 | 2.2 |
| 292 | SINGAMPALLI SWATHI | 4643167 | 1 | 61095.94 | 12.3 |
| 293 | IMANDI MAHALAXMI | 4442923 | 1 | 15379.67 | 3.1 |
| 294 | RONGALI JAYA KIRAN | 4472215 | 1 | 59874.6 | 15.7 |
| 295 | CHINTHALA HARIKRISHNA | 4798529 | 1 | 201171.38 | 39 |
| 296 | NAGOJU SURYALAXMI | 4657293 | 1 | 30964.93 | 6.2 |
| 297 | SAMMANGI RAJU | 4538041 | 1 | 117219.74 | 22.7 |
| 298 | PRATAPARAO SAI PRASAD | 4799577 | 1 | 128353.84 | 24.8 |
| 299 | BOKAM HARI | 4623028 | 1 | 60677.16 | 11.8 |
| 300 | GORLI APPALANAIDU | 4670721 | 1 | 162684.04 | 34.6 |
| 301 | ABOTHU RAMESH | 4370949 | 1 | 19730.31 | 3.9 |
| 302 | MADHENI LOVA KANTHA | 4794796 | 1 | 200765.82 | 39.1 |
| 303 | USHEN SHAIK | 4789291 | 1 | 149012.85 | 29 |
| 304 | JALLI RAVANAMMA | 4533372 | 4 | 124809.37 | 23.5 |
| 305 | SHEK KHAN SAHEB | 4789673 | 1 | 109766.96 | 21.3 |
| 306 | KANDIPALLI ESWARA RAO | 4523144 | 2 | 75028.52 | 16.4 |
| 307 | BANTHIKOLLA PADMA | 4426940 | 1 | 45096.54 | 9 |
| 308 | MUMMANA RAJA | 4619974 | 1 | 226848.97 | 44 |
| | KAKKINADA | | | | |
| 309 | PEETHA RAVI TEJA | 7727932 | 1 | 95973.36 | 18.8 |
| 310 | YERRAMNEEDI RAMAMAHESWARI | 7516605 | 2 | 166302.84 | 32.8 |
| 311 | KANDREGULA SUBRAHMANYAM BABU | 7545808 | 1 | 124411.45 | 24.2 |
| 312 | KALADI CHANDRASEKHAR | 7780740 | 3 | 243836.03 | 47.4 |
| 313 | KOTHAGALLA CHANDRA KUMARI | 4610237 | 2 | 111317.73 | 21.4 |
| 314 | MANDAL AMITH KUMAR | 4783042 | 1 | 60984.94 | 11.8 |
| 315 | PONNAMANDA SRINIVASAMMA | 7563558 | 3 | 854635.05 | 160.1 |
| 316 | VINJAMALLA YEDUKONDALU | 7793764 | 1 | 144135.1 | 28 |
| 317 | BANDELA SHIVA SAI PANENDRA KUMAR | 7710553 | 1 | 29696.3 | 5.7 |
| 318 | NEMALA LAKSHMI MANGA | 4613884 | 2 | 219411.14 | 42.5 |
| 319 | MALLE SIVAJI | 7386939 | 3 | 263355.84 | 51.3 |
| 320 | SAYYED SANJAREE | 7865752 | 3 | 902976.42 | 176.1 |
| 321 | PALA VASANTHI | 7868686 | 2 | 683105.15 | 133.3 |
| 322 | GOTAM SHARMILA RANI | 7545854 | 1 | 320576.85 | 62.4 |
| 323 | TAVITIKI KARUNA KUMAR | 7609579 | 2 | 2380914.28 | 450.4 |
| 324 | MAGAPU VARAPRASAD | 4766898 | 1 | 28946.89 | 5.7 |
| 325 | SRUGARAM SAI MANOHAR | 7698753 | 4 | 221454.39 | 43 |
| 326 | JANAKI MANTINA | 7860722 | 2 | 369498.21 | 71.7 |
| 327 | KOPPISETTY MANI SATYA BHASKARA | 4793679 | 3 | 360467.32 | 70.4 |
| 328 | NEELAPALLI KOTESWARARAO | 7419519 | 1 | 76985.45 | 14.9 |
| 329 | YENUGUPALI PAL | 7860859 | 1 | 870277.18 | 168.7 |
| 330 | ARJILI SIVA | 7487104 | 2 | 50024.64 | 9.8 |
| 331 | THATAVARTHI SIVA GOPAL KRISHNA | 7751549 | 1 | 11032.86 | 2.2 |
| | GAJUWAKA | | | | |
| 332 | KANDIPILLI CHINNATHALLI | 7388972 | 2 | 304540.03 | 59.8 |
| 333 | CHINNA NARALASETTY | 4671408 | 1 | 103807.77 | 20.3 |
| 334 | KANITHI ANANTHA LAKSHMI | 7544687 | 1 | 101664.58 | 20.2 |
| 335 | VUPPILI VENKATA RAMANA | 7715255 | 4 | 622837.53 | 136.4 |
| 336 | PADALA UDAY BHASKAR | 7577051 | 1 | 42741.56 | 8.3 |
| 337 | DASAMANTHULA JEEVANKUMAR | 7627333 | 4 | 1582649.57 | 312.2 |
| 338 | VARDANTI BALAJI PRASAD | 7712364 | 5 | 571693.21 | 107.6 |
| 339 | CHEEKATI KARTHIK | 7433128 | 1 | 122145.48 | 24 |
| 340 | MALLA DHANA APARNA DEVI | 7605070 | 2 | 383086.68 | 77.1 |
| | NARSIPATNAM | | | | |
| 341 | RAJA KUMARI DASARI | 7769639 | 1 | 117921.6 | 22.7 |
| 342 | BAGGU MOHANA RAO | 7437026 | 4 | 511897.86 | 101.2 |
| 343 | KILLADA LAXMI | 4782176 | 1 | 111867.24 | 22 |
| 344 | BEESETTI LAXMI | 4729435 | 1 | 180591.42 | 35 |
| 345 | TALLAPUREDDI SRI PHANI KUMAR | 7407764 | 4 | 1778802.64 | 348.3 |
| 346 | RAMAKRISHNA MAARI | 7334644 | 1 | 82037.12 | 16.5 |
| 347 | NANDIPALLI RAVIKUMAR | 7452569 | 3 | 272839.03 | 53.2 |
| 348 | DWARAMPUDI SUSEELA | 7872843 | 1 | 367223.13 | 71 |
| 349 | MEDISETTI NARASIMHA NAIDU | 4780825 | 2 | 164711.59 | 34.1 |
| 350 | NANDIPALLI RAMALAKSHMI | 4778219 | 1 | 133306.85 | 26.2 |
| 351 | BANDARU NARENDRA | 4777251 | 1 | 111202.71 | 22 |
| 352 | ANIMIREDDI SOMA SATYA AKHIL KUMAR | 4642221 | 1 | 169267.11 | 33 |
| 353 | SRUNGAVARAPU SARATH KUMAR | 4776586 | 4 | 70490.54 | 14 |
| 354 | CHEMALA APPLA NAIDU | 4658019 | 1 | 120793.33 | 25.5 |
| 355 | SABBAVARAPU SRINIVASU | 4567687 | 1 | 193620.57 | 37.6 |
| 356 | PUNYAMANTHULA RAJU | 7565705 | 1 | 60901.05 | 12 |
| 357 | A VENKATANARASIMHA | 7728858 | 4 | 739290.16 | 138.3 |
| 358 | PILLA VAMSILATHA | 4785226 | 1 | 95156.07 | 18.6 |
| 359 | BODDU APPALANAIDU APPALA NAIDU | 7377674 | 1 | 25099.38 | 16 |
| 360 | RONGALA V S S NARAYANA | 4782457 | 2 | 356212.2 | 68.5 |
| 361 | KUSIREDDI AMMAJI | 4794884 | 1 | 215567.12 | 42 |
| 362 | SAKHILETI NILAVENI | 7531615 | 1 | 42993.6 | 8.3 |
| 363 | ANGARA LOVA RAJU | 7343969 | 1 | 13332.09 | 2.6 |
| 364 | GALI NAGESWARARAO | 7524556 | 1 | 49854.37 | 9.8 |
| 365 | VANTAKULA KARTHIK | 4788657 | 1 | 57540.05 | 11.2 |
| 366 | BOTSA LAXMANARAO | 4798208 | 1 | 113238.6 | 22 |
| 367 | MAKIREDDI PRASAD | 4787643 | 4 | 434610.63 | 81.8 |
| 368 | BHEEMIREDDI RAJU | 4666877 | 4 | 592202.89 | 115.7 |
| 369 | SINGAMPALLI RAMALAKSHMI | 7864437 | 1 | 64065.56 | 12.4 |
| 370 | VUTA SHYAM KUMAR | 7446603 | 2 | 528187.89 | 100.7 |
| 371 | VANIMINA SATYANARAYANA | 4799739 | 1 | 139414.5 | 27 |
| 372 | GEDDAM ASHOK | 7337437 | 1 | 77104.18 | 15 |
| 373 | REDDI RAMALAKSHMI | 4611192 | 2 | 244855.82 | 48 |
| 374 | ERELLI SRINU | 7712437 | 1 | 56651.09 | 11 |
| 375 | KUNDRAPU SRINU | 4622004 | 1 | 133250.31 | 28.7 |
| 376 | NALLABELLI GOVINDU | 4619998 | 1 | 151749.39 | 30 |
| 377 | VITTAMSETTI NARENDRA KISHORE BABU | 4605340 | 4 | 1385246.43 | 257.6 |
| 378 | DAMMU ANJANEYULU | 4796650 | 1 | 50704.93 | 10.2 |
| 379 | POTALA GOVINDA RAO | 7507350 | 1 | 68753.95 | 13.5 |
| | RAVULAPALEM | | | | |
| 380 | KETHA GANGADHAR | 7839321 | 1 | 163646.72 | 31.7 |
| 381 | SEELAM NAGESWARARAO | 7567614 | 1 | 205718.46 | 39 |
| 382 | KETA PREM KUMAR | 7429827 | 2 | 301498.63 | 61.2 |
| 383 | GRANDHI NAGESWARARAO | 7740620 | 3 | 397640.19 | 80.9 |
| 384 | MATTA SATYANARAYANA | 7521238 | 1 | 526515.31 | 98.7 |
| 385 | KOPPI SETTI JAYA LAXMI | 7400044 | 8 | 846594.93 | 167.25 |
| 386 | KETA NARASIMHAMURTHY M | 7521790 | 1 | 121102.36 | 23.4 |
| 387 | RAGIREDDY RAJYA LAKSHMI | 7424071 | 2 | 57364.11 | 11.15 |
| 388 | CHELLE ANUSHA | 7690751 | 1 | 1034530.84 | 194.5 |
| 389 | YADLA SIVA RAMA KRISHNA | 7540506 | 5 | 1348486.63 | 277.05 |
| 390 | KOMANAPALLI SUDHARANI | 4554027 | 2 | 44295.48 | 8.7 |
| 391 | DUNDI DINESH | 7451874 | 1 | 34967.97 | 7 |
| 392 | KARUPATI ANIL KUMAR | 7614406 | 2 | 1114499.9 | 210 |
| 393 | KOMAATI RAMAKRISHNA | 4624971 | 1 | 80010.4 | 15.5 |
| 394 | ADAPA SATYA | 4646314 | 2 | 39724.23 | 8 |
| 395 | KANAKALA JAJIBABU | 4556375 | 1 | 22320.24 | 4.5 |
| 396 | PASIM SURI BABU | 4616339 | 5 | 542562.11 | 106.7 |
| 397 | GUMMADI RAJENDRABABU | 4505986 | 2 | 130387.86 | 25 |
| 398 | KASANI SAI KRISHNA | 4562283 | 1 | 80416.3 | 15.6 |
| 399 | SINGAMSETTI KRISHNAVENI | 7484640 | 1 | 80309.44 | 15.3 |
| 400 | KANCHI SRILAKSHMI | 7415213 | 2 | 267387.73 | 53.8 |
| 401 | CHINTHAKULA BHIMESH | 7452896 | 1 | 158433.34 | 31.2 |
| 402 | MALLIPUDI VASANTA RAYUDU | 7711476 | 10 | 2152725.46 | 410.2 |
| 403 | PHYDIKONDALA VENKATA SUBBARAO | 7699562 | 1 | 347840.39 | 65 |
| 404 | JAGADALA UMA MAHESWARI | 7810630 | 3 | 1875810.85 | 343 |
| 405 | GARAGA DURGA PRASAD | 4791175 | 1 | 18083.01 | 3.6 |
| 406 | PILLI SRINIVAS | 7512718 | 1 | 82582.24 | 17.1 |
| 407 | SAYYAD VALLI BABU | 7697141 | 4 | 375962.97 | 70.94 |
| 408 | CHELLE PREM KUMAR | 7622699 | 1 | 239467.61 | 45 |
| | DRAKSHARAMA | | | | |
| 409 | SAMPATHI SATYA NARAYANA MURTHY | 7707925 | 2 | 287609.89 | 55.92 |
| 410 | KUDUPUDI VENKATESH | 4664921 | 3 | 228767.41 | 45 |
| 411 | ACHANTA VEERABABU | 4781539 | 1 | 103081.88 | 20.3 |
| 412 | YEDLA GANGA BHAVANI | 7690244 | 1 | 65118.93 | 12.7 |
| | PEDAGUMMALURU - ADDAROAD | | | | |
| 413 | GOMPA APPARAO | 4662716 | 1 | 25209.37 | 5 |
| 414 | BONDI GOVIND | 4799611 | 1 | 26348.4 | 5.2 |
| 415 | PENUBOTHULA SRINIVASA | 7387452 | 2 | 158089.47 | 30.71 |
| 416 | NAKARAPU SIVA SAGAR | 4412526 | 1 | 27646.32 | 5.4 |
| 417 | KOLLI NANAJI | 4624123 | 7 | 644382.87 | 129.85 |
| 418 | CHINDADA CHINNA | 4769593 | 1 | 46419.01 | 9.1 |
| 419 | DEVARA SRINU | 4621605 | 1 | 90978.39 | 17.57 |
| 420 | RAYAVARAPU NAGENDRADORA | 4472175 | 4 | 837444.11 | 173.1 |
| 421 | PINAPATRUNI DURGA PRASAD | 4788671 | 2 | 72091.74 | 14.3 |
| 422 | TIRUNAGARI | 4652330 | 1 | 96771.11 | 18.8 |
| 423 | ALLU NAGESWARARAO | 4629280 | 1 | 55220.02 | 10.9 |
| 424 | SINGAMSETTY LOVARAJU | 4794926 | 1 | 78655.49 | 15.3 |
| 425 | SANA NANAJI | 7739310 | 5 | 1320856.47 | 264.2 |
| 426 | KARE SURESH | 4553793 | 4 | 207718.62 | 43.2 |
| 427 | SIRIPALLI JAGGA | 4813633 | 1 | 18482.26 | 4.4 |
| 428 | PIKKI VENKATESWARARAO | 4391477 | 6 | 482269.36 | 94.7 |
| 429 | NOOKARAJU KARE | 4800724 | 1 | 97088.96 | 18.8 |
| | SUNKARAPALEM | | | | |
| 430 | KOPPISETTI VENKATARAMANA | 7715277 | 2 | 224361.56 | 48.6 |
| 431 | PALEPU LOVARAJU | 7706603 | 1 | 270795.81 | 52.3 |
| 432 | KHANDAVALLI PEDA VADAPALLI | 4777152 | 2 | 261273.42 | 50.9 |
| 433 | REDDI GANGA MAHESH | 7866054 | 2 | 151368.47 | 29.4 |
| 434 | MUMMIDI SANDEEP | 7707985 | 2 | 131387.43 | 25.7 |
| 435 | MUDDANA SURESH | 7706855 | 1 | 88898.5 | 17.2 |
| 436 | JAMPANA SRIHARI | 7378054 | 3 | 308076.31 | 59.4 |
| 437 | PULIDINDI SHYAM BHARATH | 7440818 | 1 | 130511.42 | 25.3 |
| 438 | SALADI GANGABABU | 7786669 | 2 | 63195.6 | 12.3 |
| 439 | ADDEPALLI VENKATA SURESH GUPTA | 7613376 | 5 | 2046168.92 | 388 |
| 440 | KUPPALA BRAHMA MAHESWARA RAO | 7362759 | 4 | 226139.63 | 44.2 |
| 441 | MORTHA BHAGYA LAXMI | 7738021 | 2 | 876775.32 | 178.3 |
| 442 | SURAMPUDI SRIDEVI | 7393084 | 3 | 276978.07 | 54.1 |
| 443 | GUBBALA VENKATESH | 4781545 | 1 | 44451.1 | 8.8 |
| 444 | DOMMETI DASHARATHA RAMUDU | 7650268 | 1 | 99412.69 | 19.3 |
| 445 | MATTAPARTHI SUBRAHMANYAM | 7667978 | 5 | 437134 | 86.9 |
| 446 | SURAMPUDI SRINIVAS | 7354557 | 1 | 28985.04 | 5.7 |
| 447 | NATHI NARESH RAJA | 7853651 | 1 | 150776.78 | 29.5 |
| 448 | SALADI GANGARAJU | 7823466 | 5 | 1032230.86 | 196 |
| 449 | MATTAPARTHI GANESH KUMAR | 4783161 | 3 | 306710.46 | 59.7 |
| 450 | DHULIPUDI CHAKRA VENKATA NAGA MANIKANTA SWAMI | 7615481 | 2 | 2574272.3 | 510.4 |
| 451 | NIMMAKAYALA SRINIVASARAO | 7751819 | 1 | 275057.16 | 53.6 |
| 452 | KUPPALA SRINIVAS | 7359594 | 1 | 87931.96 | 17 |
| 453 | RAYUDU VENKATARAMANA | 7637787 | 2 | 173650.95 | 34 |
| 454 | BOEDI SRINIVAS | 4779546 | 1 | 77679.55 | 15.3 |
| 455 | KALAKONDA PRABHUKUMAR | 7670276 | 2 | 52645.72 | 9.9 |
| 456 | VEGESNA RAMARAJU | 7420765 | 2 | 768187.43 | 158 |
| 457 | NAGARAJU RAYUDU | 7701753 | 1 | 81906.16 | 15.3 |
| 458 | VASAMSETTI SRINUVASU | 4784064 | 3 | 139945.35 | 27.4 |
| 459 | GODA DILEEP | 7794755 | 1 | 52710.75 | 10.3 |
| 460 | NANDIKOLLA VENKATA RAMANA | 4452252 | 1 | 124917.46 | 24 |
| 461 | PATANALA KUMARI | 4671214 | 1 | 199324.86 | 38.8 |
| 462 | PILLI RAMBABU | 7795066 | 1 | 59293.21 | 11.5 |
| 463 | KONA NAGA MALLESWARARAO | 7679050 | 5 | 657407.45 | 131.9 |
| 464 | DONGA VEERABADRARAO | 7867271 | 1 | 26821.01 | 5.2 |
| | DUPPITURU | | | | |
| 465 | DULI DHARMA RAJU | 4797421 | 1 | 83965.11 | 17.13 |
| 466 | CHINTAKAYALA RAMANI | 4788637 | 1 | 4219.9 | 40.69 |
| 467 | JALLA RAMA KRISHNA | 4489247 | 3 | 220566.73 | 42.71 |
| 468 | MYLAPALLI NOOKARAJU | 4786707 | 2 | 326944.36 | 63.7 |
| 469 | GANAGALLA DHANARAJU | 4533380 | 3 | 466167.3 | 92.52 |
| 470 | PUKKALLA DHANARAJU | 4567774 | 3 | 248713.4 | 48.41 |
| 471 | MERUGU APPALARAJU | 4546014 | 1 | 83149.8 | 16.36 |
| 472 | SANNIPALLI GOVINDA RAJU | 4792186 | 1 | 12058.22 | 2.39 |
| 473 | PURRE RAVI CHANDRA | 7543528 | 1 | 12555.75 | 2.5 |
| 474 | PUKKALLA RAJU | 4564984 | 1 | 206755 | 40.22 |
| 475 | PUKKALLA APPALARAJU | 4585000 | 2 | 91348.26 | 18.39 |
| 476 | KOVIRI MUTHAYLU | 4514276 | 1 | 93142.2 | 18.16 |
| 477 | DHARMIREDDI MADHU | 4781701 | 1 | 58266.49 | 11.5 |
| | ANNAVARAM | | | | |
| 478 | KADUPUKUTLA SRINU | 7447368 | 2 | 124689.03 | 24.4 |
| 479 | DOPANA SATYAVATHI | 4633719 | 2 | 101735.46 | 19.6 |
| 480 | PAKKURTHI SRINU | 4431282 | 1 | 108026.38 | 21.5 |
| 481 | DONGA PRAGNA | 7776831 | 3 | 1242111.65 | 246.4 |
| 482 | PALLA SAI LAXMI | 7496021 | 2 | 130795.76 | 25.6 |
| 483 | ATHI LAKSHMI | 4789621 | 1 | 158061.92 | 31 |
| 484 | BEZAVADA VIJAYA LAXMI | 7724202 | 5 | 297236.99 | 57.5 |
| 485 | ANUSURI VENKATA SIVA KRISHNA | 4798374 | 2 | 63878.9 | 12.5 |
| 486 | KOYYA DURGA GOVINDU | 7842915 | 1 | 70078.84 | 14 |
| 487 | SIVAKOTI PAVANI | 7503507 | 3 | 383576.67 | 74 |
| 488 | AYITHIREDDY VENKATA JAYALAKSHMI | 4534873 | 52 | 3377754.23 | 742.32 |
| 489 | PAPPUREDDY GOVINDHU | 4801513 | 47 | 1995480.72 | 465 |
| 490 | CHALLA SIRISHA | 7520673 | 8 | 304065.12 | 75.7 |
| 491 | KAARAPUREDDY ARJAMMA | 4782879 | 2 | 131633.95 | 25.8 |
| 492 | GANDREDDI VENKATA DURGA SAI KRISHNA | 7790155 | 51 | 1781979.09 | 454.4 |
| 493 | PANDHI LAKSHMI GANESH | 7795762 | 4 | 382309.08 | 78.3 |
| 494 | GODE GANGADHAR | 4496196 | 2 | 101839.62 | 21.3 |
| 495 | GUTTHURTHI VEERESH BABU | 4614204 | 1 | 21889.78 | 6 |
| 496 | MARNEEDI RANI | 7465449 | 3 | 777942.1 | 152.6 |
| 497 | NEMALA RAMAKRISHNA YADAV | 4559169 | 1 | 404039.5 | 79.7 |
| 498 | CHOKKA SRINIVSRAO | 7803184 | 5 | 465831.74 | 92.8 |
| 499 | SAVITHALA SATYA GANESH | 7595978 | 3 | 203740.49 | 43.6 |
| | RAMACHANDRAPURAM | | | | |
| 500 | SADE AVINASH | 4581685 | 2 | 200493.87 | 38 |
| 501 | KONDEPUDI VEERA VENKATA SATYANARAYANA | 4553732 | 1 | 123400.45 | 23.9 |
| 502 | PALIVELA KUMARI | 4749146 | 1 | 19646.26 | 3.8 |
| 503 | CHALLAPALLI VIJAYAKUMAR | 4707760 | 1 | 61408.95 | 11.9 |
| 504 | VELAGALA KIRAN REDDY | 4657142 | 1 | 62017.54 | 14 |
| 505 | VASAMSETTI LOVA DURGA PRASAD | 4322771 | 2 | 208470.05 | 40.09 |
| 506 | KOLAMURI CHIRANJEEVI | 4789536 | 1 | 20729.46 | 4.4 |
| 507 | ADAPA VEERA BHADRARAO | 7382526 | 3 | 102542.57 | 19.6 |
| 508 | DANDINGI SATTIRAJU | 4563386 | 4 | 211651.39 | 54.7 |
| 509 | CHALLAPALLI ANANTHALAKSHMI | 4592373 | 5 | 424416.69 | 81.2 |
| 510 | TATAPUDI RAJESH | 4676695 | 1 | 17223.16 | 4 |
| 511 | MEKALA SUNANDAKUMAR | 4782963 | 1 | 121763.27 | 23.8 |
| 512 | MALLIPUDI SRI LAKSHMI GANGABHAVANI | 4534950 | 1 | 137029.01 | 27 |
| 513 | PALIVELA SANTOSH | 7868379 | 1 | 82045.2 | 17.1 |
| 514 | GUTTULA VIJAYA DURGA KUMAR | 7419960 | 1 | 18989.31 | 3.8 |
| 515 | DANGETI SRINIVAS | 4563127 | 2 | 115156.33 | 22.7 |
| 516 | TEKI MANGA | 7530487 | 3 | 2027667.43 | 379.5 |
| 517 | ACHANTA SATYANARAYANA | 7383757 | 3 | 725156.16 | 141.7 |
| 518 | KHANDAVILLI SAI RAM | 7865478 | 1 | 294399.72 | 57.16 |
| 519 | MADIKI VIJAY KUMAR | 7605900 | 1 | 104840.1 | 20.4 |
| 520 | PUVULLAPALLI VEERRAJU | 4660187 | 3 | 49173.55 | 10 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer**
**CSB Bank**

VISAKHAPATNAM | 24 August 2024

# ఇంద్రకీలాద్రిలో వైభవంగా వరలక్ష్మి వ్రతాలు

## - ముచ్చటగా దుర్గమ్మ ఆలయం ముస్తాబు





బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి వేదాశీర్వచనాలు అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 23, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో శ్రావణమాసం 3వ శుక్రవారం సందర్భంగా శ్రీ వరలక్ష్మి వ్రతాలు వేదోక్తంగా జరిగాయి. ఉదయం 7.30లకు ఆర్జితసేవగా, 10గంటల కు 500 మందికి ఉచితంగా దేవాలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ వరలక్ష్మి వ్రతాల్లో ఆలయాధికారులు వ్రతానికి అవసరమయ్యే సామాగ్రిని ఉచితంగా అందించారు. అనంతరం వ్రతాల్లో పాల్గొన్న భక్తులను శ్రీ దుర్గమ్మవారి దర్శనానికి క్యూలైన్ల ద్వారా పంపారు.

**- రాష్ట్ర దేవదాయశాఖ మంత్రికి కంచి, శృంగేరీ పీఠాధిపతుల సూచనలు:** రాష్ట్ర దేవదాయ శాఖ నిర్వహణలో పాటించవలసిన విధులు, నిర్ణయాలను తెలుసుకోడానికి రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి జగద్గురు శృంగేరీ పీఠాధిపతి స్వామివార్లను,. కంచిలోని కామకోఠి సర్వజ్ఞపీఠం పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారిని దర్శించుకుని వారివద్ద సూచనలు అందుకున్నారు. ఆగమ నియమాలు, దేవాలయాలో పాటించాల్సి న ఆగమ విధానాలను వారివద్ద తెలుసుకుని పలుసూచనలనందుకున్నారు. శ్రీ కంచి పీఠాధిపతులకు పాదకానుక, వస్త్రంలను మంత్రి సమర్పించారు. అనంతరం కంచి పీఠాధిపతులు మంత్రికి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావుకు అనుగ్రహభాషణంతో పాటు తీర్థం, ప్రసాదం అందించారు.

**- దుర్గమ్మ సేవలో దగ్గుపాటి పురందేశ్వరి:** దుర్గమ్మను శుక్రవారం బిజెపి రాష్ట్రాధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనానంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదస్వస్తి పలికారు. ఈ సందర్భంగ పురందేశ్వరి శ్రీ అమ్మవారికి జరిగే ఖడ్గమాలార్చన, శ్రీ మల్లేశ్వర స్వామివార్ల అభిషేకసేవల్లో పాల్గొన్నారు.

**- అలరించిన నృత్యనీరాజనం:** దుర్గమ్మకు శుక్రవారం కాకినాడలోని శ్రీ జ్యోతి నృత్యకళాశాలకు చెందిన నాట్యాచార్యులు ఎం లక్ష్మి జ్యోతి మరియు వారి శిష్యబృందం సమర్పించిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. థిల్లానా, భరతనాట్యం, అలరింపు ఆంధ్రనాట్యం, గంగాధర ఆంధ్రనాట్యం, జతిస్వరం కూచిపూడి, రామాయణశబ్దం కూచిపూడి, వినాయకకౌతం కూచిపూడి, బ్రహ్మాంజలి కూచిపూడి, నటేశకౌతకు భరతనాట్య భంగిమల్లో నృత్యాన్ని సాగించారు. అలాగే మహిషాసుర మర్దిని, ఓం శర్వాణి, భావములోన, విన్నపాలు వినవలె, ముద్దుగారేయశోధ, అదివో అల్లదివో, అఖిలాండేశ్వరి, ఝణుతశబ్దం, అయిగిరి నందిని, నారాయణతే నమోనమో, మధురం మధురం, మహాకనకదుర్గ, శివపంచాక్షరి లకు వారందించిన భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్య విన్యాసాలు ఆహుతులనుమంత్రముగ్ధులను చేశాయి.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరుగుతున్న శాశ్వత అన్నదాన పథకానికి విశాఖపట్నానికి చెందిన పేరిచర్ల జానకి రామరాజు రు.1,00,116లను పేరిచర్ల రూపవతి రాజు రు.1,01,116 లను విరాళంగా విరాళంగా శుక్రవారం నిత్యాన్నదాన పథకానికి అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం , మెమొంటోలు ఇఓ కెఎస్ రామారావు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



# టిటిడి జెఇఒ హోదాలో జైళ్లశాఖ డిఐజి రవికిరణ్ !?

## - డిప్యూటేషన్‌పై రెండురోజుల్లో పోస్టింగ్

**తిరుపతి,ఆగస్ట్ 23ప్రభాతవార్తప్రతినిధి:** జైళ్లశాఖ డిఐజిగా ఉన్న రవికిరణ్‌ను డిప్యూటేషన్‌పై టిటిడి జెఇఒ హోదాలో ప్రభుత్వం పోస్టింగ్ కల్పించనుందనే సమాచారం ఉంది. ఇప్పటికే ఆయన టిటిడికి రావడానికి సుముఖత చూపుతూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి వద్ద దరఖాస్తు చేసుకోవడం, ఆయన సమ్మతించడం జరిగిందని తెలుస్తోంది. ఇప్పటికే టిటిడిలో ఇద్దరు ఐఎఎస్ అధికారులు జెఇఒలుగా వీరబ్రహ్మం, గౌతమి పనిచేస్తున్నారు. వీరిలో వీరబ్రహ్మం మూడేళ్ళు పూర్తిచేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బదిలీ తప్పదని , ఆయన స్థానంలో ప్రభుత్వం ఒక మంచి అధికారిని నియమించనుందనేది సమాచారం. ఇప్పటి వరకు టిటిడిలో జెఇఒలుగా ఐఎఎస్ అధికారులు మాత్రమే కొనసాగుతూ వచ్చారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యోత్సవ సంబరాలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 23 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి. ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి నిత్యపూజలు, అభిషేకాలు ప్రత్యేక అలంకారాలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం అమ్మవారికి 116 బంగారు పుష్పాలతో అభిషేకించారు. అంతేకాక శుక్రవారం అమ్మవారికి బంగారు చీరతో ముస్తాబు చేసి వజ్రకిరీటాన్ని అలంకరించారు. ఇటీవల ఆలయానికి అతిధుల తాకిడి అధికంగా ఉంటుంది. శుక్రవారం అమ్మవారిని దర్శించు కొనుటకు భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితిగా ఉంది. ఈ సేవలకు భక్తుల నుంచి విశేష స్పందన వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణా మూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్స వం దర్శనమిస్తుంది. ఇక శుక్రవారం ఆలయంలో నిత్యోత్స వం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది. ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించ బడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీత మౌతుంది. శుక్రవారం ఆలయంలో వెలసిన దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి బంగారు చీర, వజ్రకిరీటంతో పాటు సాయంత్రం బంగారు పుష్పాలతో అభిషేకం ప్రత్యేకార్షణగా మారింది. ఈ సేవలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారు. అయితే అమ్మవారికి బంగారు పుష్పాల అభిషేకానికి దేవస్థానం అధికారులు అంతగా ప్రచారం చేయలేదు. దాంతోఈ సేవలకు స్థానికులు మాత్రమే హాజరౌతున్నారు. అంతేకాక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రభిషేకానికి ఇచ్చినట్లు వారంలో ఒక్క రోజు నిర్వహించే పూజలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది. ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతన కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్స వానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమాలు నిర్వహించారు.



# స్కిల్ సర్వే మొక్కుబడిగా ఉండకూడదు

## - అనవసరమైన ప్రశ్నలతో అపోహలకు గురిచేయవద్దు

## - నైపుణ్య గణనపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న నైపుణ్య గణన సర్వే మొక్కుబడిగా కాకుండా అర్థవంతంగా చేపట్టాలని ర్రాష్ట్ర ఐటి, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్ సర్వే నిర్వహణపై స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ స్కిల్ సెన్సస్‌లో భాగంగా యువతకు చెందిన ఎడు ్యకేషన్, ఎంప్లాయ్‌మెంట్, స్కిల్ ప్రొఫైల్స్‌ను క్రోడీకరించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక రెస్యూమ్ తయారుచేస్తుందన్నారు. స్కిల్ సెన్సస్ సర్వే అంతిమ లక్ష్యం యువతకు ఉద్యోగాల కల్పన మాత్రమేనని, ఆ దిశగా నైపుణ్య గణన జరగాలన్నారు. యువత తమకు ఉద్యోగాలు దొరకడం లేదని యువత అంటున్నారు. ప్రఖ్యాత కంపెనీలు నైపుణ్యం ఉన్న యువత దొరకడం లేదని ఆయా కంపెనీలు అంటున్నాయి. ఈ రెండు సమస్యలకు సమాధానంగా నైపుణ్య గణన జరగాలన్నారు. పరిశ్రమలు అవసరమైన నైపుణ్య శిక్షణ, యువతకు ఉద్యోగాల కల్పన.. ఈ రెండు అంశాలే నైపుణ్య గణన అంతిమ లక్ష్యమని చెప్పారు. పూర్తిసా ్థయి ప్రణాళిక సిద్ధమైన తర్వాత మంగళగిరిలో పైలెట్ ప్రాజెక్టుగా స్కిల్ సెన్సస్ సర్వే చేపటా ్టలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు. స్కిల్ సెన్సస్ కోసం రూపొందించిన యాప్‌లో పొందుపర్చిన అంశాలను అధికారులు వివరించారు. యాప్‌లో పలు మార్పులు చేయాలని లోకేష్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ఐటి శాఖ ముఖ్యకార ్యదర్శి సౌరబ్‌గౌర్, ఉన్నత విద్యాశాఖ ఇన్‌చార్జ్ చైర ్మన్ రామ్మోహనరావు, స్కిల్ డెవలప్‌మెంట్ ఎండి గుమ్మాల గణేష్‌కుమార్, నాక్ ఏడిజి కె.దినేష్ కుమార్, ఏపిసిఎఫ్ఎస్ఎస్ అధికారి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**- న్యాయ వివాదాల్లేకుండా వర్సిటీల్లో పోస్టుల భర్తీకి చర్యలు** న్యాయపరమైన చిక్కులు తొలగించి రాష్ట్రంలో వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తికి చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఉన్నత విద్యాశాఖాధికారులను ఆదేశించారు. యూనివర్సి టీల ర్యాంకింగ్స్ మెరుగుదలకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని మంత్రి లోకేష్ సూచించారు.

# వినూత్న పద్ధతిలో గోడకు వినతిపత్రం అందజేత

## - గోడలను తొలగించనిపక్షంలో ఉధృత పోరాటం - రైల్వేకు సిపిఎం అల్టిమేటం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 23 ప్రభాతవార్త** ప్రజాసమస్యలను రైల్వే అధికారులకు తెలియజేసేందుకు సిపిఎం చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో చేసేది లేక రైల్వే డిఆర్ఎం కార్యాలయం ముఖ ద్వారం గోడకు వినతిపత్రం సమర్పించారు సిపిఎం పార్టీ నేతలు. వినూత్నమైన ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉ న్నాయి.. స్థానికులు, ప్రజలు రైల్వే ప్రాంతంలోకి ప్రవేశించకుండా రహదారికి, రైల్వే కాలనీవాసులు తమ తమ అవసరాలకై షాపింగ్‌లకు వెళ్లకుండా అడ్డంగా నిర్మించిన గోడలను తొలగించారని కోరుతూ ట్రావెల్స్ బంగ్లా నుంచి డిఆర్ఎం కార్యాలయం వరకు శుక్రవారం సిపిఎం పార్టీ ర్యాలీ నిర్వహించిన అనంతరం డిఆర్ఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించింది. ధర్నా అనంతరం ప్రజా సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తీసుకోవడానికి రైల్వే అధికారులు ఎవరూ ముందుకు రాలేక వెనుకడుగు వేయడం గమనార్హం. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. గుంతకల్లు పట్టణంలోని రైల్వే ప్రాతాలలోకి బయటి వారెవరూ ప్రవేశించకుండా రైల్వే అధికారులు కొన్ని దారులను మూసివేశారు. దీంతో రైల్వే స్టేషన్, రైల్వే ఆసుపత్రి డీజిల్ షెడ్ సహా విధులు నిమిత్తం పలు కార్యాలయాలకు వెళ్లే రైల్వే సిబ్బందికి, చందమామ స్కూలు, చర్చి స్కూల్స్, రైల్వే హై స్కూల్, సెంట్రల్ స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. అంతే కాకుండా రైల్వేలో పని చేసే అనేక మంది ఉద్యోగస్తులు బయట కాలనీలలో నిర్వ హిస్తున్నారని వారు కూడా తమ ఉద్యోగానికి వెళ్లడానికి, వారి పిల్లలు లేదా అనేక మంది విద్యార్థులు ఈ స్కూళ్లలో చదువుతు న్నారు. వీరితోపాటు మస్తాన్ పేట్, భాగ్యనగర్, ప్రశాంతి నగర్, బెంచ్ కొట్టాల, విద్యా నగర్, పోర్టర్ లైన్ కాలనీలో ఉంటున్నా ప్రజలు విద్యార్థులు, ఉద్యోగస్తులు అందరూ ఒకే రహదారిలో రావాలంటే చాలా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రమాదకరంగా ఉండడంతో ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదాల్లో విద్యార్థులకు తీవ్ర గాయాలకు గురికావడం జరిగిందన్నారు. రైల్వే కాలనీలైన అరవింద్‌నగర్, శాంతి నగర్ కాలనీ ప్రజలు మున్సిపల్ ప్రాంతంలోకి నూతనంగా, క్షేమంగా వెళ్లి సరుకులు తీసుకొని వచ్చేవారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అత్యవసర సమయంలో ఆటోలు తీసుకొని ఆసుపత్రికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్లి వచ్చేవారు. విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులు పోయి రావాలన్నా తక్కువ సమయంలో క్షేమంగావెళ్లి వచ్చే వారిని రైల్వే అధికారులు ఈ దారులను మూసి వేయడంతో రైల్వే కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ విషయమై ప్రజాస్వామ్య పద్ధతిలో మూడు రోజులప్రజల ను ంచి సంతకాల సేకరణ చేయించి డిఆర్ఎంకు వినతిపత్రం సమర్పిద్దామని వస్తే డిఆర్ఎం కాదు కదా ఏ అధికారులు కూడా అందుబాటులోకి రాకపోవడం శోచనీయమన్నారు. దీంతో చేసేదిలేక సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డిఆర్ఎం కార్యాలయం ముఖ ద్వారం గోడకు అతికించాల్సి వస్తుందని అన్నారు.



డిఆర్ఎం కార్యాలయం గోడకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఎం నేతలు

# యు జీనియస్ జాతీయస్థాయికి ఎంపికైన సెయింట్‌జాన్స్ విద్యార్థులు



ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న ఆంధ్రాబ్యాంక్ జనరల్ మేనేజర్ సివిఎన్ భాస్కరరావు తదితరులు

**విజయవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త :** యూనియన్ బ్యాంక్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యు జీనియస్ జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో విజయవాడ గుణదలలోని సెయింట్‌జాన్స్ విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం విజయవాడ మేరీస్‌స్టెల్లా కళాశాలలో మొత్తం 450 పాఠశాలలకు చెందిన 1200 మంది విద్యార్థులు పాల్గొనగా 5 జట్లలో తమ ప్రతిభతో ఏపి లెవెల్లో తుది విజేతలుగా ఎంపికైన సెయింట్‌జాన్స్ విద్యార్థులు ముంబాయిలో జరిగే జాతీయ స్థాయి ఫైనల్స్‌లో పాల్గొనటానికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్‌టిఆర్ ఆరోగ్య సేవ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ లక్ష్మిషా మాట్లాడుతూ ఇటువంటి క్విజ్ ప్రోగ్రామ్‌లు విద్యార్థుల మేథస్సుకు పదునుపెట్టి వారి ఆలోచనలను ఉన్నత శిఖరాలధిరోహించేలా రూపుదిద్దుతాయని,

ఇటువంటి క్విజ్ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ జనరల్ మేనేజర్ జోనల్ హెడ్ కన్వీనర్ ఎస్ఎల్‌బిసి (స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ) సివిఎన్ భాస్కరరావు, డిప్యూటి జోనల్ హెడ్ శారదమూర్తి, ఎం శ్రీధర్‌లు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటిన్ లో ఉపాధి కల్పించండి

## - నిషేధిత జాబితాలో భూమిని చేర్చారు, న్యాయం చేయండి, లోకేష్ 'ప్రజాదర్బార్' లో విన్నపాలు - సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి భరోసా

**మంగళగిరి,ఆగస్టు 23,ప్రభాతవార్త :** ఆపదలో ఉనన వారికి విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజా దర్బార్" అండగా నిలుస్ ్తంది. ఉండవల్లి నివాసంలో 30వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రి నారా లోకేష్‌ను నేరుగా కలసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి తాను అండగా ఉంటానని, వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. మంగళిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు. అన్న క్యాంటిన్‌లోఉపాధి కల్పించండి అనారోగ్యంతో బాధపడుతున్న తన భర్తకు పెన్షన్ మంజూరు చేయడంతోపాటు కుటుంబ పోషణ కోసం అన్న క్యాంటీన్‌లో ఉపాధి కల్పించాలని మంగళగిరి నియోజకవర్గం యర్రబాలెంకు చెందిన షేక్ ఖాశీంబి మంత్రి లోకేష్‌ను కలసి విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తాను డిగ్రీ పట్టభద్రుడినని, ఎలాంటి ఆధారం లేని తమ కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఉద్యోగ అవకాశం కలి ్పంచాలని ఉండవల్లికి చెందిన ఏ.రామారావు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప ్తంగా వచ్చిన విన్నపాలు నిషేధిత జాబితాలో భూమిని చేర్చారు, న్యాయం చేయండి దశాబ్దాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని నిషేధిత భూముల జాబితాలో చేరా ్చరని, విచారించి ఎన్ఓసి జారీ చేయాలని శ్రీకాకుళం జిల్లా ఫాజుల్‌బాగ్ పేటకు చెందిన తిర్లంగి లక్ష్మి కోరారు. తెలుగు, సంస్కృత అకాడమిలో టైమ్ స్కేల్ ఉద్యోగులుగా పనిచేసు ్తన్న తమకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు హెచ్ఆర్ఏ, సీసీఏను కొనసాగించాలని సిబ్బంది కోరారు. ఏపి సాంకేతిక విద్యాశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న తమను రెగ్యులరైజ్ చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందని, పోస్టింగ్ ఆర్డర్స్ మంజూరుకు తగిన చర్యలు తీసుకోవాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. గత వైసీపీ ప్రభుత్వం తొలగించిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాన్ని తిరిగి ఇప్పించాలని నంధ్యాల జిల్లా తమ్మరాజుపల్లెకు చెందిన పాణ్యం శివవిజ్ఞప్తి చేశారు. క్యాన ్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు సీఎంఆర్ఎఫ్ ద్వారా వైద్యసాయం అందించాలని నెలూ ్లరుకు చెందిన ఏ.సుజాత విజ్ఞప్తి చేశారు. వంశపారంపర్యంగా సంక్రమించిన తమ 2.08ఎకరాల వ్యవసాయ భూమికి పట్టా, పాస్‌బుక్ మంజూరు చేయాలని తిరుపతి జిల్లా గాజులపెళ్ళూరుకు చెందిన ఎం.రజిత కోరారు.

# గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా గ్రామ సభలు: కలెక్టర్ సృజన

**జగ్గయ్యపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామాల సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా గ్రామ సభల నిర్వహణ జరుగుతుందని, ప్రజాభాగస్వామ్యంతోనే అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా సభలో ఆమె ప్రసంగిస్తూ సానుకూల వాతావరణంలో ఊరు బాగుకు సమిష్టి కృషి అవసరమని, క్రమశిక్షణతో నిధులు, ఇతర పనులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఎల్ఏ రాజగోపాల్ మాట్లాడుతూ అత్యంత పారదర్శకంగా, జవాబుదారితనంతో అభివృద్ధి పనులు జరుగుతాయని, అవినీతికి ఆస్కారం లేకుండా గ్రామాల్లో పనులు నిర్వహిస్తామన్నారు. వ్యవసాయ ఆధారిత గ్రామాల్లో ఉపాధి హామీ పథకం వలన ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాగా చిల్లకల్లు గ్రామసభలో రూ.70 లక్షల విలువైన మెటీరియల్ పనులు, రూ.26.15 లక్షల విలువైన లేబర్ కాంపొనెంట్ పనులకు గ్రామసభ ఆమోదం తెలిపింది. సభలో డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జె సునీత, డిపిఓ ఎన్‌వి శివప్రసాద్‌యాదవ్, ఆర్‌డిఓ ఏ రవీంద్రరావు, ప్రతే ్యక అధికారి జి మహేశ్వరరావు, స్థానిక నేతలు, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తుంగభద్ర నుంచి అనంతకు సాగునీటిని అందించాలి

## సబ్సిడీతో రైతులకు విత్తనాలు, ఎరువులు అందించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు డి.జగదీష్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జగదీష్

**అనంతపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త బ్యూరో** .తుంగభద్ర జలాశయం నుంచి అనంతపురం జిల్లాకు అదనంగా సాగునీటిని అందించాలని, నూరు శాతం సబ్సిడితో ప్రత్యామ్నాయ పంటలకు సాగుకు విత్తనాలు, ఎరువులు అందించాలని సిపిఐ రా ష్ట్ర కార్యదరి ్శ వర్గ సభ్యులు డి.జగదీష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జగదీష్‌తోపాటు జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సహాయ కార్యదర్శిలు పి. నారాయణస్వామి, సి.మల్లికార్జున విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం 105 టిఎంసీల సామర్థ్యంతో వున్న సమయంలో నీటి ఒత్తిడి కారణంగా కొట్టుకుపోయిన రేటును సీనియర్ ఇంజినీర్ కనకయ్యనాయుడు సారథ్యంలో సాగునీరు వృథాకాకుండా నివారించినందుకు సిపిఐ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి నిపుణుల సేవలను మన రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకోవడం మంచిదేనన్నారు. వచ్చే సాగు, తాగునీటి హెచ్ఎల్‌సి కాలువను రాష్ట్ర సరిహద్దుల్లో ఆధునికరించేందుకు ప్రభుత్వం ఐదు వందల కోట్ల నిధులను మంజూరు చేయాలని జదీష్ డిమాండ్ చేశారు. హెచ్ఎల్‌సి కెనాల్ పిచ్చి మొక్కలతో చాలా భాగం పూడిపోయిందని, దీంతో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోయిందన్నారు. దీంతో రాష్ట్ర రైతాంగానికి వచ్చే సాగునీరు తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. అందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి హెచ్ ఎల్‌సి కెనాల్ పూడికతీతలు చేపట్టి కనీసం 4వేల క్యూసెకుఉక్కలు ప్రవహించే విధంగా కెనాల్ పనులు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తుంగభద్ర డ్యామ్‌లో సుమారు 105 టీఎంసీల నీరు ఉన్నప్పుడు కొట్టుకు పోయిన 19 వ గేట్‌కు స్టాఫ్‌లాగ్ అమర్చడం కన్నయ్య నాయుడుని, ఇంజినీరింగ్ నిపుణుల బృందాన్ని జగదీష్ అభినందించారు. ఇరు రాష్ట్రాల రైతాంగాన్ని కరువులోకి నెట్టకుండా రైతుల ఆశలు ఆవిరి కాకుండా చేసిన కన్నయ్యనాయుడుని ప్రభుత్వం జలవనరుల సలహాదారునిగా నియమించడం పట్ల ఆయన స్వాగతిస్తూ, తుంగభద్ర డ్యామ్ బోర్డు కూడా కన్నయ్య నాయుడు సేవలు అవసరమని, కర్ణాటక, ఆంధ్ర ఇతర రాష్ట్రాలు ఆయన సేవలను, సలహాలను ఉపయోగించుకోవాలని జగదీష్ సూచించారు. 2023లో సిపిఎం తుంగభద్ర డ్యామ్ ఎత్తు 1 అడుగు పెంచారని, తద్వారా 10 నుంచి 15 టీఎంసీల నీటి విస్తీర్ణం పెరిగిందని, ఆ వివరాలు బోర్డు వెల్లడించి, ఆంధ్రకు రావాల్సి న నీటి వాటాకు అనుగుణంగా పంటకాల సామర్థ్యం పెంచే విధంగా 2023లో సీఎంసి అనుమతితో తుంగభద్ర జలాశయం 1633 అడుగులు నుంచి 1 అడుగు పెంచారని, దీంతో డ్యామ్ సామర్థ్యం 1634 అడుగులు పెరిగిందని, ఒక అడుగు పెరగడంతో జలాశయం నీటి మట్టం 10 నుంచి 15 టీఎంసీల నీరు పెరుగుతుందన్నారు. నీటి సామర్థ్యం పెరిగిన టీఎంసీల అనుగుణంగా ఆంధ్రకు రావాల్సి న నీటి వాటాలు కూడా పెరుగుతాయని బోర్డు అధికారులు వాటిని అమలులోకి తీసుకుని నీటిని వాటా పెంచాలని జగదీష్ కోరారు. కర్ణాటక ప్రభుత్వ తుంగభద్రా డ్యాం నీటి మట్టాన్ని అడుగు పెంచిన విషయాన్ని గోప్యంగా పెట్టడం న్యాయ పద్ధతులను కాదన్నారు.

తుంగభద్ర జలాశయం నుంచి వచ్చే ప్రధాన కాలువ (హెచ్ఎల్‌సి)ను రాష్ట్ర సరిహద్దుల్లో నీటి ప్రవాహం కేవలం 1500 క్యూసెక్కుల కూడా రావట్లేదన్నారు.

24-8Pg5.qxd:24-8Pg5.qxd 1/1/02 6:23 AM Page 1



# హత్యాచారం కేసులో మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు

## ప్రిన్సిపల్ అవినీతి విచారణ కేసు సిట్ నుంచి సిబిఐకి బదలీ



**కోల్‌కత్తా, ఆగస్టు 23:** ఆర్జీకర్ ఆసుపత్రిలో జరిగిన వైద్యవిద్యార్థిని హత్యాచారం సంఘటనలో పొంతనలేని సమాధానాలు వస్తున్నందున సిబిఐ మరికొందరికి లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహిం చేందుకు అనుమతులు కోరుతోంది. ఇప్పటికే నిందితుడు సంజయ్‌రాయ్‌తోపాటు కళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ తోపాటు ఇపుడు ఇద్దరు మొదటి సంవత్సరం పిజి విద్యార్థులు, మరొక హౌస్ సర్జన్‌తోపాటు ఒక ఇంటర్న్‌షిప్ చేస్తున్న విద్యార్థిని కూడా పాలిగ్రాఫ్ టెస్టు చేస్తే తప్ప వాస్తవాలు వెలుగులోకి రావని సిబిఐ విశ్వసిస్తోంది. నలుగురు డాక్టర్లు ఈ సంఘటనలో భాగస్వాములయ్యారని చెప్పలేకపోయినా సాక్ష్యాలు తారుమారు చేయడంలో కుట్ర చేసినట్లు సిబిఐ అనుమానిస్తోంది. వైద్యురాలు లైంగిక దాడికి గురయి చనిపోయేముందు జరిగిన సంఘటనలను కూడా పరిగణనలోనికి తీసుకున్న సంస్థ దర్యాప్తును మరింత లోతుగా చేయాల్సిన అవసరాన్ని సూచిస్తోంది. ఉదయం 9.30 గంటలకు వైద్యురాలి శరీరం చూసినట్లు ఒక వైద్యుడు తెలిపాడు. అధికారులను అప్రమత్తం చేసాడని అంచనా. నలుగురు డాక్టర్లను నగర పోలీసులు ఇప్పటికే ప్రశ్నించారు. మూడో అంతస్తులోని సెమినార్ గదిలో ఈ నలుగురు డాక్టర్లనుంచి వేలిముద్రలు తీసుకుంది. సిసిటివి కేమేరా ఫుటేజి కూడా సాధించింది ఒక హౌస్ సర్జన్ మొదటి అంతస్తు నుంచి మూడో అంతస్తులోకి వెళుతుండటం గమనించారు. 2.45 గంటలకు తాను మూడో అంతస్తులోకి వెళ్లానని, ఇంటర్న్ మూడో అంతస్తులోనే బాధితురాలితో మాట్లాడినట్లు కూడా సిబిఐ గుర్తించింది. బాధితురాలితోపాటు ఇద్దరు మొదటి సంవత్సరం పిజి ట్రైనీలు అర్ధరాత్రి భోజనం చేసారు. ఆ తర్వాత సెమినార్ రూమ్‌కువెళ్లి నీరజ్ చోప్రా జావిలిన్ ఈవెంట్‌ను చూసారు. రాత్రి రెండు గంటలకు ఇద్దరు సహచరులు డాక్టర్లు రెస్ట్‌రూమ్ లోకి వెళ్లిపోయారు. బాధితురాలు ఒక్కరే సెమినార్ గదిలో ఉంది. ఇన్‌టర్న్ కూడా తాను తమకు కేటాయించిన గదిలోనే ఉండిపోయానని చెప్పింది. ఈ గదులన్నీ కూడా సమీపంలోనే పక్క పక్కనే ఉన్నాయి. ఉదయం రాగానే పిజి సహచరులు ఆమె బాడీని గుర్తించి సీనియర్లను అప్రమత్తంచేసారని చెపుతున్నారు. వీటన్నింటికీ పొంతలేని జవాబులు వస్తుండటంతో సిబిఐ వీరందరికీ కూడా పాలిగ్రాఫ్ టెస్టుచేయాలని చూస్తోంది. నిజనిర్ధారణ పరీక్షలు కోర్టు అనుమతితోను, అనుమానితుని అభిప్రాయంతోను మాత్రమే చేయాల్సి ఉంటుంది.

**మాజీ ప్రిన్సిపాల్ అవినీతికేసు సిబిఐకి బదిలీ**

ఇదిలా ఉంటే ఆర్జీకర్ ఆసుపత్రి వైద్యకళాశాల మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్ అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయాలని కోల్‌కత్తా హైకోర్టు ఆదేశించింది. ప్రస్తుతం ప్రిన్సిపల్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలను ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ దర్యాప్తుచేస్తోంది. ఇకపై ఈకేసు దర్యాప్తు సిబిఐకి అప్పగించాలని సిసిటివి ఫుటేజిలు, కేసు డైరీతో సహా అన్ని వివరాలను శనివారం ఉదయం పదిగంటల్లోపు సిబిఐకి అందించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రిన్సిపల్ తన పదవీకాలంలో అనేక అవినీతి చర్యలకు పాల్పడ్డారని అనాథ శవాలను అమ్ముకోవడం, వాడేసిన సిరంజులు, ఇతర సామగ్రిని రీసైక్లింగ్ చేసి సొమ్ముచేసుకునే వారని ఒక అధికారి స్వయంగా ఆరోపించిన సంగతి తెలిసిందే. ఇపుడు కళాశాలలో విద్యార్థిని హత్యోదంతం కేసుతో పాటు అవినీతి కేసును కూడా సిబిఐ విచారణ చేస్తోంది. ఇప్పటికే నిజనిర్ధారణ పరీక్షకోసం సిబిఐకి ప్రత్యేక కోర్టు అనుమతినిచ్చింది.

ఇదిలా ఉంటే తీవ్ర నిరసనలు ఆందోళనలతో అట్టుడికి పోయిన ఆసుపత్రి ప్రాంగణం ఇపుడు నిర్మాను ష్యంగా మారిపోయింది. విధుల్లోకి ఎవ్వరూ రాక పోవడం రోగులు కూడా అక్కడ లేకపోవడంతో ప్రస్తుతం ఆసుపత్రివద్ద జనసంచారమే లేకుండా పోయింది.

ఇదిలా ఉంటే ఆసుప్రతికి కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ భద్రతను ఏర్పాటు చేయడంతో భద్రతా సిబ్బంది వచ్చి ఆసుపత్రిలో విధులకు ఉపక్రమించారు.

# బోల్టు పనిచేయని సెమినార్ హాలు

## సిబిఐ విచారణలో వెలుగుచూస్తున్న నిజాలు, ప్రధాన నిందితుడు సంజయ్‌కి 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ



**కోల్‌కతా, ఆగస్టు 23:** యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన కోల్‌కతా వైద్య విద్యార్థిని కేసులో విచారణ చేస్తోన్న సిబిఐ పలు కీలక అంశాలు వెల్లడించింది. సెమినార్ హాల్ డోర్ బోల్డ్ పని చేయడం లేదని తమ విచారణలో బయటపడినట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాల్ లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవరికీ వినిపించక పోవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసింది. సెమినార్ హాల్ డోర్ బోల్డ్ విరిగిపోయింది. నేరం జరుగుతుండగా ఎవరూ లోనికి రాకుండా ఉండేందుకు హాల్ బయట నిలుచుని ఎవరైనా సహకరించారా అనే కోణంలో విచారణ చేపడుతున్నట్లు సిబిఐ వెల్లడించింది. ఈ విషయాన్ని నిర్ధారించేందుకు సిసిటివి ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నట్లు పేర్కొంది. బాధితురాలిని చిత్రహింసలు పెడుతున్న సమయంలో సెమినార్ హాలు లోపల నుంచి వచ్చిన శబ్దాలు ఎవరికి వినిపించకపోవడం ఆశ్చర్యానికి కలిగించిందని తెలిపింది. గొళ్లెం పని చేయకపోవడం గురించి ఇంటర్న్‌లు, జూనియర్ డాక్టర్ సిబ్బంది తమ విచారణలో బయటపెట్టినట్లు సిబిఐ వెల్లడించింది. దీంతో బోల్ట్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు ఆగస్టు 9న తెల్లవారుజామున 2 నుండి 3 గంటల మధ్య హాలులోకి ప్రవేశించిందని డ్యూటీలో ఉన్న వైద్యుడు చెప్పినట్లు అధికారులు తెలిపారు. కేసుకు సంబంధించి మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను సిబిఐ ప్రశ్నించింది. మరోవైపు కేసులో ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్‌కు కోల్‌కతాలో ప్రత్యేక న్యాయస్థానం 14 రోజులు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ తాజాగా ఉత్తర్వులు జారి చేసింది.

**ఖాళీ అవుతున్న కోల్‌కతా ఆసుపత్రి**

కోల్‌కత్తా జూనియన్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన ఆర్‌జీ కర్ కాలేజీ ఆసుపత్రి క్యాంపస్ ప్రస్తుతం ఖాళీగా దర్శనమిస్తోంది. కోల్‌కత్తా మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో హత్యాచార ఘటన అనంతరం విద్యార్థులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ ఘటనకు ముందు క్యాంపస్ హాస్టళ్లలో 160 మంది మహిళా జూనియర్ డాక్టర్లు ఉండేవారని, ప్రస్తుతం 17 మంది మాత్రమే ఉన్నారని విద్యార్థులు పేర్కొన్నారు. దీంతో ఆసుపత్రిలోని నర్సింగ్ హాస్టళ్లు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. 'ఆగస్టు 9 తర్వాత చాలా మంది క్యాంపస్ నుంచి ఇళ్లకు వెళ్లిపోతున్నారు. అర్థరాత్రి దుండగులు ఆసుపత్రిపై దాడి చేసిన తర్వాత భయంతో మిగిలిన వారు కూడా క్యాంపస్‌ను వదిలి వెళ్లారు. ప్రస్తుతం 17 మందిని మాత్రమే ఉన్నాం. మాకు భయంగా ఉన్నా.. తప్పనిసరి పరిస్థితుల్లో ఇక్కడే ఉండాల్సి వస్తోంది.

నైట్ డ్యూటీ చేస్తున్న ఒంటరిగా ఉన్నప్పుడు అభద్రతగా అనిపిస్తోంది అంటూ విద్యార్థులు వాపోతున్నారు. కాలేజీ ఆసుపత్రిలో దాదాపు 700 మంది వైద్యులు ఉండగా ప్రస్తుతం 110 మంది మాత్రమే విధుల్లో ఉన్నారని, వారిలో 40 మంది మహిళా డాక్టర్లు ఉన్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. హత్యాచార ఘటన అనంతరం కేసుపై దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఆగస్టు 14వ తేదీన కొందరు విధ్వంసకారులు కర్రలు, ఇటుకలు, రాడ్లతో ఆసుపత్రి ఆవరణలోకి దూసుకొచ్చి దాడులు చేశారు. అత్యవసర గది, నర్సింగ్ స్టేషన్, మందుల దుకాణం ,ఔట్ పేషంట్ విభాగంతో పాటు సీసీ టీవీలను ధ్వంసం చేశారు. ఈ సమయంలో పోలీసలు ప్రేక్షక పాత్ర వహించారని ఆ సమయంలో అక్కడే నిరసన తెలియజేస్తున్న వైద్య విద్యార్థులు, జూనియన్ డాక్టర్లు ఆరోపించారు. నగర పోలీసు కమిషనర్ వినీత్ కుమార్ గోయల్ సైతం తమ వైపు లోపాలున్నాయని అంగీకరించారు.



# మేనకోడలిని హత్యచేసిన భగ్నప్రేమికుడు

**హార్డోయి(యుపి), ఆగస్టు 23:** తనను కాదని వేరొకరిని పెళ్లిచేసుకుంటున్నదన్న కక్షతో 22 ఏళ్ల మేనకోడలిని హత్యచేసిన వ్యక్తిని యుపిలోని హార్డోయి జిల్లాలో పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడికి తన మేనకోడలితో వివాహేతర సంబంధం ఉన్నదని పెళ్లిచేసుకోవాను కుంటున్న తరుణంలో వేరొకరిని పెళ్లిచేసుకునేందుకు ఇష్టపడుతుండటంతో కక్షకట్టి హత్య చేసాడని పోలీసు విచారణలో తేలింది. రక్షా బంధన్ సందర్భంగా తన మేనత్త ఇంటికి వెళ్లింది. అక్కడినుంచి ఎంతకూ తిరిగి రాకపోవడంతో ఆమె తండ్రి రామ్‌సాగర్ పాండే మణికాంత్‌పై అనుమానం వచ్చి పోలీస్ ఫిర్యాదు చేసాడు. తన కుమార్తెను ఆతడే లేవదీసుకుని వెళ్లిపోయాడని ఫిర్యాదుచసాడు. పోలీసులు మణికాంత్‌ను కస్టడీలోకి తీసుకుని ప్రశ్నిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లా పోలీస్ చీఫ్ నీరజ్‌కుమార్ జదౌన్ మాట్లాడుతూ తన మేనకోడలితో తనకు సంబంధం ఉందని రెండేళ్లగా కొనసాగుతోందని, ఇటీవలే ఆమె మరొకరిని పెళ్లిచేసుకుంటున్నట్లు చెప్పిందన్నారు. దీనితో కక్షకట్టిన మణికాంత్ ఆమెను హత్య చేసినట్లు అంగీకరించాడన్నారు. మణికాంత్ హతురాలి ఫోన్‌ను కదులుతున్న బస్సు నుంచి విసిరేసాడు. ఇక నిర్మాణంలో ఉన్న భవనం నుంచి మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టంకు పంపించామన్నారు. మృతురాలి తండ్రి రామ్‌సాగర్ పాండే మాట్లాడుతూ తన కుమార్తెను మణికాంత్ ఇంటిదగ్గర మధ్యాహ్నం మూడు గంటలవరకు దింపివచ్చానని, తమ స్వగ్రామానికివెళ్లి ఆ తర్వాత లక్నోకు వెళ్లానన్నారు. రెండు రోజుల తర్వాత మణికాంత్ తనకు ఫోన్‌చేసి తన కుమార్తె ఆచూకీ తెలియడంలేదని, ఆమె ఫోన్ కూడా స్విచ్‌ఆఫ్‌లో ఉందని చెప్పాడన్నారు. ఎవరితోనో లేచిపోయిందని చెప్పడంతో తాను మణికాంత్‌పైనే అనుమానం వచ్చి ఫిర్యాదుచేసానన్నాడు. తనకుమార్తె పెళ్లిని నవంబరు 27వతేదీ నిర్ణయించామని, పెళ్లి చేసుకోవద్దంటూ ఒత్తిడిచేస్తున్నాడని తరచూతనతో చెప్పిందని, కానీఇలాహత్యచేస్తాడని భావించలేదన్నారు.

# నిరసనకారులపై కేసులు వెంటనే ఉపసంహరించాలి

## నేటి మహారాష్ట్ర బంద్‌కు అన్ని వర్గాల మద్దతు

## ప్రజాగ్రహం పెల్లుబికితే ఎలా ఉంటుందో షిండేకే తెలుసు..

## మాజీ సీఎం శివసేన అధినేత ఉద్ధవ్‌థాకరే



**ముంబయి, ఆగస్టు 23:** థాణెజిల్లాలోని బద్లాపూర్ సంఘటనపై నిరసన తెలిపన ఆందోళనకారులపై కేసులు వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో నిరవధిక అందోళన జరుగుతుందని శివసేన ఉద్ధవ్‌బాలాసాహెబ్‌థాకరే అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే హెచ్చరించారు. అంతే కాకుండా శనివారం పిలుపు ఇచ్చిన మహారాష్ట్ర బంద్‌ను విజయవంతంచేయాలని, అయితే ఈ బంద్ ఎలాంటి రాజకీయ ప్రయోజనం కోసం కాదని, ఎంవిఎ ఆధ్వర్యంలోజరిగే బంద్ రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యానికి నిదర్శనంగా చేస్తున్నట్లు తెలిపారు. కులం మతరహితంగా అందరూ ఈ బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ బంద్‌ను మహారాష్ట్ర ప్రజలతరపున నిర్వహిసానతమన్నారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం బద్లాపూర్ సంఘటనపై ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని, బదులుగా ఆందోళనకారులను అరెస్టుచేస్తున్నారని, వెంటనే కేసులు ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. బద్లాపూర్ పట్టణంలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శనను నిర్వహించారు. రైల్వేట్రాక్‌లపైకి నిరసనకారులు వచ్చి నాలుగేళ్ల ఇద్దరు చిన్నారులపై జరిగిన లైంగిక దాడికి తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. సుమారు 25 మంది పోలీసులు ఈ ఆందోళనలో గాయపడ్డారు. రైల్వేస్టేషన్‌లో రాళ్లు రువ్విన సంఘటనలో అనేక మంది గాయపడ్డారు. ఇప్పటివరకూ పోలీసులు 72 మందిని అరెస్టుచేసారు. నిందితుడిని ఆరోజే అరెస్టు చేసారు. 26వ తేదీవరకూ పోలీస్ కస్టడీకి ఇచ్చారు. మధ్యాహ్నం రెండు గంటలవరకూ బంద్‌ను నిక్కచ్చిగా అమలుచేస్తామని, అత్యవసర సర్వీసులకు మాత్రమే మినహాయింపు ఇస్తున్నట్లు తెలిపారు. కేవలం ఎన్నికల్లో మాత్రమే కాకుండా ఇపుడు ప్రజలు తమ కోపాగ్నిని వ్యక్తం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అన్నిరోడ్లు మూసివేస్తే న్యాయం ప్రజాకోర్టులోనే తేలుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం విస్మరించిన బాధ్యతను గుర్తుచేసి విధినిర్వహణను కొనసాగించేందుకే ఈ బంద్ అని ఉద్ధవ్ థాకరే అన్నారు.

బాంబే హైకోర్టు కూడా సుమోమోటోగా తీసుకున్న ఈ కేసులో ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసిందని అన్నారు. గురువారం ఈ కేసును విచారించిన హైకోర్టు మాట్లాడుతూ ప్రజాగ్రహం ఉంటే తప్ప అధికార యంత్రాంగంలో కదలిక ఉండదని ఆగ్రహం వ్యక్తం చేసింది.

# కేజ్రీవాల్‌ను ప్రశ్నించేందుకు సిబిఐకి అనుమతి

## బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా




**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఢిల్లీమద్యం పాలసీ కేసులో అరెస్టు అయిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను విచారించేందుకు అనుమతి లభించినట్లుకేంద్ర దర్యాప్తుసంస్థ వెల్లడించింది. ఇదే కేసుకు సంబంధించి నమోదయిన అవినీతికేసులో ఆప్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్‌నూ విచారించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుప్రత్యేక న్యాయమూర్తికావేరి బావేజాకు సిబిఐ ఈ అంశాన్ని నివేదించింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో కేజ్రీవాల్‌ను జూన్ 26న సిబిఐ అరెసు చేసింది. ఆయన జ్యుడిషియల్‌కస్టడీ ఈనెల 27తో ముగుస్తుంది. అదే సమయంలో కేజ్రీవాల్, పాఠక్‌లను ప్రశ్నించేందుకు అవసరమైన అనుమతులకోసం 15 రోజుల సమయం ఇస్తున్నట్లు ఈనెల 12న న్యాయస్థానం వెల్లడించింది. మరోవైపు సిబిఐ అరెస్టును సవాల్ చేయడం, బెయిల్ విజ్ఞప్తిపై దాఖలు చేసిన పిటిషన్ విచారణను సుప్రీంకోర్టు సెప్టెంబరు ఐదుకు వాయిదా వేసినసంగతి తెలిసిందే.

# యుపిలోని బారాబంకిలో స్కూలు పైకప్పకూలి

## 40 మంది విద్యార్థులకు గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం



**లక్నో ఆగస్టు 23:** ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలోని పాఠశాల మొదటి అంతస్తు బాల్కనీ కుప్పకూలింది. ఈప్రమాదంతో 40 మంది విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఐదుగురిపరిస్థితి విషమంగా ఉందని జిల్లా ఎస్పీ దినేశ్‌కుమార్ తెలిపారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే విద్యార్థులను చికిత్స కోసం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించామని తెలిపారు. ఆ తర్వాత మెరుగైన వైద్యసాయం కోసం వైద్యుల సూచనలమేరకు జిల్లా ఆసుపత్రికి తరలించామని చెప్పారు. స్థానిక అవద్ అకాడమీ ప్రైవేటు పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఉదయం మొదటి అంస్తునుంచి అసెంబ్లీలో పాల్గొనేందుకువచ్చే క్రమంలో ఈప్రమాదం చోటు చేసుకుందని వివరించారు. ఈ శిథిలాలకింద ఇంకా విద్యార్థులు చిక్కుకున్నారని వారినివెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వారికిసైతం మెడ, కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. దేశవ్యాప్తంగా ఈ ఏడాది పలు ప్రాంతాల్లో ఈతరహా ఘటనలుచోటుచేసుకున్నాయి. గతనెల జులైలో గుజరాత్‌లోని వదోదరలో పాఠశాల గోడ కూలింది. ఈ ఘటనలో ఒక విద్యార్థి తీవ్రంగా గాయపడ్డారు. భోజన సమయంలో ఈప్రమాదం జరిగింది. లేకపోతే మరింతమంది ఈ ప్రమాదంలో గాయపడి ఉండేవారని కథనాలు వెలువడ్డాయి.



శుక్రవారం కీవ్‌లో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటిస్తున్న ప్రధాని మోడీ

## నేపాల్ నదిలో పడిన భారత్ ప్రయాణికుల బస్సు

# 18 మంది దుర్మరణం

## పొఖారా నుంచి కత్మాండుకు వెళ్తుండగా దుర్ఘటన

**కత్మాండు, ఆగస్టు 23:** నేపాల్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. భారత పర్యాటకులు ప్రయాణిస్తున్న ఓ బస్సు నదిలోకి దూసుకెళ్లింది. తనాహున్ జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఇప్పటివరకు 16 మందిని కాపాడగా మరో 14 మంది మృతదేహాలను గుర్తించినట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.



ప్రమాదం సమయంలో బస్సులో 43 మంది ప్రయాణికులున్నారు. వీరంతా భారతీయులే. వీరిలో 18 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర నంబరు ప్లేట్‌తో ఉన్న ఓ ట్రావెల్స్ బస్సు శుక్రవారం ఉదయం నేపాల్‌లోని పొఖారా నుంచి ఖాట్మండు వెళుతుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కొండల ప్రాంతంలో అదుపు తప్పి 150 మీటర్ల లోతులో ఉన్న మర్సాంగ్డి నదిలో పడిపోయింది. ఈ సమాచారమందుకున్న ఆర్మీ, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికుల్లో యూపిలోని గోరఖ్‌పూర్ నుంచి ఈ బస్సు బయల్దేరినట్లు తెలిసింది. ప్రమాదంపై ఉత్తరప్రదేశ్ రిలీఫ్ కమిషనర్ స్పందించారు. స్థానిక అధికారులతో మాట్లాడి సమాచారం తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ప్రమాదం కారణంగా బస్సు తీవ్రంగా ధ్వంసమైంది. ఈ యేడాది జూన్‌లో నేపాల్‌లో ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. వర్షాల కారణంగా కొండచరియలు విరిగిపడడంతో రెండు బస్సులు నదిలో పడిపోయాయి. ఈ ఘటనలో ఏడుగురు భారతీయులు సహా 60 మందికి పైగా ప్రయాణికులు గల్లంతయ్యారు.

# ట్రంప్‌ను చంపేస్తానని బెదరింపులు: ఒకరి అరెస్టు



**వాషింగ్టన్, ఆగస్టు 23:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై దాడి జరిగిన అనంతరం సీక్రెట్ సర్వీసెస్ ఆయనకు భారీ భద్రతను పెంచింది. కాగా ఇటీవల సోషల్ మీడియాలో ట్రంప్‌ను చంపేస్తానని పోస్టులు పెడుతున్నాడు. వీటిని గమనించిన సీక్రెట్ సర్వీసెస్ తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టింది. అరిజోనాలో తీవ్రంగా గాలించి నిందితుడిని అరెస్టు చేసినట్లుగా పోలీసులు వెల్లడించారు. నిందితుడిపై అనేక ప్రాంతాల్లో హిట్ అండ్ రన్, లైంగిక వేధింపుల కేసులు ఉన్నాయన్నారు. కాగా గురువారం కౌంటిలో జరిగిన ర్యాలీలో ట్రంప్ పాల్గొన్నారు. అనంతరం అమెరికా, మెక్సికో సరిహద్దును సందర్శించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అమెరికాలోకి అక్రమ వలసదారులను అనుమతించినందుకు తన ప్రత్యర్థి, డెమోక్రటిక్ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్‌పై మండిపడ్డారు. ఇందులో భాగంగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి గురించి మీడియా ఆయనను ప్రశ్నించారు. ఈ ర్యాలీలో పాల్గొనడం సురక్షితం కాదని నేను కూడా విన్నాను. కాని అరెస్టు గురించి నాకు తెలియదు. బహుశా ఈ విషయం నాకు తెలియకూడదని అధికారులు భావించి ఉంటారు అని పేర్కొన్నారు. కాగా అమెరికాలో ఈ ఏడాది నవంబరులో అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా అధ్యక్ష రేసులో దిగిన ట్రంప్ విజయం కోసం తీవ్రంగా యత్నిస్తున్నారు. ఈ క్రమంలోనే పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతుండగా ఓ భవనంపై నక్కిన దుండగుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో మాజీ అధ్యక్షుడి కుడి చెబికి గాయమైంది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. అప్పటి నుంచి ఎన్నికల్లో అభ్యర్థిత్వ రేసులో నిల్చొన్నవారికి సీక్రెట్ సర్వీసెస్ అధికారులు భద్రతను పెంచారు. తాజాగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సైతం బెదిరింపులను ఎదుర్కొన్నారు. ఫ్లోరిడాకు చెందిన చెందిన జేసన్ పాట్రిక్ అనే వ్యక్తే ఈ బెదిరింపులకు పాల్పడినట్లు గుర్తించిన భద్రతా సిబ్బంది అతడిని అరెస్టు చేశారు.

## తైవాన్ చుట్టూ ఉచ్చు బిగిస్తున్న చైనా..

# 41 యుద్ధ విమానాలు, ఏడు నౌకల మొహరింపు

**తైపేయి, ఆగస్టు 23 :** తాజా పరిణామాలు చూస్తుంటే తైవాన్ చుట్టూ చైనా మరింత ఉచ్చుబిగిస్తున్నట్లుగా ఉంది. తమ భూభాగానికి సమీపంలో 41 చైనా యుద్ధ విమానాలు, ఏడు నౌకలను గుర్తించినట్లు తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను ఇది మరింత పెంచింది చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ, పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవి తమ దేశం చుట్టూ మోహరించి ఉన్నట్లు పేర్కొన్నట్టు తైవాన్ రక్షణశాఖ.. 32 విమానాలు సున్నితమైన మధ్యస్థ రేఖను దాటి తమ ఈస్టర్న్ ఎయిర్‌డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్‌లోకి ప్రవేశించినట్లు పేర్కొంది. దీంతో అప్రమత్తమైన తైవాన్ సాయుధ దళాలు దీనిని నిశితంగా గమనిస్తున్నాయి. తమ గగన తలాన్ని కాపాడుకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాయి. పీఎల్ఏకు చెందిన 8 విమానాలు, ఆరు నౌకలను తమ భూభాగ సమీపంలో తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ నిన్ననే గుర్తించింది. ఈ ఉదయం మరిన్ని విమానాలు, నౌకలు కనిపించడంతో అప్రమత్తమైంది. విమానాల్లో మూడు సున్నితమైన మధ్యస్థ రేఖను ఉల్లంఘించినట్లు తైవాన్ ఆరోపించింది. తైవాన్‌ను స్వతంత్ర దేశంగా అంగీకరించేందుకు ఇష్టపడని చైనా దానిపై కన్నేయడంతో తరచూ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొంటూనే ఉన్నాయి. దీనికి తోడు తైవాన్‌పై అమెరికా దండేత్తేందుకు ప్రయత్నిస్తూ ఉంది.

# నిర్మాణంలో ఉన్న భవనం పైకప్ప కూలి ఐదుగురు మృతి



**ఇండోర్, ఆగస్టు 23:** నిర్మాణంలో ఉన్న ఒక కాటేజి పైకప్పు కూలిపడటంతో ఐదుగురు కార్మికులు స్పాట్‌లోనే చనిపోయారు. ఎంహౌ తహసీల్‌లోని చోరల్‌గ్రామంలో ఈసంఘటన జరిగింది. జిల్లా కేంద్రానికి 40 కిలోమీటర్ల దూరం అని పోలీసులు తెలిపారు. రాత్రిపూట ఇదే బంగ్లాలో కార్మికులు నిద్రపోతుంటారని, ఆసమయంలోనే ఇలా జరిగిందని పోలీసులు తెలిపారు. ఇండోర్ రూరల్ ఎస్పిఇ హితికా వాసాల్‌మాట్లాడుతూ మృతదేహాలను పోస్టుమార్టంకోసం ఆసుపత్రికి తరలించామని చెప్పారు. ఉదయం ఆరున్నర గంటలకు ఈ సమాచారం తెలిపారని వెంటనే పోలీసులు ఆప్రాంతానికి వెళ్లారని ఐదు మృతదేహాలను స్వాధీనంచేసుకుని జరిగిన సంఘటనపై దర్యాప్తుప్రారంభించినట్లు తెలిపారు. ఉదయాన్నే మరో బ్యాచ్ కార్మికులు పనుల్లోకి రావడం, వచ్చీరావడంతోనే వారు కూలిన పైకప్పుప్రాంతాన్ని చూసి కార్మికులు చిక్కుకున్నట్లు గుర్తించారు. వెంటనే భవన యజమానికి తెలియజేసామని, అలాగే పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. సిమ్రోల్ పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ అమిత్‌కుమార్ మాట్లాడుతూ ఒక కార్మికుడు చనిపోగా మరో ఐదుగురు శిథిలాల కింద చిక్కుకుని మరణించారన్నారు.



## మాకవరపాలెం గ్రామసభ పోస్టర్ విడుదల

మాకవరపాలెం అగస్టు 23 ప్రభాతవార్త

గ్రామాలు సర్వతోముఖాభివృద్ధికి గ్రామసభలో గుర్తించిన పనులు ప్రాధాన్యతా క్రమంలో మంజూరు. ఈమేరకు శుక్రవారం మండల కేంద్రం మాకవరపాలెం పంచాయితీ సర్పంచ్ అల్లంపల్లి శిరీషా అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ స్థానిక ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్నపాత్రుడు హాజరయ్యారు. అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గ్రామాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందాలన్నదే తన ప్రధాన ధ్యేయమన్నారు. గ్రామాల్లో పనులు గుర్తింపులో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. మాకవరపాలెం సర్పంచ్ అల్లంపల్లి శిరీషా మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో సర్పంచ్‌లకు కనీస గౌరవం దక్కలేదంటూ ఒక దశలో ఎమోషన్ అయ్యారు. నర్సీ పట్నం ఆర్‌డిఓ జయరామ్ ఇన్‌చార్జి ఎంపిడిఓ సీతా మహలక్ష్మి ఎంఇఓ మూర్తి మండలటిడిపి అధ్యక్షులు అర్.వై.పాత్రుడు టిడిపినాయకులు రుత్తలశేషుకుమార్ అల్లు రామునాయుడు అధికారులు పాల్గొన్నారు.



## చింతూరు గ్రామసభలో దరఖాస్తుల వెల్లువ

### సిసి రోడ్లు-అంగన్‌వాడి భవనాలు-ఫారంపాండ్లు కావాలని తీర్మానం

చింతూరు ఆగస్టు23 ప్రభాతవార్త

ఎపి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ సభల్లో భాగంగా శుక్రవారం చింతూరు పంచాయితీ పరిధిలో నిర్వహించిన గ్రామ సభలో దరఖాస్తుల వెల్లువ వచ్చిపడింది. పంచాయితీ పరిధిలోని అనేక గ్రామాల్లో నెలకొని ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని, ఉపాధి హామి ద్వారా వివిధ గ్రామాల్లో చేపట్టాల్సిన రహదారుల నిర్మాణం, అంగన్‌వాడి భవనాల నిర్మాణం, మరమత్తులు, ప్రహరిగోడలు, గ్రావెల్ రోడ్లు, వ్యవసాయ చెరువులు, చెరువుల్లో పూడిక తీయించాలని ప్రజలు దరఖాస్తులను అందజేశారు. గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి పనులను ఎలా కేటాయించాలి అనే అంశంపై చింతూరు ఎంపిడివో రవికుమార్,ఎపివో యన్ఆర్ఇజియస్ శ్యామలరావు, ప్రజలకు వివరించారు.వ సర్పంచ్ కన్నారావు, యంపిటిసి యం. సుధాకర్ (చిన్ని), తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రమణారెడ్డి,జనసేన నాయకులు మడివి రాజు, టిడిపి నాయకులు సురేష్, నర్సింహారావు, శ్రీరామ్, సల్మాన్ రాజు, మూర్తి, ఆసీఫ్, రియాజ్,జనసేన నాయకులు సతీష్, కప్పు, సిపిఎం నాయకులు వెంకట్, సురేష్, గ్రామపంచాయితీ కార్యదర్శి ప్రసాద్, ఆయన సిబ్బంది, స్థానికులు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలు విజయవంతం

కూనవరం, ఆగస్టు 23, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా కూనవరం మండలంలో శుక్రవారం జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ ప్రత్యేక గ్రామ సభలు విజయవంతం అయ్యాయి. మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో నిర్వహించిన ఈ గ్రామ సభలలో ప్రజలకు అధిక ప్రయోజనం చేకూర్చే రోడ్లు నిర్మాణాలతో పాటు వ్యక్తిగత ప్రయోజనాలు చేకూరే పశువుల షెడ్లు, మేకల షెడ్లు, కోళ్ళ ఫారమ్స్‌కు సంబంధించి దరఖాస్తులు వచ్చినట్లు అధికారిక సమాచారం. మండలంలో సుమారు 70 కోట్ల రూపాయల అంచనా వ్యయం కోసం పనులకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తుంది. ఉదయం 9గంటలకు కొన్ని పంచాయతీలకు, 12గంటలకు కొన్ని పంచాయతీలకు, సాయంత్రం 3గంటలకు కొన్ని పంచాయతీలలో గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. ఈ గ్రామ సభలలో స్థానిక ఎంపిడీఓ లక్ష్మీరెడ్డి, ఎపిఒ శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ భాను ప్రకాష్, వెలుగు ఎపిఎం భాస్కర్ తదితర అధికారులతో పాటు ఆయా గ్రామ సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల గ్రామ సభలలో పాల్గొన్నారు.

### కూనవరంలో..

కూనవరంలో స్థానిక సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ గ్రామ సభలో పంచాయితీ పరిధిలోని అనేక సిసి రోడ్లు నిర్మాణాలకు, అలాగే వ్యక్తిగత ప్రయోజనాల కోసం దరఖాస్తులు రావడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతోనే గ్రామ పంచాయతీలో అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ గ్రామ సభలో ఎంపిటిసిలు కొమ్మాని అనంతలక్ష్మి, బండారు సాంబశివరావు, ఎపిఒ శ్రీకాంత్, విఆర్వో పిట్టా వెంకన్న, సచివాలయ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చేనేత హస్త కళాకారుల ప్రోత్సాహానికి ఫ్లిప్ కార్ట్ సమర్థ్

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త

భారతదేశంలో స్వదేశీ ఇకామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్కార్ట్ భారతదేశంలోని కళాకారులు చేనేత కార్మికులు ఎసాచిలు, మహిళలు గ్రామీణ పారిశ్రామికవేత్తలకు సాధికారిత కల్పించే కార్యక్రమం సమర్థ్‌ను ప్రగడ్బందీగా అమలు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధి చెప్పారు. ఫ్లిప్కార్ట్ సమర్థ్ ప్రారంభించి ఐదేళ్ల పూర్తయిందని వేలాది మంది ఉపాధి పొందగల యువతో నైపుణ్యాన్ని పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ ఒక అవగాహన ఒప్పందాన్ని ఫ్లిప్కార్ట్ సప్లై చైన్ ఆపరేషన్స్ అకాడమీతో కుదుర్చుకుందన్నారు.

## అల్లూరి జిల్లాలో స్వర్ణ గ్రామాల గ్రామ సభలు విజయవంతం

### ఔొకులూరు గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ -రచ్చబండపై గ్రామస్తులతో కలెక్టర్ మాటామంతి

పాడేరు,ఆగస్ట్23,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని దేశంలో ఎన్నడూ జరగ లేని విధంగా ఒకే రోజు రాష్ట్ర వ్యాప్తంగా 13,326 స్వర్ణ గ్రామాల గ్రామ సభలు (ఎన్ఆర్ఈజిఎస్) అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ప్రతిష్టాత్మకంగా విజయవంతంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు అల్లూరి జిల్లా పరిధిలో ఉన్న 22 మండలాల్లో 430 గ్రామ పంచాయితీల్లో ఆయా పంచాయితీల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓల ఆధ్వర్యంలో నిర్వహించారు. అల్లూరి జిల్లాలో ఉన్న 22 పంచాయితీల్లో 340 గ్రామ పంచాయితీల్లో ఈ గ్రామ సభలు నిర్వహించారు. పాడేరు మండలం దోబులూరు గ్రామసభలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై అక్కడ రచ్చబండపై కూర్చొని గ్రామ సభను నిర్వహించారు. జిల్లా పంచాయితీ అధికారి కొండలరావు, డిఎల్‌పిఒ పి.కుమార్, పాడేరు ఎంపిడిఒ సాయి నవీన్, ద్వామా పిడి శివయ్య, ఎపిఒ, సర్పంచ్ గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చిన గ్రామ సభను విజయవంతం చేసారు.

## ఏజెన్సీ విద్యార్థులు ఐఏఎస్‌లుగా ఎదగాలన్నదే లక్ష్యం

### చింతూరు ఐటిడిఎ ద్వారా ఆరుగురికి వైద్యవిద్య -29మంది విద్యార్థులకు యుపిఎస్‌సి శిక్షణ -బదిలీపై వెళ్తున్న చింతూరు ఐటిడిఎ పివోకు ఘనసన్మానం

చింతూరు ఆగస్టు23 ప్రభాతవార్త



చింతూరు ఐటిడిఎ పివోగా 10నెలల పాటు పనిచేసి బదిలీపై వెళ్తున్న చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్యను ఐటిడిఎ,సబ్‌కలెక్టర్ కార్యాలయాల సిబ్బంది,వైద్య ఆరోగ్యశాఖ, రెవెన్యూ, విద్యాశాఖతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది ఆయన్ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ట్రైబల్ ఐటిడిఎ పదవుకోసం,జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసే ఒక ఐఏఎస్ అధికారి స్ఫూర్తితో తాను ఐఎఎస్ కావాలని కలలు గన్న కావూరి చైతన్య, గ్రూప్-1 అధికారిగా ఉద్యోగం పొంది చింతూరు ఐటిడిఎ పివోగా ఈ కొద్ది సమయం లోనే ప్రజల్లో, అధికారుల్లో,ఉద్యోగుల్లో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి, గిరిజన విద్యార్థుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని వక్తలు అభినందించారు. డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో పుల్లయ్య, డా.కోటిరెడ్డి, ఇఇ మురళి,జేఇ తరుణ్,ఏవో రాజ్‌కుమార్,ఎస్‌డివివెల్లయ్య, తహశీల్దార్లు, ఎంపిడిఓ రవి పాల్గొన్నారు.

## మద్దిలపాలెం, బాపూజీనగర్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించిన జగదీశ్వరరావు

మధురవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త




జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో మద్దిలపాలెం, బాపూజీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రములను సందర్శించారు. అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను అక్టివ్ సర్వేలేన్స్ ఆఫ్ మలేరియా, డెంగ్యూ అండ్ టిబి వ్యాక్సిన్ సెషన్ సైటుగ్ లబ్ధిదారుల జీబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డా.బి ఉమాపతి, డిఐఎం ఎన్‌హెచ్‌ఎం పట్టణఆరోగ్య కేంద్ర వైద్యులు ఉమామహేశ్వరరావు,ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

## ముత్తూట్ మైక్రోఫిన్ శాఖ ప్రారంభం

ఆరిలోవ, ఆగస్టు 23, ప్రభాతవార్త

ముత్తూట్ మైక్రోఫిన్ సంస్థ చిరు వ్యాపారాలు చేసుకునే మహిళలు కొరకు సూక్ష్మ రుణాలు ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని, అనేక రాష్ట్రాలలో విస్తరించియున్న ఈ ఆర్థిక సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో పోడవారం వద్ద తొలిసారిగా తమ మొదటి ముత్తూట్ మైక్రోఫిన్ శాఖను ప్రారంభించామని సంస్థ మీడియా ప్రతినిధి తెలిపారు. సిఓఓ ఉదీష్ ఉల్లాస్,ముత్తూట్ మైక్రోఫిన్ సుబ్బారాయ్ పట్నాయక్, సిహెచ్‌ఆర్‌ఓ, ముత్తూట్ మైక్రోఫిన్ విశిష్ట వ్యక్తుల సమక్షంలో నిర్వహించారు, నూతన శాఖ ప్రారంభం కావటంతో సంస్థ కార్యకలాపాలు 20 రాష్ట్రాలకు విస్తరించడం జరిగిందని, 3.4 మిలియన్లకుపైగా ఖాతాదారులకు సేవలు అందిస్తున్నాన్నారు.



## 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్స్

మధురవాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త

జిల్లా స్థాయిలో 8, 9వతరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. యూత్ ఫెస్ట్ కార్యాలయంలో భాగంగా 18 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి జిల్లా లెవెల్ ఎయిడ్స్, క్షయ నివారణ, కార్యాలయంలో విశాఖలో నిర్వహించారు. ప్రథమ బహుమతి 5వేలు, నడకుర జడ్పీ హైస్కూల్ వారికి, నరవ జడ్పీ హైస్కూల్ వారికి, ద్వితీయ బహుమతి 4వేలు, నరవ జడ్పీ హైస్కూల్ వారికి, తృతీయ బహుమతి 3వేలు ఇస్లాంపేట జడ్పీ హైస్కూల్ వారికి రావడం జరిగింది. అనంతరం వీరికి ప్రశంసాపత్రాలను నగదు బహుమతిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జగదీష్ చేతుల మీదుగా వారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ , క్షయ నివారణ అధికారి డాక్టర్ సిహెచ్ పూర్ణచంద్రరావు డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ ఉమామహేశ్వరరావు జిల్లా జూపర్వైజర్ భరీ డిస్ట్రిక్ట్ స్కైన్స్ ఆఫీసర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ది అల్టిమేట్ పార్టీ స్మార్ట్‌ఫోన్ ఒప్పో ఎఫ్ 275జి విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త

కొత్త హాట్ లైట్ కలిగి ఉన్న ఒప్పో స్మార్ట్‌ఫోన్ ఎఫ్ 27 5జి ని భారతదేశంలో విడుదల చేస్తున్నట్లు ఒప్పో ఇండియా ప్రకటించింది. స్మార్ట్‌ఫోన్ వెనుక భాగంలో ఎల్‌ఈడీ సర్కిల్, అలాగే ఆరునాలుగు ఏఐ కెమెరా ఫీచర్లు మీరు సరదా చిత్రాలను అనుమతిస్తుంది. రెండు రంగులలో అందుబాటులో ఉంది.ఎమరాల్డ్ గ్రీన్ లో దీని సొగసైన ప్రొఫైల్ ఎమరాల్డ్ గ్రీన్ లో కేవలం 7.69ఎంఎం అంబర్ ఆరెంజ్ లో 7.76 ఎంఎం దాని తేలికపాటి 187జి బిల్డ్ తో రాత్రి మిమ్మల్ని ఎక్కడికి తీసుకువెళ్లినప్పటికీ సౌకర్యంగా ఉండేలా చేస్తుంది. ఒప్పో 50నెలల ఫ్లూయెన్సీ ప్రొటెక్షన్ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించింది.

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జాన్‌వెస్లీ

జగదాంబ, ఆగస్టు 23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహనరెడ్డిని మాజీ మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ నివాసంలో ఎపి స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొల్లవరపు జాన్‌వెస్లీ మర్యాదపూర్వకంగా కలిసారు. మేయర్ హరివెంకట కుమారి, ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, దొడ్డికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దుమ్ము రేపుతున్న కమిటీ కుర్రాళ్ళు : నిర్మాత నిహారిక కొణిదెల

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త



నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి రాధాదామోదర్ స్టూడియో్స బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం కమిటీ కుర్రోళ్ళు యూనిట్ శుక్రవారం విశాఖలో సందడి చేసింది. సూర్యాబాగ్‌లో వెంకటేశ్వర థియోటర్లో ఈ యూనిట్ సందడి చేశారు. 9న ఈ చిత్రం విడుదల చేశారు. చిత్ర విజయోత్సావంతో యూనిట్ నిహారికి కొణిదలతో పాటు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిహారిక మాట్లాడుతూ ఈనెల 9న విడుదల అయ్యిపెద్ద విజయం సాధించింది అన్నారు. అనుదీప్ దేవ్ వీనుల విందుగా సంగీతం అందించారన్నారు. ఆర్ఆర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా వచ్చాయి అన్నారు. ఇందులో 11మంది యువకులు వుంటారు అన్నారు. వ్యవస్థ ఎలా ఉంటుంది అన్నది ఈ సినిమా లో చూపించాం అన్నారు. ఇది భావోద్వేగాలు డ్రామతో కూడిన చిత్రం అన్నారు. తన తొలి సినిమా షాటింగ్ విశాఖలో జరిగింది అన్నారు. విశాఖలో పెద్ద హిట్ కావడం సంతోషకరం సినిమా బాగుందా అని ప్రేక్షకులను అడిగారు. తదుపరి సినిమా విశాఖలోనే చేద్దాం అని అన్నారు విశాఖకు చెందిన ప్రసాద్ సందీప్ రుషిక తదితరులు ఇందులో నటించారు. అమలాపురం, గన్నవరం, ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. ప్రతి మనిషి జీవితంలో జరిగే సంఘటనలు ఇందులో ఉన్నాయి. పెద్దోడు పాత్ర అందరినీ ఆకట్టుకునే విధంగా వుంది ఈసినిమా పూర్తి కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమా అన్నారు.



## గ్రామ సభల్లో ఉపాధి హామీ పనులపై గ్రామస్తుల్లో అవగాహన

### గ్రామ సభల్లో పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు

పాడేరు,అగస్ట్23,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు నిర్వహించిన గ్రామసభలు ప్రతిష్టాత్మకంగా విజయవంతంగా జరిగాయని ఈ సభలను ఆయా పంచాయితీ గ్రామస్తులు వినతి అందజేసి సద్వినియోగం చేసుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పంచాయితీరాజ్ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభల్లో భాగంగా పాడేరు మండలంలో ఉన్న పాడేరు. కిండంగి, లగిశపల్లి, వంతాడపల్లి, కాడెలి గ్రామసభల్లో బొర్రా నాగరాజు పాల్గొని ఉపాధి హామీ పథకం పనులపై వారిలో అవగాహన కల్పించారు. ఈ సభలు విజయవంతానికి కృషిచేసిన అధికారులకు, సిబ్బందికి బొర్రా నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు.

## 24 నుంచి శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలు

జగదాంబ, ఆగస్టు 23, ప్రభాతవార్త

సాగర్‌నగర్‌లో గల ఇస్కాన్ మందిరంలో ఈనెల 24వ తేదీ నుండి 27వరకు శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలను మూడురోజులపాటు అర్చనలు, విశేష పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్టు ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షుడు సాంబదాస్ ప్రభుజీ, నితాయిసేవిని మాతాజీ తెలిపారు. నగరంలోని హోటల్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24,25 తేదీల్లో సాయంత్రం 5 గంటలకు మాయాపూర్ భక్త బృందంచే హరేకృష్ణ మహ మంత్రి సంకీర్తన, సాంబదాస్ ప్రభుజీచ్చేవచనం సాంస్కృతిక కార్యక్రమం జరుగుతుందన్నారు. 26న ఉదయం 4 గంటలక 30 నిమిషాలకు మంగళహారతి 9 గంటలకు దర్శన హారతి దర్శనానికి విచ్చేసే భక్తులచే ఉంజలసేవ సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు చిన్నారులచే విచిత్ర వేషధారణ, యువతచే ఉట్టికొట్టే సంబరం, సోలో, గ్రూపు నృత్యపోటీలు నిర్వహిస్తారన్నారు. ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, బిహెచ్ వంశీకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## విశాఖను బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

ఆరిలోవ, ఆగస్టు 23, ప్రభాతవార్త



విశాఖను బాలల హక్కుల పరిరక్షణ జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, అదే విధంగా ప్రతి ప్రైవేటు పాఠశాలల యాజమన్యాలు ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం ఆరిలోవ సెయింట్ ఆన్స్ పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్, విశాఖ జిల్లా విద్యాశాఖల సమన్వయంతో బాలల హక్కుల పరిరక్షణలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, వార్డు సచివాలయం కార్యదర్శులు పాత్రపై అవగాహన సదస్సు నిర్వహించారు. గొండు సీతారాంతో పాటు చినగదిలి మండల విద్యాశాఖాధికారి ఎం.రవీంద్ర, గర్ల చైల్డ్ డెవలెప్మెంట్ అధికారి డా.కలీషా బేగం హాజరయ్యారు. అనంతరం సీతారాం మాట్లాడుతూ ప్రతీ పాఠశాల ప్రాంగాణాల్లో ఫిర్యాదుల పెట్టెలు ఏర్పాటుపై మండ స్థాయి లో అన్ని యాజమాన్యాల ప్రైవేటు పాఠశాలలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో సదస్సులు, సమావేశాలు, అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ఉపాధిహామీ గ్రామసభలు : ఎమ్మెల్యే ఎం.శిరీషాదేవి

రాజవొమ్మంగి, అగష్టు 23, ప్రభాతవార్త



గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి ఉపాధిహామీ అనుసంధానంతో చేయడానికి ప్రభుత్వ ప్రతిష్ఠాత్మకంగా రాష్ట్రమంతా ఒకే రోజున గ్రామసభలను నిర్వహించినట్లు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ చీడిపాలెం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన ప్రత్యేకాధికారి కె.వి..వి.సత్యనారాయణ దొర పర్యవేక్షణలో ఉపాధిహామీ గ్రామసభ జరిగింది. ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు ఉంటే తెలుపాలని ప్రజలకు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సంయుక్తంగా ఈ ఉపాధిహామీ గ్రామసభల ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేయించారని అన్నారు. గ్రామాల్లో 111 సమస్యలను గుర్తించామని పంచాయతీ కార్యదర్శి వంశీ అన్నారు. ఎమ్మెల్యే శిరీషాదేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయ్ బాస్కర్, సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, ప్రత్యేకాధికారి కె.వి.వి.సత్య నారాయణ దొర, మాజీ సర్పంచ్ చలుమర్తి నాగేశ్వరరావు, కార్యదర్శి వంశీ, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి

జగదాంబ, ఆగస్టు 23, ప్రభాతవార్త

శ్రీశివసాయి సాంస్కృతిక సినీ సంగీత సంస్థ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో గాయకుడు వి.ఎం.గోపాలరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పలు సినీ గీతాలను మధురంగా ఆలపించారు. పలు చిత్రాల్లోని మధుర గీతాలను గాయకులు వి.ఎం.గోపాలరావు, శ్యాంసుందర్, ఇజ్రాయిల్, రాము, బొమ్మిడి సత్యనారాయణ, రాముతదితర గాయనీ, గాయకులు మధురంగా ఆలపించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఈకార్యక్రమానికి వ్యాఖ్యాతగా లక్ష్మిస్వరూప వ్యవహరించి వన్నెతెచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ్‌నిర్మాణ్ కంపెనీ అధిపతి విజయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.



## గుళ్ళపల్లి ఎన్ రావును సత్కరించిన ప్రపంచ నేత్రవైద్య సంస్థ

ఆరిలోవ, ఆగస్టు 23, ప్రభాతవార్త

ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఆప్తల్మాలజీ... ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ స్థాపక అధ్యక్షులు డా॥ గుళ్ళపల్లి ఎన్ రావుకు ప్రతిష్టాత్మక 2024 సంవత్సర ఐసిఓ జూల్స్ ఫ్రాన్సువా స్వర్ణ పతకం ఇచ్చి సత్కరించింది. కెనడా వాంకూవర్లో ఆగస్ట్ 16వ తేదీన జరిగిన ప్రపంచ ఆప్థల్మాలజీ కాంగ్రెస్ 2024 కార్యక్రమంలో ఈ గౌరవం అందుకున్నారు. ఐసివో జూల్స్ ఫ్రాన్సువా స్వర్ణ పతకం ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి అత్యున్నత వైజ్ఞారి నాణ్యతగల నేత్ర సంబంధిత కృషికి ఇవ్వబడుతుంది. డా. రావు ఈ పతకంచే గౌరవించబడిన మొట్ట మొదటి నేత్రవైద్యులు డా.గుళ్ళపల్లి ఎన్ రావు అకడమియా ఆప్థల్మాలాజికా ఇంటేర్నేషనాలిస్ పూర్వ అధ్యక్షులు. ఇది ప్రపంచంలోని 80 మంది అత్యంత ప్రఖ్యాత అకడమిక్ అప్థల్మాలజిస్టులతో కూడిన సంస్థ. ఆయన ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్‌కు అధ్యక్షులుగా ఉన్నారు. ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ 1987 సంవత్సరంలో స్థాపించబడినది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవలు అందించింది. అనేక ప్రపంచ, జాతీయ సంస్థలతో కూడా క్లియాశీలక భాగస్వామ్యంలో పనిచేస్తున్నది.

## గెలాక్సీ వాచీలకు ఇర్రెగ్యులర్ హార్ట్ రిథమ్ నోటిఫికేషన్ తీసుకువచ్చిన సామ్‌సంగ్

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదాఉ ఎలక్ట్రానిక్స బ్రాండ్ సామ్‌సంగ్ గెలాక్సీ వాచీల కోసం హెల్త్ మానిటర్ యాప్‌లో ఇర్రెగ్యులర్ హార్ట్ రిథమ్ నోటిఫికేషన్ ఫీచర్‌ను తీసుకువచ్చినట్లు ప్రకటించింది. యాప్‌లో ఉన్న బ్లడ్ ప్రెజర్, ఎలక్ట్రోకార్డియోగ్రామ్ మానిటరింగ్ సామర్థ్యాలతో కూడిన కొత్త ఫీచర్ గుండెదడని సూచిస్తుంది. సామ్‌సంగ్ హెల్త్ మానిటర్ యాప్‌లో యాక్టివేట్ అయిన తర్వాత ఐహెచ్‌ఆర్ఎన్ ఫీచర్ గెలాక్సీ వాచ్ బయోయాక్టివ్ సెన్సార్‌ని ఉపయోగించి బ్యాక్ గ్రౌండ్‌లో క్రమరహిత గుండెలయలను నిరంతరం తనిఖీ చేస్తుంది. నిర్దిష్ట సంఖ్యలో వరుస కొలతులు సక్రమంగా లేనట్లయితే గెలాక్సీ వాచ్ సంభావ్య ఏఎఫ్ఐబి కార్యాచరణ గురించి వినియోగదారుని హెచ్చరిస్తుంది.

## నూతన తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన పిడిలైట్

అల్లిపురం, ఆగస్టు 23, ప్రభాతవార్త

పిడిలైట్ ఇండస్ట్రీస్ నుంచి టైల్స్ ఎడ్హెసివ్ బ్రాండ్ అయిన రాఫ్ హైదరాబాద్ సమీపంలో జడ్చర్లలో తమ కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించింది. ఏపీ తెలంగాణ ఈశాన్య కర్ణాటక, మార్కెట్లలో అధిక నాణ్యత గల టైల్ ఎడ్హెసివ్ ఉత్పత్తుల కోసం పెరుగుతున్న డిమాండ్లను తీర్చడానికి సదుపాయం తోడ్పడనుంది. మేనేజింగ్ డైరెక్టర్ భరత్‌పూరి మాట్లాడుతూ ఏపీ తెలంగాణ మార్కెట్‌లలో ప్రీమియం ప్రత్యేక ఉత్పత్తులకు డిమాండ్ పరంగా స్థిరమైన పెరుగుదలను గమనించాము, మాలక్ష్యంకు అనుగుణంగా మా జడ్చర్ల ప్రాజెక్టు ఉందన్నారు. వినియోగదారులకు మేలైన పదార్థాలను అందించడం తయారీ ని మార్కెట్ చేరువ చేయడం మా లక్ష్యం అని అన్నారు. పిడిలైట్ ఇండస్ట్రీస్ పర్యావరణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ సదుపాయం జోరో వేస్ట్ ప్లాంట్‌గా పని చేస్తుంది. 80శాతం సౌరశక్తితో నడుస్తుంది. నిర్మాణ రసాయనాల రంగంలో పర్యావరణ అనుకూల తయారీకి కొత్త ప్రమాణాలను ఏర్పరుస్తుందన్నారు. దీని వ్యూహాత్మక స్థానం సరఫరా గొలుసు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది ప్రత్యేకమైన నాణ్యత కలిగిన టైల్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను తీరుస్తుందని చెప్పారు

## ఎన్నికల వరకే రాజకీయాలు-పంచాయతీల అభివృద్ధి చూడండి..

నక్కపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త



ఎన్నికల వరకే రాజకీయాలు తప్ప గ్రామాల అభివృద్దే లక్ష్యంగా ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తుందని, ఆమేరకు పంచాయితీల అభివృద్ధే మా బాధ్యతని, ఆ విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పంచాయితీ రాజ్‌శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ముందడుగులు వేస్తున్నామని అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మక ఒక్కరోజు ప్రారంభమైన గ్రామ సభల కార్యక్రమాల్లో భాగంగా సర్పంచ్ ప్రగడ వీరబాబు అధ్యక్షతన మండలంలోని ఉపమాక గ్రామ పంచాయితీ పరిధిలో శుక్రవారం సాయంత్రం ప్రారంభమైన సభలో ఆమె పాల్గొన్నారు. గ్రామసభకు వచ్చిన ఆమెకు టిడిపి జిల్లా మండల నాయ కులు కొప్పిశెట్టి వెంకటేష్ కొప్పిశెట్టి బుజ్జి కొండబాబులతో పాటు కూటమి నాయకులు మండల స్థాయి అధికా రుల బృందం ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే అనేకమైన అభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికల విషయమై ఉపామాక గ్రామపంచాయతీ ప్రణాళికలను ఎన్ఆర్‌జి ఎస్ పిడి సందీప్‌తో పాటు ఏపీఓ భాగ్యలక్ష్మిలు వివరించారు. వివిధ శాఖలకు సంబంధించిన వివారలను ఆయా శాఖల అధికారులు మాట్లాడారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో ఎవరు చేయలేని ప్రయోగం పవన్‌కళ్యాణ్ చేశారని గ్రామాలు బాగుపడాలని ఉద్దేశంతో ఒక్కరోజు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని విశేష స్పందన వచ్చిందని అన్నారు నక్కపల్లి ఎన్ఆర్జిఎస్ శాఖ ఉత్తమంగా పనిచేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పంచాయితీలు నిధులను దారి మళ్లించి అభివృద్ధికి నోచుకోని విధంగా చేసేసారని ఏ వ్యవస్థ అయితే బాగుపడితే రాష్ట్రం బాగుపడతాదో అటువంటి వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేశారని అన్నా రు. ఐదు సంవత్సరాలలో ఒక పైసా కూడా పంచాయితీలకు నిదులు ఇవ్వకుండా పంచాయితీ నిధులు అన్ని మళ్లించారని అన్నారు. పంచాయితీలను బలోపేతం చేస్తాం మ్యాచింగ్ గ్రాండ్ మంజూరు చేస్తాం అన్నారు. అభి వృద్దికిఇ అడ్డుపడోద్దు అభివృద్ధి కార్యక్రమాలకు తీర్మానాలు చేసి అవకాశం ఉన్న మేరకు మనగ్రామం మన అభి వృద్ధి చేసుకోవాలని ఆలోచనతో సహకరించాలని కోరారు. పాయకరావుపేట నియోజకవర్గంలో అన్ని పంచా యితీల్లో ఉత్తమ పరిపాలన అందించే విధంగా పనిచేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని హోమ్ మంత్రి అన్నారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయితీలు పూర్తిస్థాయిలో నష్టపో యామని ఏ అభివృద్ది చేయలేకపోయారని దీని దృష్టిలో ఉంచుకుని ఆ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ఒక్కరోజు లోనే 1455కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రతిపాదనలకు కార్యరూపం దాల్చారని అన్నారు. ఇది చరిత్ర అన్నారు. ఇదే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొచ్చి ప్రతి ఇంటికి నీరు అందిస్తామని చెప్పారు. ఈప్రాంతంలో యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా ఎస్ఈజెడ్ లను కొద్ది రోజుల్లో ప్రారంభించేందుకు టెండర్లు పిలవనున్నారని అందుకు అవసరమైన రహదారులు పనులకు సంబందించి 15రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అన్నారు రాష్ట్ర హోంమంత్రి పదవికి వన్నె తెచ్చే విధం గా అనితమ్మపనిచేస్తున్నారని ఇది పాయకరావుపేట నియోజకవర్గం చరిత్ర అని అన్నారు గతంలో ఉపమాక గ్రామపంచాయితీకి అభివృద్ధి విషయంలో ఎటువంటి హామీ అయితే ఇచ్చాను హామీకి కట్టుబడి ఉన్నానని సీఎం రమేష్ అనానరు పాయక రావుపేట నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు ఎండిఓ వి శ్రీనివాసరావు తాసిల్దార్ అంబేద్కర్ ఏవో ఉమాప్రసాద్ ఎంఈఓ నరేష్, మాజీ జిల్లా గ్రంథాల స్యల చైర్మన్ జనసేన పార్టీ నాయకులు తోట నగేష్, మాజీ జడ్పిటీసి కురం దాసు నూకరాజు, జనసేన పార్టీ నియోజకవర్గం నాయకులు గెడ్డం బుజ్జి, మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, గింజల లక్ష్మణరావు, దేవర సత్యనారాయణ గోనల చిన్నతాతా రావు, ఎంపీటీసీ సభ్యులు పార్వతి, బుజ్జి వైబోయిన రమణ, అయినంపూడి అప్పలరాజు, పళ్ల రాంబాబు మెరుగు నాగేశ్వరరావు, గణేష్, మన బాల కొండబాబు, పాము గణేశ్వరరావు, కోసూరు శ్రీనివాసరావు, తోలేటి శ్రీను, పిక్కి గంగరాజు, కోదండ రావు, జి సత్తిబాబు, పొడగట్ల దివాణం లతోపాటు మండల స్థాయి వివిధ శాఖల సిబ్బంది వ్యవసాయ శాఖ సిబ్బంది కంబాల రాజబాబులు ఉన్నారు.

## ప్రభుత్వ వైఫల్యం వల్లే వరుస ప్రమాదాలు

7వ పేజీ తరువాయి.

విడుదల చేయక మరోవైపు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫీజులు చెల్లించాల్సిందేనని స్కూలు యాజమాన్యాలువిద్యార్థులపై వత్తిడి తీసుకువస్తున్నారని అన్నారు. ఫార్మా కంపెనీలు బాధితులకు న్యాయం చేయకుంటే తాను స్వయంగా రంగంలోకి దిగి ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాజీఉప ముఖ్య మంత్రి గుడివాడ అమర్, మాజీ ఎమ్మెల్యేలు కన్నబాబు రాజు, కరణం ధర్మశ్రీ పట్ల ఉమాశంకర్, కంబాల జోగులు వరుధు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తాం

విశాఖపట్నం, ఆగస్టు 23, ప్రభాతవార్త

మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. శుక్రవారం స్థానిక నగరంలో ఒక హోటల్ నందు మహిళా పారిశ్రామికవేత్తల సదస్సు నిర్వహించారు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగంలో రాణించాలని కోరారు అందుకు సంబంధించిన త్వరలో ఒక డ్రైవ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న లీడర్ అని కొనియాడారు. సీఎం చంద్రబాబునాయుడు అంటే పెట్టుబడిదారులు ముందుకు వస్తారు. అని వ్యవసాయ ఆధారిత పారిశ్రామికవేత్తలు కూడా ముందుకు రావాలి అని అన్నారు. పారి శ్రామికవేత్తలు, వైభవ్ జ్యూయలరీ చైర్‌పర్సన్ గ్రంధి మల్లికా తదితరులు పాల్గొన్నారు.

## లంకవానిపాలెంలో స్వర్ణ గ్రామ సభ...

అనకాపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త

లంకవానిపాలెం గ్రామంలో శుక్రవారం రోజున స్వర్ణ గ్రామ సభను లంకవానిపాలెం సర్పంచ్ వెచలపు దొరబాబు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సభకు సర్పంచ్ వెచలపు దొరబాబు, వార్డు మెంబర్స్ పంచాయితీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది. గ్రామసభ విజయవంతంగా జరగడంతో సర్పంచ్ దొరబాబు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రజలు అందరూ పాల్గొని భారీగా దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని ప్రజలు అందరి దగ్గర నుంచి ప్రతి ఒక్కరూ ఇచ్చిన దరఖాస్తులు తీసికోనడం జరిగింది. అని సర్పంచ్ దొరబాబు పేర్కొనడం జరిగింది.ప్రజలు పెట్టుకున్న దరఖాస్తులు అన్ని అమలు జరిగితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని సర్పంచ్ దొరబాబు కొనియాడారు. ఏది ఏమైనా గ్రామ సభ ఇంత విజయవంతంగా జరిగినందుకు ఆనందపడుతూ గ్రామ ప్రజలకు వార్డు మెంబెర్స్‌కు పంచాయితీ కార్యదర్శికి సచివాలయం సిబ్బందికి ఉపాధి హామీ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## మారుమూల గ్రామాల్లో ఘనంగా గ్రామసభలు

చింతూరు(కూనవరం) ఆగష్టు23 ప్రభాతవార్త



కూనవరం మండలంలోని రేగులపాడు,అభిచర్ల,లింగాపురం, కూటూరు పంచాయితీల్లో ఘనంగా గ్రామసభలు నిర్వహించినట్టు సోడె మధుసూధన రావు టిడిపి స్టేట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎస్‌టిసెల్ తెలిపారు.శుక్రవారం అధికారులు, తెలుగుదేశం నాయకులు, ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్,రంపచోడవరం ఎంఎల్‌ఎ మిరియాా శిరీషదేవి సహకారంతో గ్రామాల అభివృద్ధి బాటు వేస్తారని,గ్రామాల్లో నెలకొని ఉన్న అన్ని సమస్యల పరిష్కారానికి కృషి జరుగుతుందని ఆయన అన్నారు. ఎజి కొడేరు పంచాయితీ పరిధిలో గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లోల ఉపాధిహామి పథకం ద్వారా గ్రామాల్లో చేపట్టటానికి అవకాశం ఉన్న అన్ని రకాల అభివృద్ధి పనులను గుర్తించటం జరిగిందని, ఈ సభల్లో ఇవో పిఆర్‌డి శ్రీనివాస్, కార్యదర్శి జగజ్జీవనరావు,సర్పంచ్ కుమారి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



పౌరగ్రంధాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ మాట్లాడుతూ అచ్చుతాపురం ఫార్మాకంపెనీ ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.కోటి పరిహారం ఇవ్వడం హర్షణీయం అన్నారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## కంపెనీ భారీ వాహనాలు అడ్డుకొని -రోడ్డును రక్షించండి : స్పీకర్ అయ్యన్న

మాకవరపాలెం అగష్టు 23 ప్రభాతవార్త



మాకవరపాలెం-తాళ్ళపాలెం రోడ్డు రూ,33 కోట్ల వ్యయంతో నిర్మానం చేసే పైనీర్ అల్యూమినియం కంపెనీ భారీ వాహనాలు వలన శిధిలమౌతుందన స్పీకర్ అయ్యన్నపాత్రుడు హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం మాకవరపాలెంలో జరిగిన గ్రామ సభకు హాజర యన అయన ఈసందర్భంగా కంపెనీకి చెందిన భారీ వాహనాలు తిరగడం వలన పూర్తిగా నాశనం అయ్యింద న్నారు. తాను స్వయంగా అదిక బరువుతో వస్తున్న లారీని పట్టుకొని రూ.50వేలు జరినామా వేయించినా వారిలో మార్పురాలేదన్నారు. ఈవిషయమై దిశానిర్ధేం చేసిన అయ్యన్నపాత్రుడు నాయకులను అధేశించారు. ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని కోట్ల రూపాయిలు ఖర్చుపెట్టడం జరిగిందన్నారు. వెంటనే మండల నాయకులు స్పందించి కంపెనీకి వస్తున్న భారీ వాహనాలు నిలపాలని అదేశించారు.

### వట్టిగడ్డ వద్ధ కారుబోల్తా : ప్రమాదం నుండి బయటపడిన ఉపాధ్యాయులు

రాజవొమ్మంగి, అగష్టు 23, ప్రభాతవార్త

తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రం కారు బోల్తా పడింది. సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాల నుండి లాగరాయి స్వగ్రామానికి ఉపాధ్యాయురాలు వంతు లక్ష్మీబాయి, మరో ఉపాధ్యాయురాలుతో కలిసి వెళ్తుండగా అకస్మాత్తుగాకారుబోల్తా పడింది.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SHAIK SHARIF S/O SHAIK AYYUB R/O 49-47-1/2, SHANTHIPURAM, VIZAG changing my name from SHAIK SHARIF to SHAIK SHAREEF S/O SHAIK AYYUB henceforth being called as SHAIK SHAREEF for all purposes. (Ro.No.20891)

★ I, SYED PHATE AHMAD S/O SYED ALISHA R/O 2-219/1, VENKATESWARA NAGAR, VAKALAPUDI, KAKINADA, changing my name from SYED PHATE AHMAD to SAYYAD PATTE AHAMAD S/O SYED ALISHA henceforth being called as SAYYAD PATTE AHAMAD for all purposes. (Ro.No.20899)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



విశాఖలో జరిగిన మహిళా పారిశ్రామిక సదస్సులో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం చంద్రబాబు విజన్ ఉన్న నేత అని అన్నారు. అలాగే మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో వైభవ్ జ్యూయలర్స్ చైర్మన్ మల్లిక గారు, తదితరులు పాల్గొన్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త - వార్త 6వ పేజీలో

## లంకవానిపాలెంలో స్వర్ణ గ్రామసభ

● విజయవంతంగా నిర్వహించిన సర్పంచ్ వేచెలపు దొరబాబు



6లో

ప్రభుత్వ వైఫల్యం వల్లే

# వరుస ప్రమాదాలు

●ఫార్మా అగ్నిప్రమాద బాధితులను పరామర్శించిన మాజీ సిఎం జగన్



**అనకాపల్లి, ప్రభాతవార్త**

ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీరుతో అన్ని వర్గాల వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన అనకాపల్లి ఉషా ప్రేమ్ ఆసుపత్రిలో అచ్చుతాపురం ఫార్మా కంపెనీలో జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న క్షతగ్రాతులను పరామర్శించారు బాదితులకు తమ పార్టీ అండగా నిలుస్తుందని ధైర్యం చెప్పారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం ప్రభుత్వం వైఫల్యం కారణంగా కంపెనీలలో వరుస ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రమాదం జరిగాక ప్రభుత్వం ఆలస్యంగా స్పందించడం వల్ల ప్రమాద తీవ్రత పెరిగిందని అన్నారు. తాను కోటి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసేవరకూ ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో తెల్లవారి 3-4 గంటలకు ప్రమాదం జరిగితే 5 గంటలకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం అక్కడ ఉండి సహాయక చర్యలు మొదలెట్టారన్నారు. ముఖ్యమంత్రిగా ఉన్న తాను ఉదయం 11 గంటలకు అక్కడకు చేరుకుని బాధితులకు పరామర్శించి అక్కడిక్కడే కోటి రూపాయలు ప్రకటించడం జరిగిందని అదీ పాలన అంటే అన్నారు జగన్. బాధితుల వద్దకు వస్తున్నాడని తెలుసుకుని ఈ ముఖ్యమంత్రి కదిలివచ్చారని అన్నారు. ఏ ప్రభుత్వంలోనైనా ప్రమాదాలు జరగడం సహజమని, అయమితే అప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎంత వేగంగా స్పందించిందన్నదే ముఖ్యమని అన్నారు. తాను అధికారంలో ఉన్నపుడు కంపెనీల భద్రత విషయంలో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సమీక్ష జరిపే వాడినని అన్నారు. అంత చక్కని పాలన అందిస్తే గత ప్రభుత్వ వైఫల్యాల వలనే ఈ ప్రమాదాలంటూ చంద్రబాబు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మరో కీలకమైన ఆరోగ్యశ్రీ విషయంలో ప్రభుత్వం పట్టనట్లుగా వ్యవహరిస్తుందన్నారు. జనవరి నెల బిల్లులు ఇంకా విడుదల చేయలేదని ఈ కారణంగా ఇటు ఆరోగ్యశ్రీ ఆసుపత్రులు అటు పేషెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే ఫీజు రీయెంబర్స్మెంట్ - మిగతా 6 లో



## నియోజకవర్గ ప్రజాప్రయోజనాలే ముఖ్యం

● ఆగ్రహం వ్యక్తం చేసిన సభాపతి అయ్యన్నపాత్రుడు
● నర్సీపట్నంలో ఆర్టీసీ స్థలం లీజుపై స్పందన.. ప్రజాప్రయోజనాలే నాకు ముఖ్యం
● అధికారులతో కలిసి డంపింగ్ చేసిన మట్టి ప్రాంతం పనుల పరిశీలన

**అనకాపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త**

ప్రజాప్రయోజనాల విషయంలో కాంప్రమైజ్ కానని అవసరమైతే పదివినైనా వదులుకుంటామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. శుక్రవారం లీజుకు ఇచ్చిన నర్సీపట్నం ఆర్టీసీ స్థలాన్ని పరిశీలించి పనులు జరుగుతుండడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాత్రి నుంచి భారీ వాహనాలతో మట్టి తరలిస్తుంటే ఏం చేస్తున్నారని నిలదీశారు. ఆర్టీసీ కాంప్లెక్స్ భవిష్యత్తు విస్తరణను దృష్టిలో పెట్టుకొని ఈ భూమిని అదికారంలో ఉండిలో పెట్టుకొని ఈ భూమిని అధికారంలో ఉండి కూడా దాని జోలికి పోలేదని అటువంటి భూమిని ప్రైవేటు వ్యక్తులకు ఎలా ధారాదత్తం చేస్తారని ప్రశ్నించారు. 15ఏళ్ల క్రితమే లీజుకు ఇచ్చే ప్రయత్నాలను అడ్డుకున్నామన్నారు. విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెడతానని అన్నారు. చిన్ని నాగలక్ష్మి అనే మహిళకు 75550 గజాల స్థలాన్ని 15 ఏళ్లకు ఎలా లీజుకు ఇచ్చారని ఎవరిచ్చారని నిలదీశారు స్పీకర్ నాలుగు సార్లు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయరా? ఒక ప్రజాప్రతినిధిగా నిలదీశారు. మీపై చర్యలకు సిఫారుసు చేస్తానని సెక్యూరిటీ గార్డులను కూడా సస్పెండ్ చేయాలని అన్నారు.



## పరవాడ ఫార్మాలో .. మరో ప్రమాదం

● రియాక్టర్ పేలి నలుగురికి తీవ్ర గాయాలు
● సంఘటనా స్థలానికి ఎంపి సిఎం రమేష్, కలెక్టర్



9లో

ఎన్నికల వరకే రాజకీయాలు

## పంచాయతీల అభివృద్ధి చూడండి

● ఉపమాక గ్రామసభలో అనకాపల్లి ఎంపి సిఎం రమేష్



6లో

ఉపాధి హామీ పనులకు..

## రూ.4,500 కోట్లు

● భీమిలి ఎమ్మెల్యే, మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు



8లో



9లో

## టంగుటూరికి ఘన నివాళి

● అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ప్రకాశం పంతులు జయంతి
● నివాళి అర్పించిన అదనపు ఎస్పీ దేవప్రసాద్

## 26 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ



8లో

● పనులు పర్యవేక్షిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్
● పోర్టు స్టేడియంలో ముమ్మర ఏర్పాట్లు
● రోజుకు సుమారు 500 నుంచి 800 మంది వచ్చే అవకాశం

## గంజాయి రహితంగా .. గిరిజన ప్రాంతం

● అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎస్పి అమిత్ బర్దర్



9లో

## దేశ భక్తుడు.. టంగుటూరి

● విశాఖ నగర సిపి శంఖబ్రత బాగ్చీ



9లో

## జెన్ పాక్ట్ కంపెనీలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం



**జిల్లా నైపుణాభివృద్ధి అధికారి జి. ప్రశాంత్ కుమార్:**

పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జెన్ పాక్ట్ ఐటి కంపెనీలో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా నైపుణాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అభ్యర్థులు బిటెక్ , ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి 2022,2023,2024 లో డిగ్రీ పాస్ అయి ఉండాలని చెప్పారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 28లోపు కింద ఇచ్చిన లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ లింక్ లో పూర్తి వివరాలకు 9988853335 ఫోన్ నెంబర్ ని సంప్రదించాలని అయన సూచించారు. ఈ యొక్క గొప్ప అవకాశాన్ని నిరుద్యోగ యువత ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఆంధ్రకేసరి టంగుటూరికి కలెక్టర్ ఘన నివాళి

పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త



ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ్, ఐటిడి ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ నివాళులర్పించారు. స్థానిక ఐటీడీఏ మీటింగు హాలులో శుక్రవారం ఉదయం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. డిఆర్ఓ బి. పద్మావతి,ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం వెంకటేశ్వరరావు, ఐటిడిఏ పరిపాలన అధికారి ఎం హేమలత, వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ విజయ



అనకాపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త

ఎసెన్షియా అడ్వాన్స్ సైన్స్ ఫార్మా కంపెనీలో జరిగిన సంఘటనలో క్షతగాత్రులైన ఉద్యోగులను వారి కుటుంబ సభ్యులను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ శుక్రవారం ఉదయం అనకాపల్లి ఉషా ప్రైమ్ హాస్పిటల్ పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దీపికా పాటిల్, ఆర్డీవో చిన్నికృష్ణ, డి సి హెచ్ ఎస్ శ్రీనివాసరావు, ఉషా ప్రైమ్ హాస్పిటల్ డాక్టర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులకు రూ.4,500 కోట్లు

ఆనందపురం, ఆగస్టు, 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో 13,326 పంచాయతీల్లో ఏక కాలంలో గ్రామసభల నిర్వహణ చారిత్రాత్మక ఘట్టమని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభివర్ణించారు. ఉపాధి హామీ పథకం కింద 87 రకాల పనులు చేపట్టడానికి ఎన్డీయే ప్రభుత్వం రూ.4,500 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. ఆనందపురం మండలంలోని గంభీరంలో శుక్రవారం జరిగిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. భీమిలి నియోజకవర్గం అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులతో త్వరలోనే సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గంభీరం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. పంచాయతీ వ్యవస్థను పటిష్ట పరచడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. గంభీరం సర్పంచ్ ధనలక్ష్మి అధ్యక్షత వహించిన గ్రామ సభలో కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్ బాబు, ఎం.శారద, వి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు గుర్తింపు.. పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై .. గ్రామసభలు

గొలుగొండ ఆగస్టు, 23, ప్రభాతవార్త





గ్రామ ప్రజలు అభివృద్ధి బాటలో పయనించే విధంగా.. ప్రతి రైతు ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా గ్రామసభల్లో పనులు గుర్తించి ఆమోదం పొందాలని మండల ప్రత్యేక అధికారి బి మోహన్ అన్నారు. చీడిగుమ్మలలో ప్రత్యేక అధికారి పాల్గొగా మండలంలో 27 గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేశారు. పంచాయతీలో సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించి గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అమలు జరుగుతున్న 36 పనులను ఎజెండాగా కార్యదర్శులు వినిపించారు. మండల కేంద్రంలో కేంద్రంలో విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, సర్పంచ్ కసిపెల్లి అప్పారావు, టీడీపి మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, ఏ ఎల్ పురం లో ఎంపీడీవో ఎస్ దేవిద్రాజు, సర్పంచ్ లోచుల సుజాత, మాజీ జెడ్పిటిసి చిటికెల తారక వేణుగోపాల్, చీడిగుమ్మలలో జడ్పిటిసి సొర్ల వెంకటగిరి బాబు జోగుంపేటలో ఈఓపిఆర్డి జి రత్నం, కార్యదర్శి రఘురాం,వైస్ ఎంపీపీ నాగమణి సర్పంచ్ జువ్వల లక్ష్మి మాజీ సర్పంచ్ సుర బాబి, పాతకృష్ణాదేవి పేటలో సర్పంచ్ పందిరి సత్యం నాయుడు, పప్పుశెట్టిపాలెంలో సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి, కార్యదర్శి శ్యాంకుమారి, కొత్త ఎల్లవరంలో సర్పంచ్ కొల్లు రాంబాబు తో పాటు కార్యదర్శులు,సర్పంచులు, ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్:**

పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త



హుకుంపేట మండలం శోభకోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు పంచాయతీ సర్పంచ్ శకి భూషణ్ నాయుడు ఎంపీపీ కూడా రాజా బాబు హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రాజు స్టేట్ ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు పార్లమెంట్ మహిళా కార్యదర్శి సాగర సత్యవతి మాజీ సర్పంచ్ వెంకట్రావు క్లస్టర్ ఇంచార్జ్ మురళి బీటీడీపీ కో ఆర్డినేటర్ సాగర్ బూత్ ఇంచార్జ్ అచ్చి బాబు దేవినాయుడు శివ వార్డు సభ్యులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధశాతం రాయితీతో వ్యవసాయ పరికరాలు...!



కొయ్యూరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త

2024-25 సంవత్సరానికి గాను వ్యవసాయ రైతులకు ప్రభుత్వం అర్ధ శాతం రాయితీ పై వివిధ పరికరాలు సరఫరా చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారిణి ఉమాదేవి తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ పనిముట్లు అవసరమైన రైతులు సంబంధిత రైతుసేవాకేంద్రాల్లో నమోదు చేసుకోవాలని కోరారు. నీటి తోడకానికి ఉపయోగపడే ఇంజన్లు, మందు కొట్టే స్ప్రేయర్లు తదితరాలు కూడా ఈ రాయితీ పథకం ద్వారా లభిస్తాయని ఏ ఓ ఉమాదేవి వివరించారు. మండలం లోని రైతులు ప్రభుత్వం అందిస్తున్న ఈ రాయితీ ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## సమస్యలు పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరిక**

పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన వాటి కాని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మీకోసం వెబ్సైట్లో ఫిర్యాదులు నమోదైన 24 గంటల్లో శాఖాధికారులు పరిశీలించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, ఐటిడి ఏ పి. ఓ. వి. అభిషేక్ లతో కలసి ఐటిడి ఏ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 66 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డి. ఆర్. ఓ. ఎం. పద్మావతి, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ. డి. వి. ఆర్. ఎం. రాజు, డివిజనల్ పంచాయితీ అధికారి పి. ఎస్. కుమార్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా గ్రామసభ

దుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 23, ప్రభాతవార్త



మండల వ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని 18 పంచాయితీల్లో ఎన్ ఆర్ జి ఎస్ గ్రామ సభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పంచాయతీ ప్రత్యేక అధికారి అజయ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి పనులను గుర్తించి ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాక సింహాచలం, అశోక్ కుమార్, పంచాయతి కార్యదర్శి సద్దు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ రెడ్డికి ఈ చిత్రం పెద్ద హిట్టు కావాలి : మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



గాజువాక, ఆగస్టు, 23, ప్రభాతవార్త

విశాఖ జిల్లా గాజువాక లక్ష్మీకాంత్ థియేటర్లో డిమోంటి కాలనీ 2 చిత్రం బృందం సందడి చేసింది. శుక్రవారం డిమాంటి కాలనీ 2 చిత్రం విడుదల సందర్భంగా చిత్రం దర్శకుడు అజయ్ జ్ఞానముత్తు, నిర్మాత సురేష్ రెడ్డి ప్రేక్షకులతో కలిపి చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ గాజువాక ప్రాంతం నుంచి నిర్మాతగా ఎదిగిన సురేష్ రెడ్డికి ఈ చిత్రం పెద్ద హిట్టుగా నిలబడి, భవిష్యత్తులో ఆయన మరెన్నో చిత్రాలు నిర్మించాలని తెలిపారు. అనంతరం డైరెక్టర్, నిర్మాత మాట్లాడుతూ డిమోంటి కాలనీ టు చిత్రం ప్రేక్షకులకు ఎంతగానో ఆకట్టుకుంటుంది అన్నారు. హర్రర్ సన్నివేశాలు భయపడతాయని, డిమోంటి కాలనీ కన్నా ఈ చిత్రం ప్రేక్షకులకు ఎంతగానో నచ్చుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్పొరేటర్ పి శ్రీనివాస్,జనసేన నాయకులు పుర్రె సురేష్ యాదవ్,ప్రముఖ పాత్రుకేయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభిష్టం మేరకే గ్రామాభివృద్ధి పనులు : అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

కసింకోట ఆగస్టు, 23, ప్రభాతవార్త



ప్రజాభిషం మేరకే గ్రామంలో అభివృద్ధి పనులు జరుపుతామని అదే పంచాయతీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు అని పార్లమెంట్ సభ్యులు, సీఎం రమేష్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. తాళ్ళ పాలెం గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామ సభకు పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విచ్చేశారు. ముందుగా గ్రామ అభివృద్ధికి ఏమి పనులు చేయాలో టిడిపి మండల అధ్యక్షులు కాయలు మురళి ప్రజాభిప్రాయం తెలిపారు అందులో తాళ్లపాలెంలో పిహెచ్సి ని సి హెచ్ సి గా అప్డేట్ చేయాలని, కాపు భవన నిర్మాణం 1 జరగాలని, చేనేతకు చేయూతనివ్వాలని, నర్సీపట్నం రోడ్ లో డ్రైనేజ్ నిర్మాణము, స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలని ప్రజాప్రతినిధులకు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులకు సాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పొన్నగంటి అప్పారావు, సర్పంచ్ రెల్లి నాగయమ్మ, గల్లా రాజు టిడిపి నాయకులు,ఉల్లింగల రమేష్ ఉగ్గిన రమణమూర్తి, నయనం శెట్టి రమణారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## జీవీఎంసీలో ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి వేడుకలు





విశాఖపట్నం, ఆగస్టు, 23, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఆవరణలో శుక్రవారం ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను ఘనంగా అధికారులు నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జీవీఎంసీ తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఎస్.ఎస్.వర్మ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్సు ఇ.వాసుదేవ రెడ్డి, ఎఫ్.ఎ.అండ్ ఎ.ఒ మల్లికాంబ, కార్యదర్శి పి.నలనయ్య, డి.సి(ఆర్) శ్రీనివాసరావు, ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.వి. డి. ఫణి రామ్, పర్యవేక్షక ఇంజినీరు కృష్ణారావు, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పద్మజ, కార్పొరేటర్ కె.స్వాతి దాస్, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక మంత్రిని సత్కరించిన "కొప్పిశెట్టి"

నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త



రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లను విశాఖలోని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వెంకటేష్ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దే విషయమై ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## నక్కపల్లిలో చిరంజీవి జన్మదిన వేడుకలు



నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త

: నక్కపల్లి పట్టణంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోసూరి నాని బాబు ఆధ్వర్యంలో ఘనంగా గురువారం రాత్రి నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పళ్ళు, రోట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం జనసేనపార్టీ కమిటీ నాయకులు . సకురు భాస్కర్. దేవారపు లోవరాజు. కర్రి రవి, హేమంత్, తూము గణేష్. అప్పన్న. జబర్దస్త్ నాని, లోకేష్, దుర్గ, సాయి, మహేష్ పాల్గున్నారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబీకులకు రూ.30 లక్షలు

**తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థులకు రూ.50 వేలు : - జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్:**

పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త



ఈ నెల 17వ తేదీన అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని ఒక అనాద ఆశ్రమంలో విద్యార్థులు తీసుకున్న ఆహారం ఫుడ్ పోయిజినింగ్ జరిగి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.పది లక్షలు చొప్పున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్స్-గ్రేషియో గా ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబీకులకు రూ.పది లక్షలు చొప్పున, రూ.30 లక్షల చెక్కులను కలెక్టర్ దినేష్ కుమార్ చేతులమీదుగా అందజేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పాడేరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ చేతుల మీదుగా భాదిత కుటుంబాలు రూ. 50 వేలు చొప్పున చెక్కులను అందించారు. అదేవిధంగా స్వల్ప అస్వస్తతకు గురైన మిగిలిన విద్యార్థులకు రూ. ఐదు వేలు చొప్పున అందజేశారు. లంబసింగి నుండి 14 మంది, దౌనూరు నుండి 5గురు, ఆర్జె పాలెం నుండి 5గురు, తాజంగి నుండి ఇద్దరు మొత్తం 26 మంది విద్యార్థులకు జిజిహెచ్ లో రూ. 50 వేలు చొప్పున చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, తల్లి దండ్రులకు సైకియాట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. రాహుల్, ఆసుపత్రి మెడికల్ పర్యవేక్షకులు డా. పి. విశ్వ మిత్ర ద్వారా కౌన్సిలింగ్ ఇప్పించి అవగాహన కల్పించారు.

**ఆసుపత్రి ఆవరణలో దుకాణాలు తొలగించండి**

జిజిహెచ్ పరిసరాలలో, శవాగారం దగ్గరలో గల దుకాణాలు వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ ఆయా దుకాణ దారులను హెచ్చరించారు. ఆసుపత్రి ఆవరణ ఇరుకుగా ఉన్నందున, రోగులకు అత్యవసర చికిత్సలు, అంబులెన్సులు తిరిగే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నందున ఆయా షాపులకు కాస్త దూరంగా కేటాయించిన స్థలంలోకి షాపులు మార్చుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆ ప్రాంతమంతా శుభ్ర పరచాలని పంచాయతి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, డిఆర్ఓ బి. పద్మావతి, డిఎంహెచ్ఓ డా. జామల్ బాష, గిరిజన సంక్షేమ డిడి ఐ.కొండల రావు, డా .విశ్వ మిత్ర,తదితరులు పాల్గొన్నారు.

## యోగా టీచర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



### హోం మంత్రి అనితకు వినతి

నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆయుష్ విభాగంలో 2022 నుంచి పనిచేస్తున్న యోగా టీచర్లకు ఉద్యోగ భద్ర త కల్పించాలని కోరుతూ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి యోగా టీచర్ దవరసింగి రాంబాబు హోం మంత్రికి తమకు న్యాయం చేయా లని కోరుతూ వినతిపత్రం అందజేశారు. తమకు కనీస వేతనాలు అమలుచేయాలని, ఉద్యోగ భద్రత కల్పిం చాలని కోరారు. దీనిపై స్పందించిన హోం మంత్రి అనిత ఈ విషయమై తాను ఆయుష్ శాఖ కమిషనర్ తో మాట్లాడతానని, కూటమి ప్రభుత్వంలో చిరు ఉద్యోగులకు కూడా న్యాయం జరుగుతుందని చెప్పారు.

## 26 నుంచి ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ

విశాఖపట్నం, ఆగస్టు, 23, ప్రభాతవార్త

ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి నుంచి జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి సంబంధించి పోర్టు స్టేడియంలో ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. రోజుకు సుమారు 500 నుంచి 800 వరకు అభ్యర్థులు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గట్లు పనులు చేపడుతున్నారు. ఇప్పటికే డైమండ్ జూబ్లీ మైదానంలో బ్యారికేడింగ్, విద్యుత్ దీపాలు, సీసీ టీవీల ఏర్పాటు పనులు పూర్తి చేశారు. అభ్యర్థులు వేచి ఉండేందుకు, ఎంపిక ప్రక్రియలో రిజిస్ట్రేషన్, పత్రాల స్కీనింగ్, ఇతర అంశాల పర్యవేక్షణకు సంబంధించి కౌంటర్లు ఏర్పాటు చేశారు. అధికారులు, సిబ్బంది ఉండేందుకు అనువుగా వసతి ఏర్పాట్లు, మైదానం వెలుపుల అభ్యర్థులు క్యూలైన్లలో వచ్చేందుకు వీలుగా బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తూ ఇతర పనులను యుద్ధప్రాతిపదికన చేస్తున్నారు. పనులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అధికారులకు సంబంధిత మార్గదర్శకాలు జారీ చేస్తున్నారు. వివిధ విభాగాల అధికారులు దగ్గరుండి పనులను చేయిస్తున్నారు.

## నాటు సారాతో ఒక వ్యక్తి అరెస్ట్



గొలుగొండ ఆగస్టు, 23, ప్రభాతవార్త

మండలంలో ఏటిగైరంపేట పంచాయితీ శివారు సీతకండి వద్ద 20 లీటర్ల సారా తో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు గొలుగొండ ఎస్సై బి కృష్ణారావు తెలిపారు. పట్టుబడిన వ్యక్తి కొయ్యూరు మండలం, డౌవునూరు పంచాయతీ, రెల్లలపాలెం గ్రామానికి చెందిన దూరి బోడేస్(53) సీతకండి వద్ద 20 లీటర్ల సారతో పట్టుబడ్డారన్నారు. స్టేషన్ కు తరలించి విచారించి కేసు నమోదు రిమాండ్ కు తరలించామని అన్నారు.

## కసింకోటలో ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కసింకోట ఆగస్టు, 23, ప్రభాతవార్త

కసింకోట పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను రసం కోట పోలీసులు పట్టుకున్నారు. ఇసుకను అక్రమంగా తరలించినందుకు ట్రాక్టర్ను సీజ్ చేసి డ్రైవర్ని అదుపులో తీసుకొని 10,000 జరిమానా విధించినట్టు కసింకోట సీఐ అల్లుస్వామి నాయుడు తెలిపారు.

## 'విషాహార' బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు చెక్ అందజేత



కొయ్యూరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త

విషాహారం తిని మృతి చెందిన డౌనూరు పంచాయతీ రెల్లలపాలెం కు చెందిన గెమ్మెల భవానీ కుటుంబానికి ప్రభుత్వం రూ.10లక్షలు సహాయం అందించింది. ఈ మేరకు భవానీ తండ్రి గేమ్మిలి సత్యారావు కు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా శుక్రవారం చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమం లో విఆర్ఓ సుజాత, సెక్రటరీ సింహాచలం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ ఆలయానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శిరీష దేవి...

రంపచోడవరం ఆగస్టు, 23, ప్రభాతవార్త



రంపచోడవరంలో కొన్ని దశాబ్దాలుగా పూజలు అందుకున్న దుర్గాదేవి ఆలయం గతంలో రోడ్డు విస్తరణలో భాగంగా తీసివేయబడింది. తిరిగి మరల దేవి ఆలయ నిర్మాణానికి భక్తులందరూ పూనుకొని నియోజకవర్గ ఎమ్మెల్యే ని సంప్రదించగా భక్తుల కోరిక మేరకు పాత గుడి స్థలంలోనే శుక్రవారం నాడు ఎమ్మెల్యే శిరీష దేవి భర్త విజయభాస్కర్ దంపతుల చేతుల మీదుగా నూతన ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఆలయ నిర్మాణ శంకుస్థాపన జరగడంతో స్థానిక భక్తులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ప్రకాష్, తిరివీధి వెంకటేశ్వరరావు, బదిరెడ్డి సూరిబాబు , వై నిరంజనీ దేవి అడబాల బాపిరాజు రంపచోడవరం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యపై ఫిర్యాదు... వెంటనే పరిష్కారం

ఆనందపురం, ఆగస్టు, 23, ప్రభాతవార్త

ఆనందపురం మండలం గంభీరం పంచాయితీ గ్రామ సభ లో కల్లివానిపాలెం గ్రామ ప్రజలు విద్యుత్ సరఫరా పై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు ఫిర్యాదు చేశారు. గత కొన్ని రోజులుగా వ్యవసాయ మోటర్ కు విద్యుత్ లేదని వివరించారు. ఎమ్మెల్యే గంటా ఆదేశాలతో వెంటనే విద్యుత్ సిబ్బంది పరిశీలన చేయగా విద్యుత్ సరఫరా ఉంది. రైతులను అడిగి వివరాలు తెలుసుకోగా వర్షం పడినప్పుడు ట్రాన్స్ఫార్మర్ ఫీజులు పోతున్నాయని చెప్పారు. దీంతో లైను పరిశీలించి లైన్ లో ఉన్న చెట్టు కొమ్మలు గాలికి తగలడం వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడినట్టు గుర్తించారు. వెంటనే చెట్టు కొమ్మలను తొలిగించి సమస్యను పరిస్కరించారు.

## మన పంచాయతీ! మన సాధికారత!!



ఎలమంచిలి, ఆగస్టు, 23, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలంలో కొత్తూరు దెబ్బపాలెం గ్రామంలోమన పంచాయతీ! మన సాధికారత!! గ్రామ సభ ఊరు బాగు కోసం ప్రతి ఒక్కరు పాల్గొనండి....గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుంద్రపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న పంచాయతీలను బలోపేతం చేసి గ్రామ అభివృద్ధి తోడ్పాటు కొరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని, గ్రామ సభలలో ప్రజల నుండి వినుతల సేకరించి మరి మనం కూడా వారికి లబ్ది చేకూర్చే విధంగా కృషి చేయాలని కోరారు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి ముఖ్యమంత్రివర్యులు కృషి చేస్తున్నారని, గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిందని, చంద్రబాబునాయుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారని, ఓప్రజలందరికీ సుపరిపాలన అందించడమే మన ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సిబ్బంది అధికారులు సచివాలయం అంగనవాడి గ్రామ ప్రజలు, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొయ్యూరులో వాటర్ షెడ్ డిప్యూటీ కమిషనర్ పర్యటన

కొయ్యూరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త



వాటర్ షెడ్ డిప్యూటీ కమిషనర్ మరియు పిఆర్ అండ్ ఆర్డి ఆర్.శశిధర్ రెడ్డి శుక్రవారం మండలంలో పర్యటించారు. ఇందులో భాగంగా మండలంలోని కొయ్యూరు కొయ్యూరు గ్రామంలో ఆయిల్ పామ్ రైతు, మరియు జీడి మామిడి రైతు పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి లోకేష్, ప్లాంటేషన్ మేనేజర్ కేజియా, ఏపీఓ బి. శ్రీనివాసరావు రాజు, జెయి వీర్రాజు, వాటర్ షెడ్ పిఓ శంకర్రావు, టెక్నికల్ అసిస్టెంట్లు ధర్మారావు, సుబ్బారావు, ఉమా మహేశ్వరి, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.


## ఎస్.ఆర్. డిజి పాఠశాలలో మొట్టమొదటి జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు

గాజువాక, ఆగస్టు, 23, ప్రభాతవార్త



చంద్రయాన్-3 అంతరిక్ష ప్రయోగం విజయవంతం కావడంతో ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆగష్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించడంతో శుక్రవారం జింక్ వద్ద నున్న ఎస్.ఆర్. డిజి పాఠశాలలో వివిధ అంతరిక్ష సంబందిత కార్యక్రమాలు నిర్వహించారు. వ్యాసరచన, క్విజ్, చిత్ర లేఖనం, అంతరిక్ష ప్రయోగ నమూనాలను తయారు చేసి వాటిని విద్యార్థులు శాస్త్ర వేత్తలా తయారయ్యి ప్రదర్శించారు. చంద్రయాన్-1 నుండి చంద్రయాన్-3 వరకు శాస్త్ర వేత్తల కృషిని, అంతరిక్ష విజయాలను విద్యార్థులు విపులంగా వివరించారు . పాఠశాల ప్రాంగణం అంతా వివిధ చిత్ర లేఖనంతో కూడిన సమాచారాన్ని ప్రదర్శించారు . కేంద్ర ప్రభుత్వం విద్యా శాఖ ద్వారా ఇస్రో అంతరిక్ష పరిశోధనా సంస్థ ద్వారా ఆన్లైన్ లో నిర్వహించిన వివిధ పోటీలలో పాల్గొని విద్యార్థులు ప్రసంసా పత్రాలను పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డి.జి. ఎమ్. మోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ అశ్విని, ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొ న్నారు.

## శ్రీఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేతా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం



పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త

మూడవ శ్రావణ శుక్రవారం సందర్భంగా పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి వారి సమేతా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం , సామూహిక సహస్ర కుమార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. మహిళా భక్తులు అత్యధికంగా హాజరై ఏక పూజలు అర్చనలు కుంకుమార్చనలు రాజరాజేశ్వరి అమ్మవారి కి, వరలక్ష్మి అమ్మవారికి, వెంకటేశ్వర స్వామి వారికి విశేషంగా జరిగాయి. ఈ కార్యక్రమము ఆధ్యాత్మిక సేవా బృందము పాడేరు వారి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం పంతులు, ఆలయ తర్వాత డబ్బులు నాయుడు రమాదేవి దంపతులు, కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం వైదేహి దంపతులు , సిద్ధ నాతి కొండలారావు ,ఉపాధ్యక్షులు కొట్టగుల్లి రామారావు భాగ్యలక్ష్మి దంపతులు, వి.రాజబాబు గాయత్రీ దేవి దంపతులు, ప్రభాకర్ కాత్యాయని , శ్రీనాథ్ శ్రీను, వెంటనే పడాల్ పాల్గొన్నారు.

## దుర్గాభవానీ పీఠాన్ని దర్శించుకున్న సీఐ



నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక దుర్గా భవానీ పీఠాన్ని శుక్రవారం నక్కపల్లి సీఐ కె.కుమార స్వామి దర్శించుకున్నారు. ఆయనకు గురుభవానీ దవరసింగి రాంబాబు స్వాగతం పలికారు. అనంతరం పీఠంలో వున్న అమ్మవారికి సీఐ కుమారస్వామి పూజలు చేశారు. ఆయన గోత్రనామాలతో గురుభవానీ రాంబాబు పూజలు చేశారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటంతో సీఐను రాంబాబు ఘనంగా సత్కరించారు.

## ఏటికొప్పాక గ్రామంలో గ్రామసభ




**ఎలమంచిలి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో గ్రామ సర్పంచ్ భజంత్రీల లక్ష్మి అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలందరికీ సుపరిపాలన అందించడమే మన ప్రభుత్వం లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో అప్పలనాయుడు, జేఈ సోమ శేఖర్,వెటర్నరీ డాక్టర్ దేవరాజు, పంచాయితీ కార్యదర్శి ప్రసాద్, ఉప సర్పంచ్ కర్రి సింహాచలం , జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాంద్రకోట చిరంజీవి, జనసేన మండల అధ్యక్షుడు అన్నం బాబ్జి, యూనిట్ ఇంచార్జ్ వూడి రామకృష్ణ, దారా పోలయ్య, దేవరపు మోహనరావు తదితరులు పాల్గొన్నారు

## ప్రతి సమస్య ముఖ్యం.. అత్యవసరానికి ప్రాధాన్యం..!

### రేవళ్ళ గ్రామసభలో ఎంపీపీ బడుగు రమేష్



**కొయ్యూరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

గ్రామ సభల ద్వారా ప్రజల నుండి వచ్చిన ప్రతి సమస్య పరిష్కరించడం ముఖ్యమేనని, అయితే అత్యవసర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతిస్తామని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. శుక్రవారం ఎంపీడీవో మేరీ రోజ్, ఈఓపిఆర్డి ప్రసాద్, మండల ప్రత్యేక అధికారిణి, ఐసిడిఎస్ సిడిపిఓ విజయ కుమారి నేతృత్వంలో మండలంలోని రాజేంద్రపాలెం, కొయ్యూరు, చీడిపాలెం, మర్రివాడ, బూదరాళ్ల, ఎం. భీమవరం, యూ. చీడిపాలెం, కంటారం బాలారం, శరభన్న పాలెం, కొమ్మిక, రేవళ్లు, డౌనూరు, చిట్టింపాడు తదితర 33 గ్రామ పంచాయతీల పరిధిలో ఆయా పంచాయతీల సర్పంచులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఇందులో భాగంగా రేవళ్లలో జరిగిన గ్రామసభలో ఎంపీపీ బడుగు రమేష్ పాల్గొని గ్రామ సభల యొక్క ముఖ్య ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు.

## గ్రామ స్వరాజ్య సాధనే కూటమి లక్ష్యం



**అనకాపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

గ్రామ స్వరాజ్య సాధనే కూటమి ప్రభుత్వం లక్ష్యమని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీష్ అన్నారు. మండలంలోని గొలగాం గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామసభ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణ గ్రామపంచాయతీ పేరుతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 23 జిల్లాల్లో 13326 పంచాయతీలలో శుక్రవారం ఒకే రోజు 4,500 కోట్లతో 87 రకాల పనులు చేపట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో గ్రామ సుపరిపాలన ధ్యేయంగా పాలన సాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సలపురెడ్డి నాగ నరసింహారావు, ఉప సర్పంచ్ బిజెపి నాయకులు ఎంపీటీసీ నారి పిన్ని చంద్రశేఖర్, తలారి కాశీనాయుడు, మింది రాము తలారి నూకరాజు, జనసేన నాయకులు గొర్లి ప్రసాదు, బిజెపి నాయకులు మారిశెట్టి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## అయినాడ గ్రామంలో గ్రామ సభ



**భీమునిపట్నం ఆగస్టు, 23, ప్రభాతవార్త**

పద్మనాభం మండలం అయినాడ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ మామిడి శివ అధ్యక్షతన గ్రామ సభ జరిగినది ఈ గ్రామ సభలో పద్మనాభ మండల జనసేన పార్టీ అధ్యక్షులు కురిమిన రామస్వామి నాయుడు మాట్లాడుతూ గ్రామ సభలో వచ్చిన ప్రజల విన్నపాలపై అందరి సమన్వయంతో తీర్మానం చేసి గ్రామాభివృద్ధికి పాటుపడతామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో అయినాడ గ్రామ సర్పంచ్ మామిడి శివ ఎంపీటీసీ కోరాడ రమేష్ మాజీ ఎంపీపీ కె లీలావతి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కె అనిల్ గ్రామ సచివాలయం సెక్రటరీ పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



## ఉపాధి పనులపై దిశ నిర్దేశం

**దేవీపట్నం, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజుజిల్లాదేవీపట్నంమండ లంచిన్న రమణయ్యపేటపంచాయతీ మహాత్మా గాంధీజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామసభలో నిర్వహించడంజరిగినది సర్పంచ్ మడకందుర్గ ఆధ్వర్యంలో పంచాయతీ ప్రజలకు ఉపాధి పనులపై దిశ నిర్దేశం చేశామని ఈకార్యక్రమాని. ఎంపీడీవో రత్నకుమారి ఎంపీటీ సీసోదికుమారి ఉప సర్పంచ్ బుడ్డిగా శ్రీనివాస్ కూటమి నాయకులు మట్ట మెహర్ బాబా గౌడ్ కొమరం దొరబాబు పంచాయతీ కార్యదర్శి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడిసిపి(అడ్మిన్)గా బాధ్యతలు స్వీకరించిన రాజ్ కమల్

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 23, ప్రభాతవార్త**



విశాఖ నగర ఏడిసిపి(అడ్మిన్)గా డా. వి.బి.రాజ్ కమల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు 2012 గ్రూప్ -1 బ్యాచ్ కు చెందిన రాజ్ కమల్ అన్నమయ్య జిల్లాలో అడిషనల్ ఎస్.పి(అడ్మిన్) గా బాధ్యతలను నిర్వర్తించి, నగరానికి ఏడిసిపి(అడ్మిన్)గా బదిలీ పై వచ్చారు. గతంలో నగరంలో 2021,22 సంవత్సరములలో ఏ.సి.పి సౌత్ గా సమర్థవంతంగా విధులు నిర్వర్తించడంతో పాటుగా పలు ముఖ్య బందోబస్తులు నగరానికి విచ్చేసి విధులు నిర్వర్తించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు గాజువాక పోలీసు వారికి ఆహ్వానం



**గాజువాక, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విశాఖపట్నం కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గాజువాక విశ్వేశ్వరరావు నగర్ వద్ద ఈ నెల 26 వ తేది నుండి 27 వరకు రెండు రోజులు జరిగే వేడుకలకు గాజువాక సిఐ, సిబ్బందిని హాజరు కావాలని ఆహ్వానించారు. ఊరేగింపు ఆగస్టు 27 వతేదీ మధ్యాహ్నం 2 గంటలకు మొదలవుతుందని అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. ఆహ్వానం పలికిన వారిలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సమితి-ఇందూ జ్ఞాన వేదిక - విశాఖపట్నం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు శ్రీనివాస్ రమణ, రాజారావు, గణేష్, దేవి, మంగ, పద్మ, నాగమణి , శ్రేయ, లక్ష్మి, మహాలక్ష్మి, లక్ష్మి తదితరులు ఉన్నారు.

## గంభీరం రిజర్వాయర్ వద్ద రక్షణ చర్యలు చేపట్టాలి

**ఆనందపురం, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

గంభీరం రిజర్వాయర్ వద్ద ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా రక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ వైస్ ఎంపీపీ బొట్టా ధనలక్ష్మి కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు వినతి పత్రం సమర్పించారు. గంభీరం రిజర్వాయర్ లో పడి ఇటీవల ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన విషయాన్ని వారి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఇక్కడ ప్రమాదాలు జరుగకుండా అధ్యయనం చేస్తున్నామని త్వరలో రక్షణ చర్యలు చేపడతామని చెప్పినట్టు వైస్ ఎంపీపీ బొట్టా ధనలక్ష్మి తెలిపారు.

## సీఐ కుమారస్వామిని సత్కరించిన కొప్పిశెట్టి

**నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**



నక్కపల్లి సర్కిల్ పోలీస్ స్టేషన్ కు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ కె. కుమారస్వామిని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మర్యాదపూర్వకంగా శుక్రవారం రాత్రి కలిసి సత్కరించారు. సిఐ కుమారస్వామిని కలిసిన వారిలో మాజీ జడ్పిటిసి కురందాసు నూకరాజు ,మత్స్యకార నాయకుడు గోసల చిన్న తాతారావు, కర్ల శ్రీను, కక్కిరాల సురేష్ ,నడిగట్ల నరేష్ ,దేవవరపు లోవరాజు, చిన్న నూరకాసుల పెద్ద గోవిందు తదితరులు ఉన్నారు.

## రాజమా విత్తనాలను
## సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీపీ బాకా ఈశ్వరి

**డుంబ్రిగుడ రూరల్ ఆగస్టు, 23, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రాజ్మా విత్తనాలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బాకా ఈశ్వరి అన్నారు. శుక్రవారం పోర్వా పంచాయతీలో ఎంపీపీ బాకా ఈశ్వరి, సర్పంచ్ సోయిల, వైసీపీ సీనియర్ నాయకులు సింహాచలం, అశోక్ కుమార్ వారి చేతుల మీదుగా రాజ్మా విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 90% సబ్సిడీపై అందిస్తున్న విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు నర్సింగరావు, రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సద్దు, అగ్రికల్చర్ అసిస్టెంట్ రాములమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వీఎంఆర్డియే కార్యాలయంలో ఘనంగా ఆంధ్ర కేసరి జయంతి వేడుకలు

**విశాఖపట్నం, ఆగస్టు, 23, ప్రభాతవార్త**



ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను వీఎంఆర్డియే సమావేశ మందిరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా మెట్రోపాలిటన్ కమీషనర్ కే.ఎస్.విశ్వనాథన్ టంగుటూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆ మహనీయుని జ్ఞాపకార్థం ఆయన పేరుపై మనం ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేసుకొన్నామన్నారు. అక్రమ లేఔట్ల నియంత్రణ విషయంలో కఠినముగా వ్యవహరించాలని సూచించారు. అనధికార మరియు సంబంధం లేని బయటి వ్యక్తులను సంస్థ లోనికి అనుమతించరాదని ముఖ్య ప్రణాళికా అధికారిని ఆదేశించారు. పరిపాలన సౌలభ్యం కొరకు త్వరలోనే అనకాపల్లి, విజయనగరం (చీపురుపల్లి), నర్సీపట్నంలలో జోనల్ ఆఫీసులను ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది నిర్లక్ష్య ధోరణిని వీడాలని, లేదంటే బదలీలు తప్పవన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ రవీంద్ర, ముఖ్య ప్రణాళికా అధికారి సంజయ్ రత్నకుమార్, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, ప్రధాన ఇంజనీర్ భవానీ శంకర్, ప్లానింగ్ అధికారులు, పరిపాలనాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గోడౌన్లు నిర్మాణానికి నాబార్డు రాయితీతో రుణాలు



**ఆనందపురం, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

రైతులు పండించిన పంటలను నిలువ చేసుకొని భద్ర పరుచుకోవడానికి నాబార్డు రాయితీ తో రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటామని నాబార్డు డీఎం సామంత్ చెప్పారు. మండలంలోని బోనిలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యసాయ శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్, విశాఖ ఉద్యాన వనశాఖ, ఫార్మర్ ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ , ఆంధ్ర యూనివర్సిటీ అల్యూమనేషనల్ సహకారంతో కార్యక్రమం నిరహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డిఎం సామంత్ మాట్లాడుతూ రైతులు పంకున్న పంటను భద్ర పర్చుకోడానికి గోడౌన్ నిర్మించడానికి నాబార్డ్ రాయితీ తో రుణం మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సంచాలకులు బి.విజయ్ ప్రసాద్, సమైఖ్యాంధ్ర చైర్మన్ ఆడారి కిషోర్, ఆనందపురం వ్యవసాయ అధికారి సి.హెచ్.సంధ్య రత్న ప్రభ, మార్కెటింగ్ అధికారి ఏబికే వర ప్రసాద్, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో విద్యార్థి ఇండక్షన్ ప్రోగ్రాం

**అరకులోయ, ఆగస్టు, 23, ప్రభాతవార్త**




అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థి ఇండక్షన్ ప్రోగ్రాం జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రామకృష్ణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు వి.వి.జయ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళా సాధికారిత , మహిళలు అలవర్చుకోవాల్సిన నైతిక విలువలు అనే అంశంపై ఆమె విద్యార్థినీలతో చర్చించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసిస్తూ, అందరూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ధర్మారావు, ప్రణీత, డాక్టర్ బలరాం, డాక్టర్ సుభాన్ , దివ్య మౌనిక,, లక్ష్మి, బాలరాజు, శోభన్ , అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రశంసలు అందుకున్న ఏవో ఉమా ప్రసాద్, ఏపీఓ భాగ్యలక్ష్మి...



**నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

మండలంలోని ఉపమాక లో జరిగిన గ్రామసభలో వ్యవసాయ రంగం గ్రామీణ ఉపాధి పథకం లకు సంబంధించిన పూర్తిస్థాయిలో పరిశీలించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఏవో ఉమా ప్రసాద్ ,ఏపీవో భాగ్యలక్ష్మి లను అభినందించారు. జిల్లాలోని ఉపాధి హామీ పథకం విషయంలో మొదటి స్థానంలో తీసుకురావడం వ్యవసాయ రంగంలో రైతులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వారికి అందుబాటులో ఉంటూ టీం వర్క్ తో పనిచేయడం పట్ల ఏవో ఉమా ప్రసాదులను అభినందించారు. ముందుగా గ్రామ సభకు వచ్చిన ఆమె ఉమా ప్రసాద్ ఉద్యానవన శాఖ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సేంద్రియ ఎరువుల తో తయారుచేసిన కూరగాయల స్టాల్స్ ను పరిశీలించిన ఆ పంటలకు రైతులను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తున్న ఉద్యానవదశాఖ సిబ్బందిని అభినందించారు. దీనిపై అన్ని గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ప్రాంతంలో పండుతున్న కూరగాయల వివరాలను ఏవో ఉమా ప్రసాద్ మంత్రి అనితమ్మకు వివరించారు.

## దేశభక్తుడు టంగుటూరి

**విశాఖ క్రైమ్, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

దేశ స్వాతంత్ర్యం కోసం సమస్తమూ త్యాగం చేసిన దేశభక్తుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని విశాఖ నగర సీపీ శంఖబ్రత బాగ్చి అన్నారు.శుక్రవారం టంగుటూరి ప్రకాశం పంతులు 153వ జయంతిని పురస్కరించుకుని నగర పోలీస్ కమిషనర్ కార్యాలయం ఆవరణలో టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి ఆయన పుష్పమాల వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా టంగుటూరి ప్రకాశం పంతులుని స్మరించుకున్నారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో టంగుటూరి ప్రకాశం పంతులు తెలుగువారి ఆత్మస్థైర్యానికి నిలువుటద్దంలా నిలిచిన నాయకుడు అని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం పదవిలో ఉన్నా లేకున్నా ప్రజాసంక్షేమమే ఊపిరిగా బతికిన అసలైన ప్రజా నాయకుడనీ అన్నారు... ఉమ్మడి ఆంధ్ర తొలి ముఖ్యమంత్రిగా ఆ రోజుల్లోనే 14 నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించిన రైతు బాంధవుడు అయిన ప్రకాశం పంతులు రాష్ట్రానికి, దేశానికి అందించిన సేవలు చిరస్మరణయం అని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపీ అధ్యక్షతన నగర పోలీసు ఉన్నతాధికారులు, కమిషనరేట్ సిబ్బంది, ఆర్మడ్ రిజర్వు అధికారులు , సిబ్బంది పాల్గొని ఆంధ్రకేసరి, ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులుకి నివాళులు అర్పించారు.

## స్కూల్ చైర్మన్‌లను సత్కరించిన మంత్రి, ఎంపీ సీఎం రమేష్‌లు

**నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**



ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గ్రామసభల్లో భాగంగా మండలంలోని ఉపమాక గ్రామానికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ చేతుల మీదుగా మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, కొప్పిశెట్టి కొండబాబు, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, ఆయా గ్రామాల టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఎన్నికైన స్కూల్ చైర్మన్ లను ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో ఉపమాక నక్కపల్లి గ్రామాలకు చెందిన గొల్లపల్లి కనకారావు, సీరం నూకరాజు, పెద్దిరెడ్డి రమేష్ ,కుర్ర సత్యనారాయణ, కొర్ర దేవుళ్ళు తో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి జోగారావు రమణబాబు యాదవ్ పాము గణేష్ రావు, ఎలమంచిలి చంద్రరావు, జి. సత్తిబాబు లు తదితరులు ఉన్నారు.


## గంజాయి రహితంగా గిరిజన ప్రాంతం

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్,ఎస్పీ అమిత్ బర్దర్:

**పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

గంజాయి రహితంగా గిరిజన ప్రాంతాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. వ్యవసాయ శాఖ, అటవీ శాఖ కలెక్టరేట్ సమావేశ మందిరంలో పోలీస్, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖ గంజాయి సాగు నిర్మూలన, ప్రత్యామ్నాయ పంటలపై శుక్రవారం సమావేశం నిర్వహంచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ఆసుపత్రులలో డి ఎడిక్షన్పై వైద్యాధికారులకు తగిన శిక్షణ అందించి గంజాయి, మత్తు పదార్థాలు వినియోగించే వారికి కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ ఏజెన్సీలో గంజాయిని సమూలంగా నిర్మూలించడానికి పటిష్టమైన చర్యలు చేపట్టామన్నారు. వంద రోజుల కార్యచరణ ప్రణాళికలో 62 కేసులు నమోదు చేసామని చెప్పారు. 234 మంది నిందుతులపై చర్యలు చేపట్టామన్నారు. 4386 కేజీల గంజాయిని సీజ్ చేసామన్నారు. 64 ప్రాంతాలలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ సమావేశంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరిండెంట్ ఎస్. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.


## మంత్రి అనితమ్మ, ఎంపీ సీఎం రమేష్‌లను సత్కరించిన" గెడ్డం బుజ్జి"



**నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ లను ఉపమాక గ్రామానికి వచ్చిన సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు గడ్డం బుజ్జి ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు జనసేన పార్టీ నాయకులు తోట అప్పారావు, కోసూరు నాని బాబు, పాము గణేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మృతి చెందిన విద్యార్థుల కుటుంబీకులకు రూ.30 లక్షల
## జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ అందజేత



**పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

ఈ నెల 17వ తేదీన అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలోని ఒక ఆనాద ఆశ్రమంలో విద్యార్థులు తీసుకున్న ఆహారం ఫుడ్ పోయిజినింగ్ జరిగి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.పది లక్షలు చొప్పున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎక్స్-గ్రేషియో గా ప్రకటించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల కుటుంబీకులకు రూ.పది లక్షలు చొప్పున, రూ.30 లక్షల చెక్కులను కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు.

## అందరి భాగస్వామ్యంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

### గ్రామసభలో సర్పంచ్ పెట్టెలి దాసు బాబు



**అరకులోయ, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

ప్రజలందరి సహకారంతోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి సాధ్యమవుతుందని మండలం లోని పెదలబుడు మేజర్ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం పెదలబుడు పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు అధ్యక్షతన స్థానిక టిటిడి కళ్యాణ మండపం లో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసుబాబు మాట్లాడుతూ పెదలబుడు గ్రామానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఉందని, దాన్ని కాపాడుకునేందుకు ప్రజలంతా సహకరించాలన్నారు. పని కోరిన ప్రతి ఒక్కరికి 15 రోజుల్లో జాబ్ కార్డులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, పంచాయతీరాజ్ డిఇ రామం, జడ్పిటిసి శెట్టి రోషిణి, ఎంపీటీసీలు దురియా ఆనంద్, శత్రుఘ్ను, భీమరాజు , వార్డు మెంబర్లు ఉప సర్పంచ్ చందు నిర్మల, ఎల్ బి కిరణ్, వంతల భగత్ రామ్, కిముడు త్రినాథ్, కిల్లో నాగరాజు, ఆర్కే సహదేవ్, లక్ష్మణ్, సోమరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెడు వ్యసనాలతో భవిష్యత్తు నాశనం - సమాజానికి హానికరం




**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**

**పాడేరు, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి పోయి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, తద్వారా సమాజానికి హాని కలిగించవద్దని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ హిత బోధ చేసారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి సైబర్ నేరాలకు వ్యతిరేకంగా ఒక ర్యాలీని ప్రారంబించి స్థానిక అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీలో పాల్గొన్నారు. గంజాయికి వ్యతిరేకంగా మరొక ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ్, ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ ప్రారంభించి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అదేవిధంగా ట్రాఫిక్ నిభంధనలపై ఎస్పీ మరొక ర్యాలీని శతకం పట్టు వద్ద ప్రారంభించి ర్యాలీలో పాల్గొని అంబేద్కర్ కూడలికి చేరుకున్నారు. ఈ మూడు ర్యాలీలలో పాల్గొన్న విద్యార్థులు, ఆటో, ట్రక్ డ్రైవర్లు, షాపుల యజమానులను ఉద్దేశించి కలెక్టర్, జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు పెరిగిన నేపథ్యంలో ఎటువంటి లింకులు ఓపెన్ చేయవద్దని, అనుమానం ఉంటె 1930 నంబరుకు కాల్ చేయాలని సూచించారు. అనంతరం ర్యాలీలలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాలలో సంయుక్త కలెక్టర్ డా. ఎం.జె అభిషేక్, ఎస్పీ అమిత్ బర్ధర్, ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, ఎఎస్పి ధీరజ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చిట్టబ్బాయి, ఎన్ఎస్ఎస్ కో- ఆర్డినేటర్ గౌరీ శంకర్, లెక్చరర్ నాయుడు, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాష, డ్వామ పిడి శివయ్య, సిఐ నవీన్ కుమార్ పాల్గొన్నారు.

## టంగుటూరికి ఘన నివాళి


**అనకాపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మహా నాయకుడు ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయనకు జిల్లా అదనపు ఎస్పీ ఎం. దేవ ప్రసాద్ ఘన నివాళులు అర్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు కె.లక్ష్మణమూర్తి, ఎస్.లక్ష్మణమూర్తి, ఆర్.వి.వి. ఎస్.ఎస్.సిహెచ్.చంద్రశేఖర్, ఏ.ఓ బి.శారద, ఎస్సై బి.అంజిబాబు మరియు కార్యాలయ సిబ్బంది చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## బాధ్యతతో వ్యవస్థలను పటిష్టపరిస్తేనే విధ్వంసకర పారిశ్రామిక ప్రమాదాలు అదుపు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

**మాధవధార, ఆగస్టు, 23, ప్రభాతవార్త**



పారిశ్రామిక ప్రాంతాలలో జరుగుతున్న వరుస ప్రమాదాలలో మృతుల సంఖ్య పెరగకుండా గాయపడిన వారికీ తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా,పారిశ్రామిక వాడలన్నింటిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మించాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు డిమాండ్ చేసారు.అచ్చుతాపురంలో జరిగిన ప్రమాద సంఘటన చాలా తీవ్రమైనదని కావున వెంటనే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే శాశ్వత చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఐఐటి ఖరగ్ పూర్ అధ్యాయనం ప్రకారం కార్మికులు భద్రతకు మరింతగా నిధులు కేటాయించాలి.కర్మాగారాలను సురక్షితంగా మార్చేందుకు సమీక్రుత కార్యాచరణ ప్రభుత్వం వెంటనే రూపొందించాలి అని ప్రమాణాల అమలుకు బాధ్యత వహించే వ్యవస్థలను పటిష్టపరిస్తేనే విధ్వంసకర పారిశ్రామిక ప్రమాదాలు అదుపులోకి వస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు తెలిపారు.

## వినతులు వెల్లుమ ప్రత్యేక సదరం
## శిబిరం ఏర్పాటు చేస్తా: హోంమంత్రి “అనిత”



**నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మంగా జరుగుతున్న పంచాయతీ గ్రామ సభలో భాగంగా మొట్టమొదటిసారిగా మంత్రిగా బాధ్యతలు చేపట్టి మండలంలోని ఉపమాక గ్రామానికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు మా బిడ్డ వచ్చిందంటూ పెద్ద ఎత్తున మహిళలు పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పెద్ద ఎత్తున వికలాంగులు సదరం ధ్రువపత్రాలు లేక పెన్షన్ పొందలేకపోతున్నామని జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్ మంత్రి వివరించారు. మరి కొంతమంది రెవెన్యూ పోలీస్ పరమైన సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. టిడిపి నాయకులు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గ్రామాలకు సంబంధించిన సమస్యలపై వినతులు అందజేశారు వినతులు స్వీకరించిన రాష్ట్ర హోం మంత్రి అనితమ్మ మీ బిడ్డగా మీ ముందుకు బాధ్యతలు చేపట్టిన తర్వాత వచ్చానని, భవిష్యత్తులో అన్ని గ్రామాల్లో పర్యటించి అందర్నీ కలుసుకుంటారని, ఏ ఒక్కరికి కష్టం కలగకుండా చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఆమెతోపాటు సభలో ఉన్న అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ దృష్టికి మండల బిజెపి అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పోలినాటి నానాజీలు కలసి పలు సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. మండలానికి ఉపమాక గ్రామానికి సంబంధించిన మరి సమస్యలు వారి ఇరువురు దృష్టికి టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి, కొండబాబులు తీసుకువెళ్లారు మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్, టిడిపి జిల్లా నాయకులు కురందాసు నూకరాజు ,గింజల లక్ష్మణరావు, దేవర సత్యనారాయణ, మెరుగు నాగేశ్వరరావు, గోసల చిన్న తాతారావు, వైబోయిన వెంకటరమణ, తోలేటి శ్రీను తదితరులు ఉన్నారు.

## మంత్రి అనిత, సీఎం రమేష్‌లకు ఘన సత్కారం..

**నక్కపల్లి, ఆగస్టు, 23, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మంగా జరుగుతున్న గ్రామ సభలో భాగంగా మండలంలోని ఉపమాక గ్రామంలో సర్పంచ్ వీరబాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో హాజరైన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితమ్మ సీఎం రమేష్ లను ఘనంగా సత్కరించారు మంత్రిగా, సీఎం రమేష్ ఎంపీగా బాధ్యతలు చేపట్టిన అనితమ్మ, సీఎం రమేష్ లను మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి కొండబాబు నాయకత్వంలో కొప్పిశెట్టి బుజ్జి ,జగదీష్, తోలేటి శ్రీను ,పాము గణేశ్వరరావు, జి. సత్తిబాబు, కొప్పిశెట్టి వాసు, ఎలమంచిలి జోగారావు ,రమణ బాబు యాదవ్ ,తదితరులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

## పరవాడ ఫార్మా లో ప్రమాదం

**గాజువాక, ఆగస్టు, 23, ప్రభాతవార్త**

నిన్నటి అచ్యుతాపురం ఏసెన్షియో ఫార్మా లో జరిగిన ఘోర ప్రమాదం మరువకముందే పరవాడ జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో మరో ప్రమాదం శుక్రవారం చోటు చేసుకుంది. రియాక్టర్ పేలిన ఈ సంఘటనలో జార?ండ్ కి చెందిన ముగ్గురు, విజయనగరం జిల్లాకు చెందిన మరొక కెమిస్ట్ తీవ్ర గాయాలు పాలయ్యారు. గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత సెనర్జీన్ యాక్టివ్ ఇంగ్రిడియంట్స్ యూనిట్ 3 ఫార్మా కంపెనీలో సిక్స్ కేఎల్ సామర్థ్యం కలిగిన రియాక్టర్ లో కొత్త బ్యాచ్ చార్జ్ చేస్తుండగా మ్యాన్ హోల్ నుంచి స్థిర విద్యుత్ పుట్టి ప్రమాదం సంభవించింది. రియాక్టర్ పేలి మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో జార?ండ్ రాష్ట్రానికి చెందిన రొయా ఆర్జీ, లాల్ సింగ్, ఆయుఖాన్ ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులు తీవ్ర గాయాల పాలయ్యారు. అలాగే విజయనగరం జిల్లాకు చెందిన సూర్యనారాయణ అనే కెమిస్ట్ గాయాల పాలయ్యాడు. గాయపడిన వారిని విశాఖ ప్రైవేట్ ఆసుపత్రికి వైద్య చికిత్స కోసం తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్టుచెబుతున్నారు. ఫార్మా పరిశ్రమల్లో వరుస ప్రమాదాలు కార్మికులను, తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రమాద స్థలికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణ, ఎస్పీ దీపికా పాటిల్, ఎమ్మెల్యే పంచికర్ల రమేష్ బాబులు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేందుకు సెనర్జిన్ కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు. అనంతరం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ మీడియాతో మాట్లాడారు. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు త్వరలోనే సేఫ్టీ ఆడిట్ నిర్వహణతో పాటు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కాగా, ఫార్మా ప్రమాదంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులను తక్షణ చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. రాష్ట్ర హోం మంత్రి, ఇతర ఉన్నతాధికారులు తక్షణమే సంఘటనా స్థలికి చేరుకొని అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## మన్యంలో వైద్యశాఖ పనితీరు సంతృప్తికరం



పార్వతీపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త :

జిల్లాలో వైద్యులు పట్టణ ప్రాంతాలకంటే మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అభినందించారు. శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ జిల్లా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలను తనిఖీ చేశారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగం, సెప్టిటివ్ వార్డు, జనరల్ వార్డు సికిల్‌సెల్ ఎనిమియా తదితర విభాగాలను సందర్శించారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఓపి, ప్రసవాలు జ్వరాలు కేసుల వివరాలను వైద్యులు వివరించారు. అనంతరం సమీక్షా సమావేశం నిర్వహించారు. సికిల్‌సెల్ ఎనిమియా కార్డులను అందజేశారు. వైద్యాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆసుపత్రులకు కావాల్సిన సదుపాయాలు, ఇబ్బందులను పై వైద్యాధికారులు మంత్రికి తెలియజేశారు. మంత్రి మాట్లాడుతూ తక్కువ వనరులతో స్థాయికి మించి సేవలు అందిస్తున్న వైద్యులను అభినందించారు. ప్రజలలో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకం కలిగించాలన్నారు. గిరిజనులను, ఆదివాసీలను కుటుంబ సభ్యులుగా బావించి సేవలందించాలన్నారు. మహాప్రస్థానం వాహనాలను సమకూర్చనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, నిమ్మక జయకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## 11 దాటితే చర్యలు తప్పవు : సిఐ



చీపురుపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :

రాత్రి 11 గంటలు దాటిన తరువాత ఎటువంటి కారణాలు లేకుండా రోడ్లపైన తిరగాడితే ఆటువంటి వారిపైన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి సిఐ శంకరరావు అన్నారు. శుక్రవారం సిఐ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చీపురుపల్లి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాలు నియంత్రణకు కృషి జరుపుతామన్నారు. ప్రత్యేకించి రాత్రి గస్తీలను ముమ్మరం చేసి నేరాలు అదుపునకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే హెల్మెట్ లేని ప్రయాణాలు, ట్రిపుల్ డ్రైవింగ్, బహిరంగ మద్యం, జూదం, అసాంఘిక కార్యక్రమాల పట్ల దృష్టి సారిస్తామన్నారు. అప్పన్నవలస ప్రాంతంలో తాజాగా జరిగిన దొంగతనం పైన ప్రత్యేక బృందాలతో దర్యాప్తు నిర్వహిస్తున్నామన్నారు. గుర్తు తెలియని అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరించినట్లయితే పోలీసులు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## స్థానిక సంస్థల బలోపేతానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే



రామభద్రపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త :

మహాత్మగాంధీ ఉపాధిహామీ పథకం నిధులు దారి మళ్లకుండా గ్రామ ప్రజలకు ఉపాధితో పాటు గ్రామాలు అభివృద్ధి చేయడం గ్రామ ప్రథమ పౌరుడైన సర్పంచ్‌కు ప్రాధాన్యతనిస్తూ స్థానిక సంస్థల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.ఎస్.కె.రంగారావు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక మండల పరిధిలో కోటశిర్లాం గ్రామంలో జరిగిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల నాయకత్వంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తూ స్థానిక సంస్థల బలోపేతానికి పని చేస్తుందన్నారు. కూటమి కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధికి కృషి సర్పంచ్‌కు ప్రాధాన్యతనిస్తూ నిధులు విడుదల చేయడం చాలా గొప్పతనమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కె.రమామణి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి విజయలక్ష్మి, ఇరిగేషన్ ఏఈ హరి, ఎంపిటిసి బోను వెంకన్నదొర, పంచాయతీ కార్యదర్శి పొట్టా బంగార్రాజు, ఉప సర్పంచ్ బెవర సత్యం, స్థానిక టీడీపీ నాయకులు తాడ్డి శ్రీనివాసరావు, తాడ్డి అప్పలనాయుడు, వైకాపా నాయకుడు రౌతు తవుడు, బాపూజీ యువజన సంఘం కార్యదర్శి బెవర సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం : సీనియర్ సివిల్ జడ్జి



బొబ్బిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త :

లోక్‌అధాలత్‌తో సత్వర న్యాయం జరుగుతుందని పార్వతీపురం జిల్లా రెండవ అదనపు జడ్జి ఎస్.దామోదరరావు ఆద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో వచ్చే నెల 14న సత్వర న్యాయం కోసం లోక్‌అధాలత్ నిర్వహించను న్నామని అయన తెలియజేసారు. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు జరుగున్న ఈజాతీయ లోక్‌అధాత్‌కు సివిల్, రాజీకాబద్దక్రిమినల్ కేసులు పరిస్కారం చేస్తామన్నారు. శుక్రవారం కోర్టు ప్రాంగణంలో మాట్లాడుతూ మీమీ సంబందిత క్లయింట్లుతో సమీక్షచేసి న్యాయస్థానంకు రప్పించాలని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ డిఎస్పీ శ్రీనివాసరావు, సిఐలు సతీస్‌కుమార్, నారాయణరావు, ఎస్బి సిఐ బి.వెంకటమురళీధర్, ఎస్సైలు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన వసతి గృహం విద్యార్థి



చీపురుపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త :

చీపురుపల్లి పట్టణ శివారులోని కొండ ప్రాంతం వద్ద ప్రభుత్వం నిర్వహిస్తున్న సమీకృత వసతి గృహం లో పదోతరగతి చదువుతున్న వెంపడాపు పురుషోత్తం అనే విద్యార్థి శుక్రవారం తెల్లవారుజామున పాము కాటుకు గురయ్యాడు. ఈ మేరకు హాస్టల్ వార్డె సత్యనారాయణ సిబ్బంది హుటాహుటీన చీపురుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్సలు అందజేశారు. అదేవిధంగా మెరకముడిదాం మండలం రామావలస చెందిన విద్యార్థి తల్లిదండ్రులు కూడా సమాచారం అందజేశారు. వైద్యులు చికిత్స అనంతరం ప్రాణపాయ స్థితి లేదంటూ వైద్యులు నిర్థారించడంతో హాస్టల్ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## రామతీర్థం అభివృద్ధికి కృషి చేస్తా : ఎంపీ కలిశెట్టి



నెల్లిమర్ల, ఆగస్టు 23 ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం రామ స్వామివారి దేవస్థానం అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. శ్రావణ మాస మూడోశుక్రవారం ప్రత్యేక దినాన్ని పురస్కరించుకుని ఆయన శుక్రవారం సతీసమేతంగా రామ తీర్థం దేవస్థానాన్ని సందర్శించారు. సీత రామచంద్రస్వామిలను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలను అర్చనలు నిర్వహించారు. అనంతరం మహాలక్ష్మి అమ్మవారి కుంకుమార్చన కార్యక్రమంలో దంపతులిద్దరూ పాల్గొన్నారు. పూజలు అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రామతీర్థం దేవస్థానానికి వందల సంవత్సరాల చరిత్ర ఉందని, ఆ దేవస్థానాన్ని అభివృద్ది చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేవస్థానం అభివృద్ధి చేయాల్సిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని నిధులు సమీకరణకు కృషి చేస్తానని ఆయన వివరించారు. అంతకముందు దేవస్థానం అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పల నాయుడు, పార్టీ నాయకులు అవును అప్పడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లదే చెక్ పవర్ : మంత్రి గుమ్మడి సంధ్యారాణి



సాలూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :

గతంలో వైసిపి ప్రభుత్వ సర్పంచ్‌లను కేవలం ఉత్సవ విగ్రహాలుగా చూపిందని నిజం చెప్పాలంటే పంచాయతీల్లో చెక్‌పవర్ సర్పంచ్‌లదేనని మహిళ శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంద్యారాణి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం కూర్మరాజుపేట గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి పాల్గొన్నారు. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13 వేల 326 పంచాయతీల్లో గ్రామ సభలో సిఎం చంద్రబాబు ఆదేశాలతో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా సంపద సృష్టించి అభివృద్ది చేయడం సీఎం చంద్రబాబుకే సాధ్యమన్నారు. గ్రామ సభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం ద్వారా నాలుగు కోట్ల నిధులతో 87 రకాల పనులు ఆమోదం లభించడం అభివృద్ధి అంటే ఇదేనేమో అని ప్రజలు గుర్తించాలని ఆనందం వ్యక్తం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, ఎమ్మార్వో ఎస్.వి.రమణ, ఎంపిడివో గొల్లపల్లి పార్వతి, నిమ్మాది చిట్టి, ఆముదాల పరమేష్ పాల్గొన్నారు.

## సీఎం ఆశయ సాధనకు మనందరి కృషి అవసరం



బొబ్బిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త :

సిఎం చంద్రబాబునాయుడు గ్రామస్వారాజ్యం కోసం కలలు కంటున్నారు. ఆయన ఆశయ సాధనకు మనందరికృషి ఆవుసరమని జిల్లా జాయింట్ కలెక్టర్ సేతుమాదవన్ అన్నారు. శుక్రవారం మండలంలో పారాది గ్రామంలో గ్రామ మండల ప్రత్యేకాధికారి కె మధుసూధన్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపిడిఓ రవికుమార్ తాహశీల్దార్ శ్రీను తదిరులు పాల్గొన్నారు. గ్రామసభలతో సమస్యలు సత్వరమే పరిస్కాం జరుగుతుందని అన్నారు. ఉపాది పనులు ఎక్కవ గుర్తించి వాటిని సక్రమం నిర్వహించాలని అన్నారు. అన్ని గ్రామాలలో ఉపాధి హామీపనులు, ప్రజారోగ్యంపై దృష్టిపెట్టాలన్నారు. అధికార్లు గ్రామాలపై దృష్టిసారించి ప్రతీకార్యక్రమం పంచాయితీలలో సక్రమంగా జరిగేఅందుకు చర్యలు తీసుకొవాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్, ఎంపిటీసిలతో పాటు గ్రామ పెద్దలు అల్లాడ బాస్కరరావు పాల్గొన్నారు.

## ఫార్మా కంపెనీ మృతుని భార్యకి కోటి రూపాయలు పంపిణీ



గరివిడి, ఆగస్టు 23 ప్రభాతవార్త :

అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఎసైన్డియా ఫార్మ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన మహంతి నారాయణరావు భార్య స్వాతికి ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల పరిహారాన్ని శుక్రవారం చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంక ట్రావు అందజేశారు. మృతుడు నారాయణరావు స్వగ్రామమైన అర్తమూరులో స్వాతికి చెక్కుని పంపిణీ చేసి కుటుంబాన్ని ఓదారాచరు. ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. మృతి చెందిన వారిని తేలేమని అయితే పరిహారం మాత్రం ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పెద్దమొత్తంలో అందించా రని అందుకు కృతజ్ఞతలు తెలపాలన్నారు. ప్రభుత్వం, పార్టీ బాదిత కుటుంబాలకు అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తమ చిన్నారి బాబుని బాగా చదివించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు కె.త్రిమూర్తు రాజు, గరివిడి మండల టీడీపీ అధ్యక్షుడు సారిపాక సురేష్‌కుమార్, మాజీ సర్పంచ్ మహంతి రమణమూర్తి, జనసేన చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి విసినిగిరి శ్రీనివాసరావు తహశీల్దార్ చింత బంగార్రాజు పలువురు అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో సమస్యలపై వినతి



మక్కువ, ఆగస్టు 23 ప్రభాతవార్త :

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిర్వహించిన గ్రామసభలలో గ్రామాలకు సంబంధించిన పలు సమస్యలపైన 2024-25 సంవత్సరంలో చేయాల్సిన పనులపైన మండలంలోని నిర్వహించిన 21 పంచాయతీ గ్రామాలలో వినతులను గ్రామస్తులు అధికారులకు అందించారు. మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో జడ్పీటీసీ సభ్యుడు మావుడి శ్రీనివాసరావు పాల్గొన్నారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు మావుడి ప్రసాదరావు నాయుడు ఉపాధి హామీ సిబ్బందికి పంచాయతీ ఈవోకు బైరి సాగరం ఆక్రమణకు గురైందని ఉపాధి హామీ పథకంలో బైరి సాగరం గట్టును వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన వినతిని సిబ్బందికి అందజేస్తూ బీసీ కాలనీలో సిసి రోడ్డు, ప్రదాన మార్కెట్ ప్రదేశంలో దుకాణాలు రోడ్ల మీద కాకుండా ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా ఇక వరు పద్దతిలో పెడితే పంచాయతీకి కూడా ఆదాయం వచ్చే అవకాశం ఉందని వాహన దారులకు కూడా ఇబ్బందులు ఉండవని ఆయన తెలియజేశారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

## గిరిజన యూనివర్సిటీ కోసం స్థల పరిశీలన : మంత్రి



మెంటాడ, ఆగస్టు 23 ప్రభాతవార్త :

మండలంలోని కుంటినవలస సమీపాన శుక్రవారం గిరిజన విశ్వవిద్యాలయాన్ని నిర్మిస్తామని, అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగీకరించారని రాష్ట్ర గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. గిరిజన యూనివర్సిటీ కోసం సేకరించిన భూములను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి సొంత ఖర్చుల కోసం చేసిన కోట్ల రూపాయలను పల్లెల అభివృద్ధికి వినియోగిస్తే ఎంతో బాగుండేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రమీల గాంధీ, పంచాయతీ సర్పంచ్ పెద్దిరెడ్డి రమేష్, ఎంపిడిఒ త్రివిక్రమరావు, తహశీల్దార్ కోరాడ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రసాభసగా మేజర్ పంచాయతీ గ్రామ సభ



కురుపాం, ఆగస్టు 23 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అన్ని గ్రామ పంచాయతీల్లో సూచించిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకం గ్రామసభ కురుపాం మేజర్ పంచాయతీలో రసాబసగా మారింది. శుక్రవారం ఉదయం గ్రామ పంచాయతీ సర్పంచ్ గార్ల సుజాత, పంచాయతీ కార్యదర్శి బి.అనిత అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఫోటో లేదంటూ తెలుగుదేశంపార్టీ నాయకులు వైసిపి సర్పంచ్ సుజాత, ఎంపిపి శెట్టి పద్మావతిలను ప్రశ్నించారు. గ్రామ సభ అద్యక్షత బాధ్యత మాత్రమే కాదని మిగిలిన ఏర్పాట్లు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది చూసుకున్నారని తెలిపారు. అలాగే అరకు ఎంపి తనూజురాణి ఫోటో లేదు మేమరిపై ఆరోపణలు చేయాలని ఎందురు ప్రశ్న వేయడంతో ఓ మోస్తరుగా తోపులాట జరిగి టీడీపీ పార్టీకి నాయకుడు మినిటి బుక్‌ను చించేయడం జరిగింది. అప్పటికి వైసిపి సర్పంచ్ ఆధ్వర్యంలో గుర్తించిన అభివృద్ధి పనులు సభలో చదివి వినిపించారు. సభ మద్యాహ్నానికి వాయిదా వేయగా మద్యాహ్నం గ్రామ సభలో ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పటోలతో గ్రామ సభ నిర్వహించగా, వైసిపి ప్రజాప్రతినిధులు ఎంపి తనూజ రాణి ఫొటోలే కపోవడంతో సభకు గైర్హాజరయ్యారు. కొద్దిపేపటి తరువాత తెలుగుదేశంపార్టీ వార్డు మెంబర్‌లు చంటి, నాగరాజు అధ్యక్షతన రెండోసారి గ్రామ సభ నిర్వహించి పలు అభివృద్ధి పనులు ప్రతిపాదనలు చేశారు. రెండోసారి సభలో కూడా గ్రామ సభ ప్రత్యేక అధికారి వెలుగు ఎంపిఎం కిశోర్ కుమార్‌కు స్థానం కల్పించకపోవడంతో అచేతనంగా ఉండిపోయారు. ప్రజల ముందు ఇలా అధికార, ప్రతిపక్షాలు వాగ్వాదం చోటు చేసుకోవడం అంతా విస్మయానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శెట్టి పద్మావతి జడ్పీటీసీ సుజాత, ఉప సర్పంచ్ షేక్ ఆదిల్, జిల్లా కో అప్షన్ సభ్యుడు షేక్ నిషార్, మండల కోఅప్షన్ సభ్యుడు షేక్ జిలాని, ఎంపిటిసి సభ్యులు బంగారు నాయుడు, స్వామి తెలుగుదేశం నాయకులు కోలా రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 26న రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు నగరానికి రాక

విజయనగరం, ఆగస్టు23, ప్రభాత వార్త :

రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ సి.హెచ్.అయ్యన్న పాత్రుడు ఈనెల 26న విజయనగరం రానున్నారు. స్పీకర్ సోమవారం సాయంత్రం 5 గంటలకు నగరానికి చేరుకొని మాజీ ఎంపీ పి.వి.జి.రాజుపై పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు బయలుదేరి నర్సీపట్నం వెళ్లనున్నారు.

## చిలికి చిలికి గాలివానలా ప్రోటోకాల్ వివాదం



పాచిపెంట, ఆగస్టు 23 ప్రభాతవార్త :

ప్రోటోకాల్ వివాదం చిలికి చిలికి గాలివానలా మారింది. ఎటువంటి పదవిలేని వ్యక్తి డమ్మీ సర్పంచ్‌గా చలామణి కావడంతో ఉప సర్పంచ్ పల్లేడ వెంకటరమణ, పాచిపెంట ఎంపిటిసి 2 పి.ఉమామహేశ్వరరావులు పదవులు చేపడుతున్న మాకు ప్రోటోకాల్ పాటించకుండా పంచాయతీ కార్యదర్శితో కలిసి అవామనపరుచడం గ్రామ భలో ప్రజలు సాక్షిగా వివాదానికి దారి తీసింది. మండల కేంద్రమైన పాచిపెంట సర్పంచ్ సంతోషి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభ ప్రారంభమైంది. ప్రభుత్వ ఆశయ సాధనేకు కృషి చేయాల్సిన ఆ పార్టీ నాయకులు సభ ప్రారంభం నుంచే మాటల యుద్దానికి దిగారు. తొలు నుంచి రసాబాసగా సాగింది. పాచిపెంట సర్పంచ్ ప్రతినిధిగా వ్యవహరిస్తున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్‌బాబు ప్రజలు నుద్దేశించి మాట్లాడుతూ పంచాయతీలో చేపట్టిన పనులు తన సొంత డబ్బులతో చేపట్టిన విధంగా గ్రామ సభలో వెల్లడించారు. ఆ మాటలను ఖండిస్తూ వైస్ సర్పంచ్ పల్లేడ వెంకటరమణ అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టిన పనులు, మీ సొంత డబ్బులతో చేపట్టే విధంగా మాట్లాడటం సరికాదన్నారు.


## మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు



గజపతినగరం, ఆగస్టు 23 ప్రభాతవార్త :

యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ కె.లక్ష్మణరావు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఆయన మండ లంలోని మధుపాడ గ్రామంలో గ్రామస్తులకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తు లకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ సూచనలు చేశారు. గ్రామంలో గంజాయి అనవాళ్లు ఏమాత్రం కనిపించని తమకు సమా చారం అందజేయాలని కోరారు. అలాగే అపరచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరించిన ముందుగా తెలియజేయాలన్నారు. తల్లిదండ్రులు చదువుకుంటున్న తన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

## ఎస్.కోట సబ్ రిజిస్ట్రార్ సస్పెండ్



శృంగవరపుకోట, ఆగస్టు 23 ప్రభాతవార్త :

ఎస్.కోట సబ్ రిజిస్ట్రార్ శ్యామలను సస్పెండ్ చేసినట్లు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజి విజయలక్ష్మి ఉత్తర్వులలో పేర్కొ న్నారు. గత ప్రభుత్వంలో నిషేధిత భూముల అక్రమ రిజర్వేషన్లు ప్రభుత్వ స్థలాలు అక్రమ రిజర్వేషన్లు జరిగాయని పలువురు ఫిర్యాదు చేయగా ఇటీవలే రాష్ట్ర రెవెన్యూ ప్రత్యేక కార్యదర్శి పిసోడియా జిల్లా పర్యటనలో భాగంగా ఎస్.కోట సబరిస్ట్రార్ కార్యాలయంలో ఆయన రికార్డులు పరిశీలించారు. రిజర్వేషన్లల్లో అక్రమాలు చోటు చేసుకున్న కారణంగా సబ్ రిజిస్ట్రార్ శ్యామలను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## గ్రామ పంచాయతీలకు పూర్వ వైభవం



లక్కవరపుకోట, ఆగస్టు 23 ప్రభాతవార్త :

నేడు రాష్ట్రంలో జరుగుతున్న గ్రామ సభల ద్వారా పంచాయతీలకు పూర్వ వైభవం వచ్చిందని ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు. శుక్రవారం ఎల.కోట మేజర్ పంచాయతీలో సర్పంచ్ పార్వతి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పంచాయతీలో మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నిర్వహించిన గ్రామాల ద్వారా గ్రామాల్లో ప్రజలకు మౌళిక సదుపాయాలు, నీటి సంరక్షణ కింద 49 రకాల పనులు, వ్యవసాయ అనుబంద కింద 40 రకాల పనుల వేతనాల కోసం మొత్తం 4,500 కోట్ల నిధులను ఎన్డీఏ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులు వినియోగించుకుని గ్రామాల అభివృద్ధి కోసం అందరం పాటు పడాలన్నారు. 2024-25లో చేపట్టనున్న ఉపాధి హామీ పనులకు సంబందించి గ్రామ సభలో చర్చించి గ్రామ సభ ఆమోదం పొందాలని ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులు పేద కూలీలకు రైతులకు గ్రామానికి ఉపయోగపడే గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మల్ల రామకృష్ణ, ఉపాధి హామీ ద్వారా జరుగుతున్న పనులలో లోపాలను సభలో ప్రస్తావించారు. విద్యుత్ మస్యలపై కూడా ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, తహశీల్దార్ ప్రసాదరావు, ఈవోపిఆర్‌డి తదితరులు కూడా పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం,
డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

స్వాధీనత ప్రకటన
Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: పార్వతీపురం (961400)) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: మెస్సర్స్ విశ్వాస్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్: శ్రీ రొక్కం సిద్దార్థ మరియు రొక్కం గోపాలరావు (హామీదారు) వారు తేది. 07-03-2024 నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం అకౌంట్ నెం. 961400SG00000013 నకు రూ.6,87,159.03 పై (అక్షరాల ఆరు లక్షల ఎనభై ఏడు వేల నూట యాభై తొమ్మిది రూపాయల మూడు పైసలు మాత్రమే) + తేది.01-03-2024 నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.07-03-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది (తేది.30-01-2024న ఎన్.పి.ఏ అయినది).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది.21-08-2024న దిగువ పేర్కొన్న ఆస్థిని స్వాధీన పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.07-03-2024 నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం అకౌంట్ నెం. 961400SG00000013 నకు రూ.6,87,159.03 పై (అక్షరాల ఆరు లక్షల ఎనభై ఏడు వేల నూట యాభై తొమ్మిది రూపాయల మూడు పైసలు మాత్రమే) + తేది.01-03-2024 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

స్థిరాస్తి వివరములు

శ్రీ రొక్కం గోపాలరావు గారి పేరున గల ఆస్తి : సమాన తనఖాలో గల విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ - 535002, కంటోన్మెంట్ వార్డు, చర్చ్‌రోడ్డు, సిబిసిఎన్‌సి కాలనీ, బ్లాక్ నెం.18, వార్డు నెం.1, ప్లాట్ నెం.65, టి.ఎస్.నెం.660, డి.నెం.1-15-1 లోని 292 చ॥గ॥ల విస్తీర్ణంలో గల నివాస భవనం యావత్తు ఆస్తి. ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.63, దక్షిణం: 33' వెడల్పు సిసి రోడ్డు, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.64.

తేది : 21-08-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం,
డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్
వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

స్వాధీనత ప్రకటన
Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: పార్వతీపురం (961400)) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీత: శ్రీ బొత్స అప్పల నాయుడు వారు తేది. 20-06-2024 నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం అకౌంట్ నెం.961400NC00000056 (హౌసింగ్ లోన్) మరియు 961400990000022(ఓవర్ డ్రాఫ్ట్ ఎగైనెస్ట్ హౌసింగ్ లోన్) నకు రూ.19,12,490.81 పై (అక్షరాల పంతొమ్మిది లక్షల పన్నెండు వేల నాలుగు వందల తొంభై రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) + తేది.21-06-2024 నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తేది.20-06-2024న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది (తేది.04-05-2024న ఎన్.పి.ఏ అయినది).

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము తేది.21-08-2024న దిగువ పేర్కొన్న ఆస్థిని స్వాధీన పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా తేది.20-06-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.19,12,490.81 పై (అక్షరాల పంతొమ్మిది లక్షల పన్నెండు వేల నాలుగు వందల తొంభై రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) + తేది.21-06-2024 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

స్థిరాస్తి వివరములు

శ్రీ బొత్స అప్పల నాయుడు గారి పేరున గల ఆస్తి : సమాన తనఖాలో గల విజయనగరం జిల్లా, తెర్లాం మండలం, వంతరం, విజయరామపురం అలియాస్ బురిపేట గ్రామం, ఎస్.నెం.4-3 లోని 240 చ॥గ॥లు లేదా 201.6 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు గల భవనం యావత్తు ఆస్తి. కొలతలు: తూర్పు నుండి పడమర : 36 అ॥లు (10.98 మీ॥లు) వెడల్పు, ఉత్తరం నుండి దక్షిణం : 60 అ॥లు (18.30 మీ॥లు) పొడవు, మొత్తం చదరపు గజములు : 240 చ॥గ॥లు లేదా 201.6 చ॥మీ॥ల స్థలం., ఆస్తి హద్దులు : తూర్పు : బొత్స అప్పల స్వామి గారి ఖాళీ స్థలం, దక్షిణం: బురి శ్రీరాముల నాయుడు గారి ఖాళీ స్థలం, పడమర : బొద్దూరు గురివి శెట్టి గారి ఖాళీ స్థలం, ఉత్తరం : రోడ్డు.

తేది : 21-08-2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలి : ఎమ్మెల్యే నిమ్మక



**వీరఘట్టం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలని, ఆ దిశగా విద్యార్థులు కృషి చేయాలని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం (చంద్రయాన్ 3 చంద్రునిపై అడుగుపెట్టిన రోజు) సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా తయారై ప్రపంచానికి ఉపయోగపడే పరిశోధనలు చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన చంద్రయాన్-3, ఆర్యభట్ట, లాంచింగ్ వెహికల్ వంటి మోడల్‌లను ఎమ్మెల్యే తిలకించి భవిష్యత్తు మీదే అంటూ కితాబిచ్చారు. తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపైన ఉందని, వారిని ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను చేపట్టాలన్నారు. పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు, జిల్లా సైన్స్ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం ఎంఎల్ఎస్ నాయుడు, గర్భాన శ్రీనివాసరావు, విజయరాణి, శివకుమార్, గంగాధర్, దుర్గాప్రసాద్, నీరజ, కుసుమ కుమారి, కుర్మన్నదొర పాల్గొన్నారు.

## కొబ్బరి మొక్కలు పంపిణీ



**కంచిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

కంచిలి మండలం తలతంపర గ్రామ పంచాయతీలో ఉపాధిహామీ కొబ్బరి మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో రామారావు, పూర్ణ, కిరణ్, నీలాంబర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఒక్కటిగా ఉండాలి



**పాతపట్నం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ ఆదేశానుసారం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గ్రామ సభలను పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో పాతపట్నం, కాగువాడ, గంగువాడ గ్రామ సచివాలయాల్లో నిర్వహించబడిన గ్రామ సభల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే పాల్గొని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రెండో విడతగా 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిందన్నారు. గ్రామసభలు నిర్వహించకుండా గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాలకు ఒక్క రూపాయి జమ చేయకుండా, ఆర్థిక సంఘ నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించిందని గత వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రణాళికబద్ధంగా గ్రామాలు అభివృద్ధి కృషి చేయాలన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టవల్సిన పనులను, ప్రాధాన్యత క్రమంలో సథానిక అవసరాల మేరకు అధికారులతో చర్చించి గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడేలా వినియోగించాలని ఉపాధిహామీ వేతనదారుల యొక్క వేతనాల కోసం అధికారులతో చర్చించి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు, గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ఘనంగా ప్రారంభమైన గ్రామసభలు



**సంతకవిటి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

మండలంలో చుట్టుప్రక్కల గ్రామ పంచాయతీల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ సభకు ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరిగింది. గ్రామానికి సంబంధించిన సిమెంట్ రోడ్లు, బిటి రోడ్డు నిర్మాణం గురించి ధరఖాస్తులు ఇవ్వడం జరిగింది. అలాగే స్మశానవాటికలు మంజూరు చేయమని ధరఖాస్తులు ఇవ్వడం జరిగింది. పశువులకు గోశాల గురించి ధరఖాస్తులను చేయడం జరిగింది. అలాగే ప్రజాదర్బార్‌లో కొన్ని పనులు మంజూరయ్యాయి. వాటి గురించి గ్రామసభలో చెప్పడం జరిగింది. గ్రామీణ ఉపాధి హామీ రెండు ద్వారా చెరువులో పూడికతీత, కాలువల్లో పూడికతీత, అలాగే పొలము సాగు చేసే పద్ధతి గురించి, పొలం గట్లపైన మొక్కల పెంపకం వాటి పోషణ గురించి కొన్ని ధరఖాస్తు అందజేయడం జరిగింది. గరికపాడు పంచాయతీలో వాలుపల్లి చక్రపాణి చేతుల మీదుగా ధరఖాస్తులు అందజేయడం జరిగింది. కొన్ని సమస్యలను అధికారులకు ఆయన విన్నవించడం జరిగింది.

## గ్రామాల అభివృద్ధే కూటమి ధ్యేయం..!



**కంచిలి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా నిధులు మంజూరు చేయడంతో గ్రామాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు నిధులు మంజూరు కాకపోవడంతో గ్రామాలు అభివృద్ధి లేక కుంటుపడ్డాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముందుగా పల్లె గ్రామాలు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. బూరగాం పంచాయతీలో వెటర్నరీ జేడీ విజయరాజ్, ఏపీడీ సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, కంచిలి పంచాయతీలో ఎంపీడీఓ వి.నీరజ, కొల్లూరు, బెల్లుపడ, పోలేరు, మండలస్థాయి అధికారులు, శ్రీరాంపురం పంచాయతీలో మాజీ సర్పంచ్ మాదిన రామారావు గ్రామసభలో పాల్గొని ప్రజలకు అభివృద్ధి కోసం వివరించారు. మండలంలో 159 సీసీ రోడ్లు, 44 సీసీ డ్రైన్లు మంజూరు కొరకు గ్రామసభల్లో ప్రతిపాదన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, మండల తెలుగుదేశం నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న లారీలు, ట్రాక్టర్లు సీజ్



**ఆముదాలవలస, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

మండలంలోని నాగావళి పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా అవుతున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంతో ఆ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఇసుక ఆక్రమణదారులు రెచ్చిపోయి రాత్రులు లారీల్లో, ట్రాక్టర్లతో ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ వ్యవహారమంతా అధికారులకు తెలిసినప్పటికి చూసి చేడనట్లు వ్యవహరించడం పట్ల ఇసుకాసురులు బరితెగించి ఈ అక్రమ దందా కొనసాగిస్తున్నారని విమర్శలు బలంగా ఉన్నాయి. గతంలో పాతూరు, నిమ్మతొర్లాడ, దూసి, అక్కివరం, చవ్వాకులపేట ఇసుక ర్యాంపుల నుంచి రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఆ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు విమర్శిస్తున్నారు. దూసి, నెల్లిమెట్ట గ్రామాల్లో గురువారం రాత్రి అక్రమంగా లారీల్లో ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తున్న వాటిని పట్టుకుని పోలీసులు సీజ్ చేశారు. ఇసుకలో అక్రమంగా తరలిస్తున్న రెండు లారీలు, మూడు ట్రాక్టర్లు, ఒక జెసిబిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు.

## వైభవంగా అయ్యప్పస్వామి వార్షికోత్సవం

**సారవకోట, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

సారవకోట మండలం కొదడ్డపనస కొండపై వెలసిన అయ్యప్పస్వామి నాల్గవ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరై స్వామిని దర్శించుకున్నారు. ఈయనతో పాటు టీడీపీ మండల నాయకులు ధర్మాన తేజ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ, స్థానిక నాయకులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామాల రూపకల్పనే గ్రామసభల లక్ష్యం



**కోటబొమ్మాళి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

మండలంలో ప్రతి గ్రామం స్వర్ణ గ్రామంగా తీర్చిదిద్దేందుకు రూపకల్పన చేయడమే గ్రామసభల లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి ఆర్.గడ్డెమ్మ, ఎంపీడీఓ కె.ఫణీంద్ర కుమార్, డ్వామా ఏపీడీ ఎం.శైలజలు అన్నారు. శుక్రవారం మండలం తర్లిపేట గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు గ్రామసభలు నిర్వహించడం జరిగిందని, ఈ నేపథ్యంలో గ్రామాల్లో ఉన్న సమస్యలు, గ్రామాల అవసరాలు, అభివృద్ధి, అవసరమైన వనరులను గుర్తించి ప్రణాళికలు చేయడం జరిగిందని ఆమె వివరించారు. మండలంలో 38 గ్రామ పంచాయతీల్లో ప్రశాంతంగా గ్రామసభలు జరిగాయని ఆమె వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధిహామీ ఏపీఓ జి.హరిప్రసాద్, ఈఓపిఆర్‌డి బి.రామారావుతో పాటు పలువురు వేర్వేరు గ్రామసభల్లో పాల్గొన్నారు.

## గ్రామ ప్రథమ పౌరురాలను విస్మరించడం తగదు

### గ్రామసభ నిర్వహణలో సర్పంచ్ కీలక భాగస్వామి

### కనీసం సమాచారం ఇవ్వకుండా వ్యవహరించడం తగునా?

### తొగరాం సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం



**ఆముదాలవలస, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ఏదైనా గ్రామంలో గ్రామసభ నిర్వహించినప్పుడు సంబంధిత గ్రామసర్పంచ్‌కు వార్డు సభ్యులకు కనీస సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తొగరాం గ్రామసర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను, క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు అధికారులతో కలిసి శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభల నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. తమ గ్రామంలో గ్రామసభ నిర్వహణకు సంబంధించి కనీస సమాచారం ఇవ్వకపోవడం పట్ల ఆమె విస్మయం వ్యక్తం చేశారు. అధికారులకు ఇది తగునా అంటూ ఆమె ప్రశ్నించారు. శుక్రవారం గ్రామ సచివాలయం వద్ద గ్రామస్తులతో కలిసి ఆమె నిరసన వ్యక్తం చేశారు. గ్రామసభలు నిర్వహించినప్పుడు చర్చించాల్సిన అజెండాలో అంశాలను, గ్రామసర్పంచ్‌కు తెలియజేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందన్నారు. తమ గ్రామంలో సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహణకు తీసుకోవల్సిన చర్యలు, కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. ఇటువంటి చర్యలు గ్రామ ప్రథమ పౌరులను అవమానించినట్లేనని అన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామ సభల నిర్వహణలో ఆయా గ్రామ సర్పంచ్‌లకు తగిన భాగస్వామ్యం కల్పించేలా చొరవ చూపాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా టంగుటూరి జయంతి



**సంతబొమ్మాళి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 152వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. సుప్రసిద్ధ స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి, నిరుపేద కుటుంబంలో పుట్టి వారాలు చేసుకుంటూ చదువుకుని ఆంధ్ర రాష్ట్రంకు మొదటి ముఖ్యమంత్రి అయ్యారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ విద్యార్థులు, సహాయకులు బాబూరావు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జానపద ఉత్సవాలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ప్రపంచ జానపద కళలదినోత్సవం సందర్భంగా జగన్నాథస్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారు. వెంకటేశ్వర డ్యాన్స్ అకాడమీ, మహతి సాంస్కృతిక కళాసేవ సంస్థ (టి.బరంపురం) సంయుక్తంగా అసిరమ్మతల్లి కోలాట బృందం (హరిపురం) సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సీనియర్ కళాకారులు దొమ్మన భాస్కరరావు, ధనురిద్ బాడిత్య, కడియం గోపాలాచారి, నారద కృష్ణమూర్తి, బోర రామారావు, తదితరులు హాజరయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షులు మాడుగుల సుధీర్, వంగపండు కృష్ణ, వెంకటరమణ, గొనప లక్ష్మణమూర్తి, రంగాల జానకిరాంరెడ్డి, నక్క గంగయ్య, తదితరులను సన్మానించారు. వెంకటేశ్వర డ్యాన్స్ అకాడమీ చిన్నారులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిప్పన ధనుంజయరెడ్డి, చిన్నా గురుస్వామి పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి భవిత కేంద్రం సందర్శన



**సంతబొమ్మాళి, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

మండల కేంద్రం సంతబొమ్మాళిలో నిర్వహి స్తున్న భవిత కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాలలో జిల్లా సాహిత్య విద్య సమన్వయ కర్త బుడుమూరు గోవిందరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను ప్రశ్నిస్తూ ఇక్కడ ఏ విధంగా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు బోధన జరుగుతుంది. అలాగే వారికి అందుతున్న ఉపకరణాలు ప్రభుత్వం కల్పిస్తున్న సేవలు ఏ విధంగా ఉన్నాయని అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ ఏ విధంగా ఫలితం ఇస్తుంది మరియు భవిత కేంద్రంలో వివిధ రికార్డులను పరిశీలించి భవిత కేంద్రం పట్ల మంచి సద్భావం కలిగి సంతృప్తికరంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సమన్వయకర్త బుడుమూరు గోవిందరావు, అలాగే ఐ.ఈ టీచర్స్ బి.భాస్కరరావు, బి.అచ్యుతరావు, అలాగే స్కూల్ అసిస్టెంట్ రాంబాబు పాల్గొన్నారు.

## దుకాణదారులు సీసీ కెమేరాలు ఏర్పాటు చేయాలి



**ఇచ్ఛాపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

దుకాణదారులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని టౌన్ ఎస్సై సత్యనారాయణ చెప్పారు. ఈ మేరకు పోలీస్‌స్టేషన్ ఆవరణలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. కొనుగోలుదారుల వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించాలని చెప్పారు. పార్కింగ్ సదుపాయం లేని షాపు యజమానులు ప్రైవేటు సెక్యూరిటీగార్డును ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వ స్థలాల్లో, ప్రభుత్వ రోడ్లలో పార్కింగ్ చేయరాదని చెప్పారు. షాపులకు వచ్చే కొనుగోలుదారుల వస్తువుల రక్షణ బాధ్యత షాపు యజమానులదేనని అన్నారు. నోపార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఉదయం 8 లోపు రాత్రి 8 తర్వాత లోడింగ్, అన్‌లోడింగ్ కార్యకలాపాలు నిర్వహించాలని, భారీ వాహనాలకు ఈ సమయంలో పట్టణంలోకి ప్రవేశం లేదని చెప్పారు.

## ప్రతీ కుటుంబానికి 100 రోజులు పని కల్పిస్తాం

### - ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఇఆర్




**రణస్థలం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ఎన్డీయే ప్రభుత్వం ప్రజా సంక్షేమ దృష్ట్యా పాలన సాగిస్తుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. మండలంలోని వేల్పురాయి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతీ కుటుంబానికి 100రోజుల పని కల్పిస్తామన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యమని ఆదిశగా ప్రభుత్తం చర్యలు చేపడుతుందన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోనేలా దృష్టి సారించాలని ఆయన కోరారు. అలాగే గ్రామసభల్లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఓ లోకేష్, ఎపిఓ శ్రీనివాసనాయుడు, సర్పంచ్ బాలి శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## జ్ఞానభారతిలో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు



**ఇచ్ఛాపురం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

స్థానిక జ్ఞానభారతి సిబిఎస్ఈ సీనియర్ సెకండరీ స్కూల్‌లో జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో చంద్రయాన్ విజయవంతమైన సందర్భంగా ఈ వేడుకలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆ ప్రయోగంలో పాల్గొన్న శాస్త్రవేత్తలంతా భారతీయులేనని అన్నారు. పదవ తరగతి విద్యార్థి జితిన్ ల్యాండ్ రోవర్ నమూనాను తయారు చేసి అది పని చేసే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రమోద్‌కుమార్, ప్రిన్సిపాల్ ఐబి పండా, ట్రస్టీ రమణమూర్తి, హెచ్ఎం రషీదా సుల్తానా, ట్రాన్స్‌పోర్ట్ మేనేజర్ అలీంఖాన్, పీఈటీలు కైలాస్‌పండా, రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రణస్థలం, ఆగస్టు 23ప్రభాతవార్త :**

విద్యుత్ లైన్లకు ఇబ్బందిగా ఉన్న చెట్లను తొలగించడం పాటు ఇతర మరమ్మత్తులను చేపట్టుటకు గాను రణస్థలం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో గల 11కేవీ కమ్మసిగడాం ఫీడర్‌కు సంబంధించి కొండములగాం, కమ్మసిగడాం, వేల్పురాయి, దేవరాపల్లి, అర్జునవలస, పంచాయతీలకు యర్రవరం 33/11కేవీ సబ్‌స్టేషన్ మరమ్మత్తులు కొరకు యర్రవరం, గోసాం, కృష్ణాపురం, తెప్పలవలస, వియన్‌పురం పంచాయతీలకు శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బయ్యన్నాయుడు తెలిపారు. ఇందుకు ఆయా పంచాయతీల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

శ్రీకాకుళం వార్త



## గ్రామాల రూపురేఖలే మారనున్నాయి : ఎమ్మెల్యే నిమ్మక



**వీరఘట్టం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

భవిష్యత్తులో గ్రామాల రూపురేఖలే మారనున్నాయని ఇందు కోసం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల వారీగా గ్రామాల అభివృద్ధి చేసేందుకు పూర్తి ప్రణాళికలను తయారు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 13326 పంచాయతీల్లో ఒకేరోజు గ్రామసభలు నిర్వహించడం అనేది సాధారణ విషయం కాదని ఆయన గుర్తు చేశారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా 4500 కోట్ల రూపాయలతో గ్రామాల్లో 87 రకాల వివిధ అభివృద్ధి పనులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తోటపల్లి ప్రాజెక్ట్ మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ, ఎఎంసి మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తినాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్ టీడీపీ పట్టణ శాఖ అధ్యక్షులు జామి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

### స్వర్ణ గ్రామ పంచాయతీలుగా

## తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలి : మండల స్పెషల్ ఆఫీసర్



**కొత్తూరు, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అన్నుదొర గురువారం సాయంత్రం మండలస్థాయి అధికారులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించినట్లు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి బి.వి.ఆర్ ప్రసాదరావు స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ మేరకు నేడు జరగబోవు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం గ్రామసభల ప్రాధాన్యతలు, మార్గదర్శకాలు తదితర అంశాలపై మండలస్థాయి అధికారులకు వివరించినట్లు తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలకు స్వర్ణ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దాలని అధికారులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.పావని, మండల స్థాయి అధికారులు, ఉపాధిహామీ ఈసీ, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు



**వీరఘట్టం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

మండల కేంద్రం వీరఘట్టంలోని గ్రామదేవత పైడితల్లి అమ్మవారి ఆలయంలో మూడవ శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎల్.ఎన్. శర్మయాజీ ఆధ్వర్యంలో మహిళలచే పెద్దఎత్తున కుంకుమ పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచి ప్రారంభమైన ఈ కుంకుమపూజలకు మహిళలు ప్రత్యేక శ్రద్ధ, భక్తి భావాలతో పూజలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి తమ కోరిన కోర్కెలను తీర్చాలని కోరుతూ మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున భక్తులు రావడంతో అమ్మవారు ఆలయమంతా కిటకిటలాడింది.

## ఘనంగా సూర శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలు

**శ్రీకాకుళం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

ఎస్ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ సామాజిక, పారిశ్రామికవేత్త డాక్టర్ సూర శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు నగరంలో అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత ఆలయంలో సూర శ్రీనివాసరావు పుట్టినరోజును పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే బెహరా మనోవికాస కేంద్రంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. స్థానిక అంబేద్కర్ భవనంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి అభిమానులకు అందజేశారు. నగరంలోని ఏడు రోడ్ల జంక్షన్, డే అండ్ నైట్ కూడలి తదితర ప్రాంతాల్లో వందలాది మంది ఆటో డ్రైవర్లుకు దుస్తులను పంపిణీ చేశారు. చిలకపాలెం జంక్షన్ వద్ద తన పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరై పేదలకు స్వయంగా ఆహారాన్ని అందజేశారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాల సమీపంలోని తన భవనం వద్ద రక్తదాన శిబిరం నిర్వహించారు. తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ రహదారిపై విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలి


### - సంబంధిత అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే ఎన్ఇఆర్



**రణస్థలం, ఆగస్టు 23 ప్రభాతవార్త :**

మండల కేంద్రం జెఆర్‌పురం 16వ జాతీయ రహదారిపై రాత్రి సమయాల్లో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వాటిని అరికట్టేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో జెఆర్‌పురం సిఐ అవతారం, హైవే మెయింటైన్స్ అధికారులు రామస్వామి, ధవలేశ్వరం, రహదారి నిర్వహణ సంస్థ ఎపీసీఓ ఇన్‌చార్జ్ విజయకుమార్‌లతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల కేంద్రం జెఆర్‌పురంలో రాత్రి వేళల్లో విద్యుత్ దీపాలు లేకపోవడం వలన అధికంగా ప్రమాదాలు సంబవిస్తున్నాయని అందువలన సూర్య స్కూల్, రామతీర్థాలు కూడలీ, సర్కిల్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, పాత పెట్రోల్ బంక్‌ల వద్ద విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేసి నాలుగు వైపుల కనిపించేలా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. విద్యుత్ సరఫరాకు సంబంధిత అధికారులతో మాట్లాడుతానని వెంటనే విద్యుత్ దీపాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై లైంగిక వేదింపులు



**కాశీబుగ్గ, ఆగస్టు 23, ప్రభాత వార్త :**

శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు అదే అదే తరగతికి చదువుతున్న దేవేంద్ర అనే విద్యార్థి లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని దృష్టికి తీసుకెళ్లినా లైంగిక వేధింపులపై స్పందించకపోవడంతో విద్యార్థినిలు వారి తల్లిదండ్రులు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే విషయంపై శుక్రవారం మధ్యాహ్నం విద్యార్థినిల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని ప్రధానోపాధ్యాయుడుని నిలదీశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆడపిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులపై ఫిర్యాదు అందినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. తక్షణమే దేవేంద్ర అనే విద్యార్థిపై చట్టపరంగా చర్యలు తీసుకుని ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని కోరారు.

## దవలపేట గ్రామసభలో వైసీపీ సర్పంచ్‌లకు అవమానం

**రాజాం/జీ.సిగడం, ఆగస్టు23, ప్రభాతవార్త :**

జి. సిగడం మండలం దవలపేట గ్రామంలో శుక్రవారం జరిగిన గ్రామ సభలో ఇరు పార్టీల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. స్థానిక గ్రామ వైసిపి సర్పంచ్ కావడంతో, సర్పంచులు గ్రామ సభకు పిలవకుండా, కూటమి పార్టీ నాయకులు వాళ్లు వేరేగా గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ విషయంలో స్థానిక సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు రాజకీయ కక్షపూరితంగా వ్యవహరించారని, కనీసం ప్రోటోకాల్ కూడా పాటించలేదని ఆవేదన చెందారు. స్థానిక ఎంపీడీవో ఇచ్చిన సమాచారం మేరకు గ్రామ సభ విషయంలో గ్రామంలో దండోరాలు వేయించి, గ్రామ సభను ఏర్పాటు చేస్తే కనీసం ఏ ఒక్క అధికారి కూడా హాజరు కాలేదు అదే సమయంలో కూటమి నాయకులు కూడా గ్రామసభ ఏర్పాటు చేశారు. ఆ సభకు మాత్రం ప్రభుత్వ అధికారులు హాజరుకావడంతో ఆంతర్యం ఏమిటి అని ప్రభుత్వ అధికారులను నిలదీశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

24-8pg10.qxd:24-8pg10.qxd 1/1/02 6:27 AM Page 1



# టెస్టు క్రికెట్‌లో హీరోలు



## వరల్డ్ రికార్డు సృష్టించిన బ్యాట్స్‌మెన్

### టాప్ 5లో ఇద్దరు భారత్ ఆటగాళ్లు

**న్యూఢిల్లీ:** ప్రస్తుతం క్రికెట్ టెస్టు మ్యాచ్‌ల సీజను నడుస్తోంది. ఒక వైపు పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కాగా, మరోవైపు ఇంగ్లండ్, శ్రీలంక మధ్య టెస్టు సిరీస్ కూడా స్టార్టయింది. ఇక టీమిండియా కూడా వచ్చే నెల నుండి బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ నేపధ్యలంలో టెస్ట్ క్రికెట్‌చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ప్రపంచం లోని ఐదుగురు బ్యాట్స్‌మన్స్ జాబితాలో ఇద్దరు భారత్ వెటరన్ ఆటగాళ్లు కూడా ఉండటం దేశానికే గుర్తింపు వచ్చినట్లయింది. టెస్టు క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా టీమిండియా గ్రేట్ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్ రికార్డు సృష్టించాడు. తన కెరీర్‌లో 200 టెస్టు మ్యాచ్‌లు ఆడగా, 329 ఇన్నింగ్స్‌లో 15,921 పరుగులు చేశాడు. ఈ సమయంలో సచిన్ 51 సెంచరీలు, 68 హాఫ్ సెంచరీలు సాధించాడు. అలాగే ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో అత్యంత విజయవంతమైన కెప్టెన్ రికీ పాటింగ్ తన దేశం కోసం 1995 నుండి 2012 వరకూ క్రికెట్ ఆడాడు. ఈ కాలంలో పాటింగ్ 168 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో 287 ఇన్నింగ్స్‌లో అతని పేరు మీద 13,378 పరుగులు నమోదయ్యాయి. ఇందులో అతని అత్యధిక స్కోరు 257 పరుగులుగా రికార్డయింది. ఈ కాలంలో పాంటింగ్ 41 సెంచరీలు, 62 అర్ధ సెంచరీలు చేశాడు. ఇక దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు జాక్వెస్ కల్లిస్ 1995 నుండి 2013 వరకూ తనదేశం తరపున క్రికెట్ ఆడాడు. ఈ కాలంలో కల్లిస్ 166 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 288 ఇన్నింగ్స్‌లలో 13,289 పరుగులు చేశాడు. ఈ సమయంలో కల్లిస్ బ్యాట్ నుండి 45 సెంచరీలు, 58 అర్ధ సెంచరీలు నమోదయ్యాయి.

కాగా టీమిండియా మాజీ కెప్టెన్, ప్రధాన కోచ్‌గా వ్యవహరించిన రాహుల్ ద్రవిడ్ టెస్టు క్రికెట్‌లోని గొప్ప ఆటగాళ్లలో ఒకరుగా ఉన్నాడు. భారత్ తరపున 164 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. ద్రవిడ్ 286 ఇన్నింగ్స్‌ల్లో 13,288 పరుగులు చేశాడు. ఇందులోద్రవిడ్ 36సెంచరీలు, 63హాఫ్ సెంచరీలు చేశాడు. ఇక టెస్ట్ క్రికెట్‌లో ప్రపంచంలోనే అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల టాప్ 5లో చివరి స్థానంలో ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ అలిస్టర్ కుక్ నిలిచాడు. తన క్రికెట్ కెరీర్‌లో మొత్తం 161 టెస్టు మ్యాచ్‌లు ఆడాడు. 291 ఇనిన్నింగ్స్‌లలో కుక్ 12,472 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతని బ్యాట్ నుండి 33 సెంచరీలు, 57 అర్ధ సెంచరీలు నమోదయ్యాయి.



## శ్రీలంకపై స్వల్ప ఆధిక్యతలో ఇంగ్లాండ్

**న్యూఢిల్లీ:** శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లాండ్‌జట్టు 23 పరుగుల స్వల్ప ఆధిక్యంలో కొనసాగుతోంది. ఓల్డ్ ట్రాఫర్డ్ వేదికగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు 6 వికెట్ల నష్టానికి 259 పరుగులు చేసింది. జేమీ స్మిత్ 72 పరుగులు, గస్ అట్కిన్సన్ 4 పరుగులతో క్రీజ్‌లో కొనసాగుతున్నారు. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో బెన్ డకెట్ 18 పరుగులు, డేనియల్ లారెన్స్ 30 పరుగులు, ఓలీ పోప్ 6 పరుగులు, జోరూట్ 42 పరుగులు, హ్యారీ బ్రూక్ 56 పరుగులు, క్రిస్ వోక్స్ 25 పరుగులు చేశారు. ఇక లంక బౌలర్లలో అశిత ఫెర్నాండో 3 వికెట్లు, ప్రభాత్ జయ సూర్య 2 వికెట్లు, విశ్వ ఫెర్నాండో ఒక వికెట్ పడగొట్టారు. అంతకు ముందుకు శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 236 పరుగులకు ఆలౌట్ అయింది. నిషన్ మధుష్క 4 పరుగులు, కరుణ రత్నే 2 పరుగులు, కుసాల్ మెండిస్ 24 పరుగులు, చండీమల్ 17 పరుగులు, ధనంజయ డిసిల్వ 74 పరుగులు, కమిందు మెండిస్ 12 పరుగులు, ప్రభాత్ జయ సూర్య 10 పరుగులు, మిలన్ రత్నాయకే 72 పరుగులు, విశ్వ ఫెర్నాండో 13 పరుగులు చేయగా, ఏంజెలో మాథ్యూత్ ఒక్క పరుగు కూడా చేయకుండా నిష్క్రమించాడు. ఇంగ్లండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్, సోయబ్ బషీర్ తలో 3 వికెట్లు, గస్ అట్కిన్సన్ 2 వికెట్లు, మార్క్ వుడ్ ఒక వికెట్ పడగొట్టారు.

## జపాన్ ఓపెన్‌లో ముగిసిన భారత్ షట్లర్ల పోరు

**న్యూఢిల్లీ:** జపాన్ సూపర్-750 బ్యాడ్మింటన్‌లో భారత్ షట్లర్లపై పెట్టుకున్న ఆశలు నీరిగారిపోయాయి. ఈ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ షట్లర్ల పోరాటం అర్ధంతరంగానే ముగిసిపోయింది. ఇప్పటికే ఈ టోర్నమెంట్‌లో భారత్ షర్లర్లు అందరూ పరాజయం పాలై ఇంటదారి పట్టగా, ఒక్కడుముందుకెళున్న నేపధ్యంలో భారత్ విజయం సాధిస్తుందని వేసుకున్న అంచనాలు కూడా తల్లకిందులయ్యాయి. ఈ టోర్నీలో భారతననుండి క్రీక్వార్టర్స్ చేరిన ఏకైక యువ షట్లర్ సతీష్ కుమార్ పోరాడి చివరకు ఓటమి చెందాడు. పురుషుల సింగిల్స్ క్రీక్వార్టర్స్‌లో సతీష్ 2118, 1821, 1821తో కంట పోన్ వాంగ్‌చరొయెన్ చేతిలో ఓడిపోయాడు.




## రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో.. భారత్ మహిళా రెజ్లర్ల పసిడి పంట

**న్యూఢిల్లీ:** సీనియర్ స్థాయిలోనే కాకుండా జూనియర్ స్థాయిలోనూ అంతర్జాతీయ వేదికపై భారత్ రెజ్లర్లు తమ పట్టు నిరూపించకుంటున్నారు. జోర్డాన్‌లోని అమ్మాన్ వేదికగా ప్రపంచ అండర్-17 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మహిళల ఫ్రీస్టయిల్ విభాగంలో భారత్‌కు పసిడి పతకాల పంట పండుతోంది. ఈ విభాగంగాలో జరిగిన ఫైనల్స్‌లో బరిలోకి దిగిన భారత్ అమ్మాయిలు ఎదురులేని విజయాలు సాధించి బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. 43 కేజీల విభాగంలో అదితి కుమారి, 57 కేజీల విభాగంలో నేహా, 65 కేజీల విభాగంలో పుల్కిత్, 73 కేజీల విభాగంలో మాన్సీ లాథెర్ ప్రపంచ ఛాంపియన్‌లుగా అవతరించారు. 45 కేజీల ఫైనల్లో అదితి 7-0తో గ్రీస్‌కు చెందిన మరియా లుజా జికికాపై గెలుపొనేహా టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో 10-0తో జపాన్ రెజ్లర్ సో సుత్సుయ్‌ను చిత్తు చేయడం విశేషం. 3 నిముషాల 59 సెకన్లలో నేహా జపాన్ రెజ్లర్‌పై 10 పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించింది. నిబంధనల ప్రకారం ప్రత్యర్థిపై 10 పాయింట్ల ఆధిక్యం సాధించిన వెంటనే ఆ రెజ్లర్‌ను టెక్నికల్ సుపీరియారిటీ పద్ధతిలో విజేతగా ప్రకటిస్తారు. ఇక 65 కేజీల విభాగంలో ఫైనల్స్‌లో పుల్కిత్ 6-3తో అంతర్జాతీయ తటస్థ రెజ్లర్ దరియా ఫ్రోలోవాపై నెగ్గింది. 73 కేజీల విభాగానికి సంబంధించి జరిగిన ఫైనల్స్‌లో మాన్సీ 5-0తో అంతర్జాతీయ తటస్థ రెజ్లర్ హానా పిర్స్‌కాయాపై గెలిచింది.

## 184కే భారత్ మహిళలు ఔట్

### 28 పరుగుల ఆధిక్యతలో ఆస్ట్రేలియా




**న్యూఢిల్లీ:** ఏకైక అనధికారిక టెస్టు, తొలి ఇన్నింగ్స్‌లో 184 పరుగులకే మహిళల టీమిండియా చాప చుట్టేయగా, ఆస్ట్రేలియా 28 పరుగుల ఆధిక్యత కొనసాగుతోంది. ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ కాగా, టీమిండియా 184 పరుగులు చేసింది. ఆఫ్ స్పిన్నర్ మిన్ను మణి, లెగ్ స్పిన్నర్ ప్రియా మిశ్రా మాయాజాలానికి ఆస్ట్రేలియా ఎ జట్టు బ్యాటర్లు నిలబడలేకపోయారు. భారత్ ఎ మహిళల జట్టుతో మొదలైన ఏకైక అనధికారిక టెస్టులో ఆస్ట్రేలియా ఎ తొలి ఇన్నింగ్స్‌లో 65.5 ఓవర్లఓ 212 పరుగులకే ఆలౌట్ అయింది. కెప్టెన్ మిన్ను మణి 54 పరుగులిచ్చి 5 వికెట్లు, ప్రియా మిశ్రా 58 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టారు. మరో వికెట్ ఎడమ చేతి వాటం స్పిన్నర్ మన్నత్ కశ్యప్ దక్కించుకుంది. ఆస్ట్రేలియా ఎ జట్టులో ఓపెనర్ జార్జియా వోల్ 71 పరుగులు, 12 ఫోర్లతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. మైట్లాన్ బ్రౌన్ 30 పరుగులు, 2 ఫోర్లు, గ్రేస్ పార్సన్స్ 35 పరుగులు, 3 ఫోర్లతో రాణించారు. అనంతరం బరిలోకి దిగిన భారత్ ఆస్ట్రేలియా కంటే ఘోరంగా 184 పరుగులకే చేతులెత్తేసింది. భారత్ ఇన్నింగ్స్‌లో శ్వేత సెహ్రావత్ 40 పరుగులు, 3 ఫోర్లు, తేజల్ హసాబ్నిస్ 32 పరుగులు, 2 ఫోర్లతో టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేట్ పీటర్సన్ 5 వికెట్లు తీసి భారత్‌ను కోలులోలేని దెబ్బ కొట్టింది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఏ జట్టు 28 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది.

## కెరీర్‌లో నీరజ్ చోప్రా అత్యుత్తమ ప్రదర్శన




### డైమండ్ లీగ్‌లో రెండో స్థానంలో స్టార్ త్రోయర్

**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా మరోసారి మెరిశాడు. తాజాగా జరిగిన లుసానె డైమండ్ లీగ్-2024లో రెండో స్థానంలో నిలిచాడు. ఈటెను 89.49 మీటర్లు విసిరిన నీరజ్ ఈ సీజనులోనే అద్భుత ప్రదర్శన చేశాడు. అయితే ఎప్పటి లాగే ఈ సారి కూడా అతడి 90 మీటర్ల కల మాత్రం నెరవేర లేదు. గ్రెఎడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ 90.61 మీటర్లు ఈటెను విసిరి ఈ లుసానె డైమండ్ లీగ్‌లో అగ్ర స్థానాన్ని దక్కించుకున్నాడు. జర్మన్ అథ్లెట్ వెబర్ జులియన్ 87.08 మీటర్ల దూరం విసిరి మూడో స్థానాన్ని దక్కించుకున్నాడు. కాగా నీరజ్ చోప్రా రౌండ్‌ల వారీగా దూరాన్ని చూస్తే మొదటి రౌండ్‌లో 82.10 మీటర్లు ఈటెను విసిరి నాలుగో నిలిచాడు. ఆ తర్వాత వరుసగా 83.21 మీటర్లు, 83.13 మీటరులన, 62.34 మీటర్లు, 85.58 మీటర్ల ప్రదర్శన కనపరిచాడు. ఇక ఫైనల్ రౌండ్‌లో గ్రెనెడా అథ్లెట్ అండర్సన్ పీటర్స్ జావెలిన్‌ను 90.61 మీటర్లు విసరగా, నీరజ్ చోప్రా తన శక్తినంతా ఉపయోగించి 89.49 మీటర్ల దూరం ఈటెను విసిరాడు. ఇది నీరజ్ కెరీర్‌లో రెండో అత్యుత్తమ ప్రదర్శనగా నిలిచింది. అంతకు ముందు స్టాక్ హోమ్ డైమండ్ లీగ్-2022లో 89జ94 మీటర్లు ఈటెను విసిరాడు. ఇప్పటి వరకూ అతడి కెరీర్‌లో ఈ స్టాక్ హోమ్ డైమండ్ లీగ్ ప్రదర్శనే అత్యుత్తమంగా నమోదైంది. కాగా రీసెంట్‌గా జరిగిన పారిస్ విశ్వ వ్యాప్త క్రీడలైన ఒలింపిక్స్‌లో ఎన్నో అంచనాలతో బరిలోకి దిగిన నీరజ్ పసిడి పతకాన్ని సాధిస్తాడని యావత్ భారత్ ఆశలు పెట్టుకుంది. కానీ అతడు 89.45 మీటర్లు ఈటెను విసిరి సిల్వర్ మెడల్‌కు పరిమితమయ్యాడు.

# ‘అనిల్’పై సెబి ఐదేళ్ల నిషేధం..

### రూ.25 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీపై మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి ఐదేళ్ల పాటు నిషేధం విధించింది. ‘రిలయన్స్ హోమ్ ఫైనాన్స్’లో కీలకంగా వ్యవహరించిన మాజీ అధికారులు, మరో 24 సంస్థలకూ నిషేధాన్ని వర్తింపచేస్తున్నట్లు శుక్రవారం వెల్లడించింది. నిధుల మళ్లింపు ఆరోపణల నేపథ్యంలోనే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపింది. అనిల్ అంబానీపై సెబి రూ.25 కోట్ల జరిమానా కూడా విధించింది. సెక్యూరిటీ మార్కెట్లతో సంబంధం ఉండే ఎలాంటి కార్యకలాపాల్లోనూ పాల్గొనొద్దని ఆంక్షలు విధించింది. ఏ నమోదిత కంపెనీ, సెబీలో రిజిస్టర్ అయిన మధ్యవర్తిత్వ సంస్థల్లో డైరెక్టర్ సహా ఎలాంటి కీలక పదవుల్లో ఉండొద్దని ఆదేశించింది. మరోవైపు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్‌ను కూడా సెక్యూరిటీ మార్కెట్ల నుంచి ఆర్నెళ్ల పాటు నిషేధించింది. రూ.6 లక్షల జరిమానా కూడా విధించింది. అనిల్ అంబానీ తన అనుబంధ సంస్థలకు రుణాల రూపంలో ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ నిధులను మళ్లించారని సెబి తమ నివేదికలో ఆరోపించింది. అందుకోసం కంపెనీకి చెందిన కీలక నిర్వహణాధికారులతో కలిసి కుట్ర పన్నారని పేర్కొంది. ఆర్‌ఎఫ్‌హెచ్‌ఎల్ డైరెక్టర్ల బోరునడ నిలువరించే ప్రయత్నం చేసినప్పటికీ, వాటిని యాజమాన్యం బేఖాతరు చేసినట్లు తెలిపింది. అనిల్ ప్రభావంతో కీలక అధికారులు కావాలనే నిబం ధనలను అతిక్రమించారని ఆరోపించింది. ఇతర సంస్థలు నిధుల గ్రహీతలుగా, మళ్లింపునకు మధ్యవర్తిగా వ్యవహరించాయని సెబి తెలిపింది. ఈ రుణాలు పొందిన చాలా కంపెనీలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యాయని వివరించింది. ఫలితంగా ఆర్‌ఎఫ్ హెచ్‌ఎల్ దివాలా తీసి ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం పరిష్కార ప్రణా ళికకు వెళ్లాల్సి వచ్చిందని పేర్కొంది. తద్వారా పబ్లిక్ షేర్‌హెల్డర్ల పరిస్థితి దుర్భరంగా మారిందని వివరించింది. అనిల్ అంబానీతో పాటు మరికొందరు కీలక అధికారులపైనా సెబి భారీ జరిమానా విధించింది. మరికొన్ని సంస్థలపై రూ.25 కోట్ల అపరాధ రుసుము చెల్లింపునకు ఆదేశించింది. అక్రమంగా రుణాలు పొందడం లేదా రుణాలు జారీ అయ్యేందుకు సహకరించినందుకుగానూ వాటిపైచర్యలు




## లోటస్ చాక్లెట్ కంపెనీ షేర్ల ర్యాలీ

**ముంబై, ఆగస్టు 23:** లోటస్ చాక్లెట్ కంపెనీలో అంబానీ పెట్టుబడుల తర్వాత చాక్లెట్ షేర్లలో బలమైన పెరుగుదల ఉంది. శుక్రవారం ఇంట్రాడేలో కంపెనీ షేర్లు ఏకంగా 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరి రూ.2,484.45కి చేరాయి. దీంతో కంపెనీ షేర్లు ఆల్ టైమ్ గరిష్టస్థాయికి చేరుకున్నాయి. గత నెల కాలంలో కంపెనీ షేర్లఓ 191 శాతం కంటే ఎక్కువ పెరుగుదలను నమోదు చేసింది. అయితే కంపెనీ షేర్లు యేడాది కనిష్ట ధర రూ.213గా ఉంది. దీర్ఘకాలిక పనితీరును పరిశీలిస్తే, గతమూడేళ్లలో లోటస్ చాక్లెట్ షేర్లు 6300శాతానికిపైగా పెరిగాయి. 2021 ఆగస్టు 20న స్టాక్ ధర కేవలం ఒక్కోటి రూ.38.80గా ఉంది. అలాగే గత యేడాది కాలంలో షేర్లు 713 శాతం పెరిగాయి. దీంతో ఆగస్టు 23, 2023న కంపెనీ షేర్లు రూ.305.75వద్ద ఉన్న కంపెనీ షేర్ల ధర ప్రస్తుతం భారీర్యాలీ తర్వాత రూ.2400 స్థాయికి చేరుకున్నాయి. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 2023 మే నెలలో చాక్లెట్ కంపెనీలో మెజారిటీ వాటాను కొనుగోలు చేసింది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ అనేది ముఖేష్ అంబానీకి చెందిన అనుబంధ సంస్థ. లోటస్‌చాక్లెట్ కంపెనీ ప్రధానంగా చాక్లెట్లు, కోకో ఉత్పత్తులు, ఇతర సారూప్య ఉత్పత్తులను తయారు చేస్తోంది. అంబానీల కిందకు వచ్చిన తర్వాత చాక్లెట్ కంపెనీ వార్షిక లాభం రూ.4700 శాతం పెరిగింది. అలాగే కంపెనీఆదాయం 337.4 శాతం పెరుగుదలను చూసింది. మొదటి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.9.41కోట్లుగా నమోదైంది. అంతకు ముందు యేడాది ఇదే కాలంలో కంపెనీ లాభం కేవలం రూ.20 లక్షలుగా ఉంది. అలాగే మొదటి త్రైమాసి కంలో కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.32.21 కోట్ల నుంచి రూ.141.31 కోట్లకు పెరిగింది.



## టిపిసి ఇన్ఫోటెక్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 23:** టిపిసి ఇన్ఫోటెక్ కంపెనీ లిస్టింగ్ సమయంలో స్టాక్ ధర ఒక్కోటి రూ.290 వద్ద జాబితా అయ్యాయి. బంపర్ లిస్టింగ్ తర్వాత గత నెలలో షేర్లు భారీ పెరుగుదలను చూశాయి. ఇష్యూ ధరతో పోలిస్తే ప్రస్తుతం కంపెనీ షేర్ ధర 550శాతానికిపైగా పెరిగి ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చేసింది. ప్రస్తుతం కంపెనీ షేర్లు తమ యేడాది గరిష్ట ధర రూ.760 కి చేరువలో ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ప్రముఖభారతీయ పెట్టుబడిదారుడు విజయ్ కేడియా కంపెనీలో 11,47,500 షేర్లు ఉన్నాయి. ప్రస్తుతం కంపెనీలో కేడియాకు దాదాపు 3.65 శాతం వాటా ఉందని తెలుస్తోంది. ఈ సమాచారం ఏప్రిల్ 3 వరకు ఉన్న షేర్ హోల్డింగ్ ప్యాట్రన్ ప్రకారంగా ఉంది. ఐపిఒ సమయంలో ఇన్వెస్టర్ల నుంచి విశేష స్పందనను పొందిన ఐపిఒలో రిటైల్‌న ఇన్వెస్టర్ల కోటా 433.80 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కేటగిరీలో 768.89 సార్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల విభాగం 141.29 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ప్రస్తుతం ఐపిఒ తర్వాత కంపెనీ షేర్లలో విపరీతమైన పెరుగుదలతో చాలా మంది ఇన్వెస్టర్లు పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.




# వాణిజ్యం

## కళ తగ్గిన బులియన్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** అమెరికా ఫెడ్‌రేట్ల తగ్గింపు ఊహాగానాలతో పెరిగిన గోల్డ్ సిల్వర్ ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. ఈ క్రమంలో శ్రావణ మాసంలో శుభకార్యాలు జరుగుతున్న వేళ ప్రజలు విరివిగా పసిడి, వెండి కొనుగోళ్లను కొనసాగిస్తున్నారు. షాపింగ్ చేసేముందు తప్పక రిటైల్ విక్రయ ధరలను అందరూ తెలుసుకోవడం ముఖ్యం. శుక్రవారం 22 క్యారెట్ల 100 గ్రాములకు ఏకంగా రూ.2000 తగ్గింపును నమోదు చేశాయి. దీంతో దేశంలోని వివిధ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను గమనిస్తే, గ్రాముకు చెన్నైలో రూ.6660, కేరళలో రూ.6660, ఢిల్లీలో రూ.6675, కోల్‌కతాలో రూ.6660, బెంగళూరులో రూ.6660, కేరళలో రూ.6660, వడోదరలో రూ.6665, జైపూర్‌లో రూ.6675, మంగళూరులో రూ.6660, నాసిక్‌లో రూ.6663, అయోధ్యలో రూ.6675, బళ్లారిలో రూ.6660, గురుగావ్‌లో రూ.6675, నోయిడాలోరూ.6675 వద్ద కొనసాగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు రూ.2200 తగ్గింపును నమోదు చేసింది. దీంతో దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన విక్రయ ధరలను గమనిస్తే గ్రాముకు చెన్నైలో రూ.7265, ముంబైలో రూ.7265, ఢిల్లీలో రూ.7280, కోల్‌కతాలో రూ.7265, బెంగళూరులో రూ.7265, కేరళలో రూ.7265, వడోదరలో రూ.7270, జైపూర్‌లో రూ.7280, మంగళూరులో రూ.7265,నాసిక్‌లో రూ.7268, అయోధ్యలో రూ.7280, బళ్లారిలో రూ.7265గా నమోదయ్యాయి. ఇక



హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.6660గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7265గా ఉన్నాయి. అయితే వెండి కిలో రూ.300 తగ్గి రూ.91,700గా ఉన్నాయి.


## ఎయిరిండియాకు రూ.90 లక్షల పెనాల్టీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఎయిరిండియా విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శుక్రవారం పెద్దమొత్తంలో జరిమానా విధించింది. రోస్టరింగ్ విధానంలో లోపాల కారణంగా అర్హత లేని సిబ్బందితో విమాన సర్వీసులు నడిపినందుకు గానూ ఆ సంస్థకు రూ.90 లక్షల జరిమానాను విధిస్తున్నట్లు డిజిసిఎ తెలిపింది. దీంతో పాటు ఎయిరిండియా ఆపరేషన్స్ డైరెక్టర్‌కు రూ.6 లక్షలు, ట్రైనింగ్ డైరెక్టర్‌కు రూ.3 లక్షలు జరిమానా విధించింది. ఈ లోపాలపై సంస్థ ఇచ్చిన స్వచ్ఛంద నివేదికను పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు డిజిసిఎ ఒ ప్రకటనలో వెల్లడించింది. జులై 9వ తేదీన ఎయిరిండియా ముంబై నుంచి రియాద్‌కు ఓ విమానం నడిపింది. ఆ విమానంలో ఓ ట్రైనింగ్ కెప్టెన్‌తో కలిసి ట్రైనీ పైలట్ విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే ట్రైనింగ్ కెప్టెన్ అనారోగ్యానికి గురికావడంతో రోస్టరింగ్ విధానంలో నార్మల్ లైన్ కెప్టెన్ విధుల్లోకి వెళ్లారు. ట్రైనీ పైలట్‌కు శిక్షణ ఇచ్చే అర్హత ఈ కెప్టెన్‌కు లేదు. సిబ్బంది నిర్వహణ వ్యవస్థలో లోపాల కారణంగా ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన ట్రైనీ పైలట్, కెప్టెన్ స్వచ్ఛందంగా బేస్ మేనేజర్‌కు రిపోర్ట్ చేశారు. అనంతరం ఎయిర్‌లైన్ దీనిపై డిజిసిఎకు వాలంటరీగా నివేదిక సమర్పించింది. దీన్ని పరిశీలించిన ఏవియేషన్ రెగ్యులేటరీ, ఎయిరిండియాకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.



## స్వల్ప లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాంతాన్ని స్వల్ప లాభాలతో ముగించాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపించాయి. దీనికి తోడు ఐటి రంగ షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాలు సూచీలను ఒత్తిడికి గురిచేశాయి. దీంతో ఆద్యంతం తీవ్ర ఒడుదుడుకులను ఎదుర్కొన్న మార్కెట్లు చివరకు స్వల్పంగా లాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 33.02 పాయింట్లు పెరిగి 81,086.21 వద్ద ముగిసింది. అటు నిఫ్టీ కూడా 11.65 పాయింట్లు పెరిగి 24,823.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.89గా ముగిసింది. ఆటోమొబైల్ మినహా దాదాపు అన్ని రంగాల షేర్లు ఒత్తిడికి గురయ్యాయి. ఐటి, లోహ, రియాల్టీ, మీడియా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీలు 0.5శాతం నుంచి 2.5 శాతం మేర కుంగాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, కోల్ ఇండియా, టాటా మోటార్స్, సన్ ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభపడగా, విప్రో, ఒఎన్‌జిసి, దివీస్ ల్యాబ్స్, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ, ఇన్ఫోసిస్ షేర్లు నష్టాల్లో ముగిసాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.